ప్రభాతనవ

సింగిడి

SINGIDI
తెలుగు దినపత్రిక

ప్రతి రంగూ ఓ నిజం
singidinews.com

బుధవారం 30 సెప్టెంబర్ 2026 | సంపుటి: 1 | సంచిక: 104 | పేజీలు 12 | వెల: 6.50

Published from: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nizamabad,Mahabubnagar

అమెరికాలో ఎస్సార్ గ్రూప్
భారీ పెట్టుబడి

అయోవాలో రూ.1.4 లక్షల కోట్ల ఉక్కు కర్మాగారం
స్వయంగా ప్రకటించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ 2





మయన్మార్‌లో వైమానిక దాడి

అరాకన్ ఆర్మీ ప్రాంతంలో సైన్యంపై దాడి
49 మంది మృతి.. 58 మందికి గాయాలు 2

చట్టం.. ఎవరి చుట్టం?

సామాన్యుడి న్యాయంపై కొత్త సందేహాలు

ప్రభుత్వాలకు అనుకూలంగా తీర్పులా?.. చలాన్లు కట్టకపోతే కరెంట్ కట్ చేయాలా?

రోడ్లు బాగలేకపోతే బాధ్యత ఎవరిది?.. ఫిట్‌నెస్ లేని బస్సులతో ప్రయాణికుల పాట్లు.. కెమెరాలు సామాన్యుడికేనా.. అధికారులపై నిఘా ఏది?

"చట్టం అందరికీ ఒకటే" అంటారు.. మరి బాధ్యత కూడా అందరికీ ఒకటేనా? సామాన్యుడి తప్పును పట్టుకోవడంలో కఠినంగా వ్యవహరించే వ్యవస్థ.. అదే సామాన్యుడి ఇబ్బందుల విషయంలోనూ అంతే వేగంగా స్పందిస్తుందా? అన్నదే ఇప్పుడు చర్చ. న్యాయం కోసం కోర్టు గడప తొక్కే వ్యక్తికి భరోసా కావాలి.. పాలనా నిర్ణయాలతో ఇబ్బంది పడుతున్న వర్గాలకు కూడా పరిష్కారం కావాలి. అయితే.. ఇటీవల చోటుచేసుకున్న కొన్ని పరిణామాలు ఈ సమతుల్యతపైనే ప్రశ్నలు లేవనెత్తుతున్నాయన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

హైదరాబాద్ బ్యూరో - సింగిడి



చలాన్లకు కరెంట్ కట్ శిక్షా?
ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘిస్తే చలాన్.. చలాన్ కట్టకపోతే చర్య. ఇంతవరకు అర్థమయ్యే వ్యవస్థే. కానీ.. ఆ బకాయిల వసూళ్ల కోసం ఇంటికి వెలుగునిచ్చే విద్యుత్‌ను నిలిపివేయడం ఎంతవరకు సమంజసం? నిబంధన ఉల్లంఘనకు శిక్ష ఉండాలి.. కానీ ఆ శిక్ష కుటుంబం కనీస జీవన అవసరాలపై పడాలా? చలాన్ బకాయి ఒకటి.. విద్యుత్ హక్కు మరొకటి కాదా?

రోడ్లు గుంతలమయం.. బాధ్యత ఎవరిది?
రోడ్లపై గుంతలు.. ఎక్కడ చూసినా దెబ్బతిన్న మార్గాలు.. ప్రమాదాల ముప్పు. వాహనదారుడు రూల్ బ్రేక్ చేస్తే వెంటనే కెమెరా క్లిక్ అవుతుంది.. చలాన్ ఇంటికి చేరుతుంది. మరి రోడ్డు నిర్మాణంలో నాణ్యత లోపిస్తే? నిర్వహణలో నిర్లక్ష్యం జరిగితే? గుంతకు చలాన్ ఎవరు కడతారు? సంబంధిత శాఖ.. అధికారి.. పాలనా యంత్రాంగం.. ఎవరి జవాబుదారీతనం ఎంత అన్న ప్రశ్న సహజంగానే వస్తోంది.

ఫిట్‌నెస్ లేని బస్సులు..
ఫిట్‌నెస్ లేని బస్సులు రోడ్డెక్కుతున్నాయన్న ఆరోపణలు.. మధ్యలోనే వాహనాలు నిలిచిపోవడం.. ప్రయాణికులు నడిరోడ్డుపై ఇబ్బందులు పడటం.. ఇవన్నీ ఎదురైనప్పుడు ఆ బాధ్యత ఎవరిది? డ్రైవర్‌ను ప్రశ్నించడం మాత్రమే సరిపోతుందా? వాహనం రోడ్డెక్కే ముందు ఫిట్‌నెస్ పరీక్షించే వ్యవస్థ ఏమి ...మిగతా 2లో

సామాన్యుడి న్యాయం ఎటు?
న్యాయస్థానం అంటే సామాన్యుడికి చివరి ఆశ్రయం. అక్కడి నుంచి వచ్చే తీర్పు.. తన హక్కులకు రక్షణగా ఉంటుందన్న నమ్మకమే ప్రజాస్వామ్యానికి బలం. అలాంటి వ్యవస్థలో.. పాలక వ్యవస్థ నిర్ణయాలపై ప్రశ్నలు వచ్చినప్పుడు సామాన్యుడి కోణం ఎంతవరకు పరిగణనలోకి వస్తోంది? అన్న చర్చ మొదలైంది. తీర్పులను ప్రశ్నించడం కాదు.. న్యాయం అందరికీ సమానంగా కనిపించాలన్నదే అసలు ఆకాంక్ష.



ఎన్నికల్లో 'మ్యాచ్ ఫిక్సింగ్'

ఈవీఎంలు, ఓటర్ల జాబితాల్లో అవకతవకలు

- ప్రధాని నరేంద్ర మోదీ రాజీనామా చేయాలి
- దేశంలో 13.30 కోట్ల ఓట్లను పునరుద్ధరించాలి
- సిఈసి జ్ఞానేష్ కుమార్‌ను వెంటనే తొలగించాలి
- వీధుల నుంచి పార్లమెంట్ వరకు పోరాటం చేస్తాం
- సీడబ్ల్యూసీ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నిర్ణయం
- హాజరైన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ఎన్నికల ప్రక్రియలో భారీగా అక్రమాలు చోటుచేసుకుంటున్నాయని ఆరోపిస్తూ కాంగ్రెస్ పార్టీ, కేంద్ర ప్రభుత్వంపై, ఎన్నికల సంఘంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా నైతిక బాధ్యత వహిస్తూ తక్షణమే తమ పదవులకు రాజీనామా చేయాలని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) డిమాండ్ చేసింది.
న్యూఢిల్లీ,సెప్టెంబర్ 29 (సింగిడి) 2


తుమ్మిడిహెట్టి నిర్మాణానికి అనుమతులు ఇప్పించండి

- పీఆర్ఎల్ఐఎస్, సీతారామ ప్రాజెక్టులకు అనుమతివ్వండి
- పర్యావరణ అనుమతులు వెంటనే మంజూరు చేయండి
- కృష్ణా జలాల వినియోగంపై టెలీమెట్రీలు ఏర్పాటు చేయాలి
- మహారాష్ట్ర కోరిన సమాచారాన్ని ఇప్పటికే సమర్పించాం
- జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు సిఎం రేవంత్ రెడ్డి వినతి 2

తెలంగాణలో విస్తృతమైన
పెట్టుబడి అవకాశాలు

గ్రేటర్ హైదరాబాద్ చాలా వేగంగా అభివృద్ధి

ఇన్వెస్టర్స్ సద్వినియోగం చేసుకోవాలి
తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ వెల్లడి
జర్మనీలో స్పీకర్ బృందం పర్యటన
భారత కాన్సులేట్ జనరల్ కార్యాలయంలో భేటీ
వివిధ రంగాల్లో ఉన్న అవకాశాలపై
సుదీర్ఘంగా చర్చ



జర్మనీలో తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ , శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి నేత త్వంలోని అసెంబ్లీ ప్రతినిధి బృందం పర్యటన కొనసాగుతోంది. జర్మనీలోని ఫ్రాంకఫేర్ట్‌లో భారత కాన్సులేట్ జనరల్ కార్యాలయంలో తెలంగాణలో పెట్టుబడి అవకాశాలు, తెలుగు ప్రవాసులతో అనుసంధానం అంశాలపై సమావేశం నిర్వహించారు.
ఫ్రాంక్‌ఫేర్ట్, సెప్టెంబర్ 29 (సింగిడి) 2

ధరణి పేరిట రికార్డులు తారుమారు

మా భూములను సర్వేనెంబర్ 325లో కలిపారు

సర్వేచేసి మా భూములు మాకు ఇప్పించండి
మంత్రి పొంగులేటికి వెంకటాపూర్ గ్రామస్థుల వేడుకోలు
క్షేత్రస్థాయి సర్వేతో వాస్తవాలు తేలుస్తాం
మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి
భూ సమస్యపై సమగ్ర విచారణకు మంత్రి హామీ



2

దురుసుగా ప్రవర్తించిన
పోలీసులను గుర్తించండి

అసెంబ్లీ వద్ద ఘటనపై డీజీపీకి హైకోర్టు ఆదేశం

తెలంగాణ అసెంబ్లీ వద్ద బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేల పట్ల దురుసుగా ప్రవర్తించారని ఆరోపణలు ఎదుర్కొంటున్న పోలీసు అధికారులను గుర్తించాలని రాష్ట్ర డీజీపీని హైకోర్టు ఆదేశించింది. మంగళవారం ఈ మేరకు కీలక ఆదేశాలు జారీ చేసింది.
హైదరాబాద్, సెప్టెంబర్ 29 (సింగిడి)



2

పల్లె పండుగ 1.0, 2.0తో రూ.9 వేల కోట్ల
అభివృద్ధి పనులు

వైసీపీ ఐదేళ్ల కంటే.. ఈ రెండేళ్లలోనే పదింతల రోడ్ల నిర్మాణం

సొంతంగా అభివృద్ధి ప్రణాళికలు రూపొందించుకునే స్థాయికి పంచాయతీలు
ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో 6,500 కి.మీ. సీసీ రోడ్ల నిర్మాణం
అడవి తల్లిబాటలో 1,500 కి.మీ.కు పైగా రహదారుల నిర్మాణం
22,500 మినీ గోకులాలు.. 50 వేల ఎకరాల్లో పండ్ల తోటలు

2

ఉదయగిరి వేదికగా రూ.11,085 కోట్ల పల్లెపండుగ 3.0కు శ్రీకారం చుట్టింది ప్రభుత్వం. ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి పనులు ప్రారంభించారు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్. 'పల్లెల అభివృద్ధే రాష్ట్ర ప్రగతికి పునాది. ప్రతి కుటుంబం ఆర్థికంగా బలపడేలా, ప్రతి గ్రామం స్వయం సమృద్ధి సాధించేలా సమగ్ర అభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. రహదారులు, తాగు నీరు, వ్యవసాయం, ఉపాధి, పరిశుభ్రత, మౌలిక వసతులతోపాటు పర్యాటక రంగానికీ ప్రాధాన్యం ఇస్తూ గ్రామీణ ప్రాంతాల రూపురేఖలు మార్చే లక్ష్యంతో 'పల్లె పండుగ 3.0'కు శ్రీకారం చుట్టామ'ని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలిపారు. పల్లె బలపడితేనే రాష్ట్ర భవిష్యత్తు బలపడుతుందనే సంకల్పంతో ప్రతి పల్లెను అభివృద్ధికి చిరునామాగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు.
ఉదయగిరి, సెప్టెంబర్ 29 (సింగిడి)



పాలనలో కొత్త ఒరవడి... నైపుణ్యాలే
అభివృద్ధికి చోదకశక్తి

టెక్నాలజీతో పాలనా విధానాలు మరింత సరళీకృతం

పౌరసేవల్లో నాణ్యతే సామర్థ్యాల పెరుగుదలకు గీటురాయి
మిషన్ కర్మయోగి దక్షిణాది రాష్ట్రాల ప్రాంతీయ తొలి సదస్సులో చంద్రబాబు
ఉద్యోగుల కెపాసిటీ బిల్డింగ్‌లో ఏపీకి మొదటి స్థానం,
తదుపరి స్థానాల్లో కర్ణాటక, ఒడిశా

2

గరిష్ట స్థాయికి విద్యుత్ వినియోగం

2,044 మెగావాట్లకు చేరిన వాడకం

భారీగా పెరుగుతున్న విద్యుత్ అవసరాలు



తెలంగాణలో రోజురోజుకూ విద్యుత్ వినియోగం పెరుగుతోంది. గహ, వ్యవసాయ, వాణిజ్య, పారిశ్రామిక రంగాల నుంచి పెరుగుతున్న అవసరాలకు తగ్గట్లు విద్యుత్ డిమాండ్ కూడా భారీగా పెరిగింది. తాజాగా తెలంగాణ దక్షిణ విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఎస్పీడీసీఎల్) పరిధిలో విద్యుత్ డిమాండ్ ఆల్‌టైమ్ గరిష్ట స్థాయికి చేరింది. మంగళవారం మధ్యాహ్నం 3.52 గంటలకు ఏకంగా 12,044 మెగావాట్ల గరిష్ట విద్యుత్ డిమాండ్ నమోదైంది.
హైదరాబాద్, సెప్టెంబర్ 29 (సింగిడి)

2

సైబర్ మోసాల్లో కొత్త కోణం

ఉన్నత విద్యావంతులే టార్గెట్!



సైబర్ మోసాల బారిన పడుతున్న ఉన్నత విద్యావంతులు
బాధితుల్లో ఐటీ నిపుణులు, డాక్టర్లు, బ్యాంకు ఉద్యోగులు
ఐఐటీ మద్రాస్ అధ్యయనంలో వెల్లడైన కీలక వాస్తవాలు
మానసిక ఒత్తిడిలో ఉన్నవారినే లక్ష్యంగా చేసుకుంటున్న కేటుగాళ్లు

2




స్పామ్ కాల్స్‌పై ట్రాయ్ ఉక్కుపాదం

ఫిర్యాదు లేకుండానే చర్యలు!

స్పామ్ కాల్స్‌ను అరికట్టేందుకు ట్రాయ్ కఠిన నిబంధనలు
ఫిర్యాదు లేకున్నా ఏఐ సాయంతో స్పామర్లను గుర్తించనున్న టెల్కోలు
తొలిసారి పట్టుబడితే 15 రోజులు ఔట్‌గోయింగ్ కాల్స్ నిలిపివేత
పదేపదే చేస్తే ఏడాది పాటు బ్లాక్‌లిస్ట్, కొత్త కనెక్షన్ బంద్

2

జనరల్ న్యూస్ సింగిడి



పల్లె పండుగ 1.0, 2.0తో రూ.9 వేల కోట్ల అభివృద్ధి పనులు

మంగళవారం శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఉదయగిరిలో పల్లెపండుగ 3.0 కార్యక్రమం ద్వారా 11,085 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులకు గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు తో కలసి పవన్ కళ్యాణ్ ప్రారంభించారు. బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్. మాధవ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "ఈ రెండున్నరేళ్లలో పల్లెపండుగ, జలజీవన్ మిషన్ – అమరజీవి జలధార, 15వ ఆర్థిక సంఘం నిధుల సద్వినియోగం, 10 వేలకుపైగా పదోన్నతులు, డి.డి.ఒ. కార్యాలయాల ఏర్పాటు.. ఇలా ఎన్నో సంస్కరణలతో ఒకవైపు గ్రామాల అభివృద్ధికి బాటలు వేస్తూనే, మరోవైపు వ్యవస్థను బలోపేతం చేశాం. ఒకప్పుడు పంచాయతీలు బ్లీచింగ్ పౌడర్ కూడా కొనలేని పరిస్థితి నుంచి, ఇప్పుడు తమ గ్రామానికి అవసరమైన పనులను తామే నిర్ణయించుకుని, తమ గ్రామ అభివృద్ధికి తామే ప్రణాళికలు రూపొందించుకునే స్థాయికి పంచాయతీ రాజ్ వ్యవస్థను తీసుకొచ్చాం.

అమెరికాలో ఎస్సార్ గ్రూప్ భారీ పెట్టుబడి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 29 (సింగిడి)

భారతదేశానికి చెందిన ప్రముఖ కంపెనీ ఎస్సార్ గ్రూప్ అమెరికాలో భారీ పెట్టుబడికి సిద్ధమైంది. అమెరికాలో ఏకంగా 18 బిలియన్ డాలర్లుపెట్టుబడి పెట్టాలని ప్రణాళిక వేసింది. ఇందులో భాగంగా అయోవా రాష్ట్రంలో 15 బిలియన్ డాలర్ల (సుమారు రూ.1.4 లక్షల కోట్లు) భారీ వ్యయంతో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయనుంది. వైట్‌హౌస్‌లోని ఓవల్ ఆఫీస్‌లో రూయా కుటుంబ సభ్యుల సమక్షంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ ప్రాజెక్టను అధికారికంగా ప్రకటించారు. ఈ ప్రాజెక్టను అభివృద్ధి చేస్తున్న ఎస్సార్ అమెరికన్ అనుబంధ సంస్థ 'మెసాబి మెటాలిక్స్' అయోవాలో నిర్మించే ఈ ప్లాంట్, అమెరికా చరిత్రలోనే అతిపెద్ద ఉక్కు కర్మాగారంగా నిలవ నుందని ట్రంప్ అన్నారు. 2030 నాటికి ఉత్పత్తిని ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్న ఈ ప్లాంట్, పూర్తయిన తర్వాత ప్రతి ఏటా 10 మిలియన్ టన్నుల ఉక్కును ఉత్పత్తి చేయనుంది. ఈ కర్మాగారానికి అవసరమైన ఇనుప ఖనిజాన్ని మిన్నెసోటాలోని కంపెనీ కార్యకలాపాల నుంచి నేరుగా సరఫరా చేస్తారు. దీనివల్ల యునైటెడ్ స్టేట్స్‌లోనే పూర్తిస్థాయి ఉక్కు సరఫరా చైన్ ఏర్పాటవు తుంది.ఉక్కు దిగుమతులపై గతంలో తాను విధించిన 50 శాతం సుంకాల వల్లే అమెరికా ఉక్కు పరిశ్రమ వేగంగా పుంజుకుంటోందని ట్రంప్ అన్నారు. సుంకాలు చెల్లించకూడదనే ఉద్దేశంతోనే కంపెనీలు తమ ప్లాంట్లను నేరుగా అమెరికాలోనే నిర్మిస్తున్నాయని ట్రంప్ అభిప్రాయపడ్డారు. అమెరికాలో తయారీ రంగానికి పెద్దపీట వేస్తున్నందుకు, ఈ అవకాశాన్ని కల్పించినందుకు మెసాబి మెటాలిక్స్ చైర్మన్ రేవంత్ రూయా ట్రంప్‌కు క తజ్ఞతలు తెలిపారు. మెసాబి మెటాలిక్స్ సీఈఓ జో బ్రోకింగ్ మాట్లాడుతూ..నేషనల్ సెక్యూరిటీ, ఆటోమొ బైల్స్, నౌకా నిర్మాణం, మౌలిక సదుపాయాలకు అవసరమైన కీలకమైన ఉక్కు అవసరాలను ఈ ఫ్యాక్టరీ తీరుస్తుందని పేర్కొన్నారు.1969లో భారతదేశంలో శశి రూయా, రవి రూయా సోదరుల చేత స్థాపించబడిన ఎస్సార్ గ్రూప్.. ఆయిల్, మైనింగ్, టెక్నాలజీ, రిటైల్ రంగాలలో విస్తరించింది. గుజరాత్‌లోని హజీరాలో దేశంలోనే అతిపెద్ద ఉక్కు కర్మాగారాన్ని, వడినార్‌లో రెండో అతిపెద్ద రిఫైనరీని ఈ గ్రూప్ నిర్వహిస్తోంది. అంతేకాకుండా, షెల్ సంస్థకు చెందిన స్టాన్లో రిఫైనరీ కొనుగోలుతో పాటు, సౌదీ అరేబియాలో తక్కువ-కార్బన్ ఉక్కు కర్మాగారాన్ని ఏర్పాటు చేసే ప్రణాళికల్లోనూ ఉంది.

మయన్మార్‌లో వైమానిక దాడి

మయన్మార్,సెప్టెంబర్ 29 (సింగిడి):

మయన్మార్ పశ్చిమ రఖైన్ రాష్ట్రంలో, తిరుగుబాటుదారుల బ ందమైన అరాకన్ ఆర్మీ నియంత్రణలో ఉన్న ప్రాంతంలో సైన్యం జరిపిన వైమానిక దాడిలో కనీసం 49 మంది మరణించగా, 58 మంది గాయపడ్డారు. అరాకన్ ఆర్మీ, సహాయక చర్యలలో పాల్గొన్న ఒక అధికారి ప్రకారం, సోమవారం క్యౌక్తావ్ టౌన్‌షిప్‌లోని ఒక స్థానిక మార్కెట్ సమీపంలో ఒక యుద్ధ విమానం రెండు బాంబులను జారవిడిచింది. మ తులలో మార్కెట్ వ్యాపారులు, సరుకులు కొన డానికి వచ్చిన వినియోగదారులు, రోడ్డుపై నడుస్తున్న సాధారణ ప్రజలు ఉన్నారని చెబుతున్నారు. గాయపడిన వారిలో 22 మంది పరిస్థితి విషమంగా ఉందని అరాకన్ ఆర్మీ పేర్కొంది. ఘటనా స్థలంలోని సహాయక సిబ్బంది నుండి అందిన సమాచారం ఆధారంగా, రఖైన్‌లో సహాయక చర్యలలో పాల్గొంటున్న సీనియర్ అధికారి వారు హ్టూన్ ఆంగ్ మ తుల సంఖ్యను ధ వీకరించినట్లు అసోసియేటెడ్ ప్రెస్ నివేదించింది. ఆ మార్కెట్ రాష్ట్రంలోని ప్రధాన టోకు వ్యాపార కేంద్రాలలో ఒకటి, ఇది వివిధ ప్రాంతాల నుండి వ్యాపారులను, విని యోగదారులను ఆకర్షిస్తుంది. తమ నియంత్రణలో ఉన్న ప్రాంతంలో జరిగిన ఈ ఘటనను ఒక తీవ్రమైన వైమానిక దాడిగా పేర్కొంటూ, బాధ్యులైన పక్షాలు, సంస్థలపై సమర్థవంతమైన ప్రతీకార చర్యలు తీసుకుంటామని అరాకన్ ఆర్మీ హెచ్చరించింది. దాడి తర్వాత సోషల్ మీడియాలో విడుదలైన ఫోటోలు, వీడి యోలలో కొన్ని భవనాలు తగలబడుతుండటం, వాహనాలు దెబ్బతినడం, సమీ పంలోని వంతెనలో కొంత భాగం ధ్వంసం కావడం కనిపించింది. ఈ ఘటనపై మయన్మార్ సైన్యం ఇంకా స్పందించలేదు. అయితే, తాము కేవలం చట్టబద్ధమైన సైనిక నిర్మాణాలనే లక్ష్యంగా చేసుకుంటామని సైన్యం గతంలో పేర్కొంది. తిరు గుబాటు గ్రూపులు ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడుతున్నాయని ఆరోపిం చింది. మయన్మార్‌లోని రెండవ అతిపెద్ద నగరమైన మాండలేకు పశ్చిమాన సుమారు 340 కిలోమీటర్ల దూరంలో క్యౌక్తావ్ ఉంది. ఈ ప్రాంతం ప్రస్తుతం అరాకన్ ఆర్మీ నియంత్రణలో ఉందని చెబుతున్నారు.

గరిష్ట స్థాయికి విద్యుత్ వినియోగం

టీజీఎన్‌పీడీసీఎల్ చరిత్రలో ఇదే అత్యధిక డిమాండ్‌గా విద్యుత్ అధికారులు వెల్లడించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో టీజీఎన్‌పీడీసీఎల్ పరిధిలో ఇంతకు ముందు అత్యధికంగా 11,828 మెగావాట్ల డిమాండ్ నమోదైంది. ఈనెల 11వ తేదీన మధ్యాహ్నం 12.44 గంటలకు ఈ రికార్డు నమోదైంది. తాజాగా 12,044 మెగావాట్లకు డిమాండ్ చేరడంతో పాత రికార్డు అధిగమించబడింది. అంటే గత గరిష్ట డిమాండ్‌తో పోలిస్తే తాజాగా మరో 216 మెగావాట్ల మేర విద్యుత్ అవసరం పెరిగింది. ఒక్కసారిగా వినియోగం పెరిగినప్పటికీ సరఫరా వ్యవస్థపై అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవడంతో ఎలాంటి పెద్ద సాంకేతిక అంత రాయాలు లేకుండా విద్యుత్ సరఫరా కొనసాగినట్లు సంస్థ తెలిపింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కూడా విద్యుత్ వినియోగం గణనీయంగా నమోదవు తోంది. సెప్టెంబర్ 29 (మంగళవారం) సాయంత్రం 6.42 గంటలకు 4,072 మెగావాట్ల గరిష్ట డిమాండ్ నమోదైంది. అదే రోజు జీహెచ్ఎంసీ పరిధిలో 82.89 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం నమోదైనట్లు గణాంకాలు వెల్లడిస్తు న్నాయి. అయితే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు జీహెచ్ఎంసీ పరిధిలో అత్యధిక డిమాండ్ మే 22వ తేదీన నమోదైంది. ఆ రోజు సాయంత్రం 3.33 గంటలకు 4,782 మెగావాట్ల పీక డిమాండ్ నమోదైంది. అదే రోజున 101.07 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం నమోదైంది. తెలంగాణ మొత్తం మీద కూడా విద్యుత్ అవసరాలు భారీగా పెరుగుతున్నాయి. తెలంగాణ ట్రాన్స్‌కో స్టేట్ లోడ్ డిస్పాచ్ సెంటర్ గణాంకాల ప్రకారం సెప్టెంబర్ 29 (మంగళవారం)న మధ్యాహ్నం 12.56 గంటలకు రాష్ట్రంలో 19,133 మెగావాట్ల గరిష్ట విద్యుత్ డిమాండ్ నమోదైంది. అదే రోజు రాష్ట్రవ్యాప్తంగా 326.70 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం జరిగింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు తెలం గాణలో అత్యధికంగా 19,543 మెగావాట్ల డిమాండ్ సెప్టెంబర్ 9వ తేదీన ఉదయం 10.41 గంటలకు నమోదైనట్లు అధికారులు తెలిపారు.

తుమ్మిడిహెట్టి నిర్మాణానికి అనుమతులు ఇప్పించండి

న్యూఢిల్లీ,సెప్టెంబర్ 29 (సింగిడి):



తుమ్మిడిహట్టి బ్యారేజీ నిర్మాణానికి మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించి త్వరగా అనుమతులు ఇప్పించా లని జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. బ్యారేజీ నిర్మాణానికి సంబంధించి మహారాష్ట్ర కోరిన సమాచారాన్ని ఇప్పటికే సమర్పించామని కేంద్ర మంత్రికి సీఎం తెలి యజేశారు. ఢిల్లీలో జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మంగళవారం సాయంత్రం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా క ష్ణా, గోదావరి బేసిన్లలో తెలంగాణ ప్రాజెక్టులకు సంబంధించిన పలు అంశాలపై కేంద్ర మంత్రితో వారు చర్చించారు. తుమ్మిడిహట్టి బ్యారేజీని ఎఫ్ఆర్ఎల్ ంం152 మీటర్ల స్థాయిలో నిర్మించే దుకు తెలంగాణ, మహారాష్ట్ర మధ్య త్వరగా అంగీకారం కుదిరేలా చూడాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. ఆ స్థాయిలో బ్యారేజీ నిర్మిస్తే గ్రావిటీ ఆధారంగా నీటిని ఎల్లంపల్లికి తరలించేందుకు వీలుం టుందని తెలిపారు. దాంతో నీటి తరలింపునకు అవస రమయ్యే విద్యుత్ వినియోగం, విద్యుత్ వ్యయం తగ్గుతుందని వివరించారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం (పీఆర్ఎల్ఐఎస్), డిండి ఎత్తిపోతల పథకం (డీఎల్ఐఎస్), సీతారామ సాగర్ బహు ళార్థక ప్రాజెక్టు (ఎస్ఎస్ఎంపీ), గౌరవెల్లి రిజర్వాయ ర్లకు పర్యావరణ అనుమతులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు విజ్ఞప్తి చేశారు. ఇటీవల సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం పర్యావరణ అనుమతులకు మార్గదర్శకాలను జారీ చేస్తామని కేంద్రం ప్రకటించిన నేపథ్యంలో ఆయా ప్రాజెక్టులకు వెంటనే పర్యావరణ అనుమతులు మంజూరు చేయాలని సీఎం కోరారు. అనుమతుల జాప్యంతో ప్రాజెక్టుల నిర్మాణ వ్యయం పెరుగుతోందని సీఎం తెలిపారు. సమ్మక్కసాగర్ ప్రాజెక్టుకు సంబంధించి కేంద్ర జల సంఘం (సీడ బ్ల్యూసీ) వద్ద పెండింగ్‌లో ఉన్న అనుమతులను త్వరగా మంజూరు చేయాలని సీఎం విజ్ఞప్తి చేశారు. ప్రాజెక్టు డీపీఆర్‌ను సీడబ్ల్యూసీకి సమర్పించామని, నీటిపారుదల ప్రణాళిక, అంతర్రాష్ట్ర అంశాలకు సంబంధించిన అనుమతులు ఇవ్వాలని కోరారు. ఈ ప్రాజెక్టుకు ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం నుంచి నిరభ్యంతర పత్రం పొందేందుకు తాము చర్చిస్తున్నామని కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. క ష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) ఆధ్వర్యంలో చేపడుతున్న టెలీమెట్రీ యంత్రాలను త్వరగా ఏర్పాటు చేయాలని జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. మొదటి దశ టెలీమెట్రీ యంత్రాల ఏర్పాటుకు అవసరమైన రూ.4.15 కోట్లను తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే జమ చేసిన విషయాన్ని ఈ సందర్భంగా సీఎం గుర్తు చేశారు. మొదటి దశ టెలీమెట్రీ యంత్రాలను ఏర్పాటు త్వరగా పూర్తి చేయడంతో పాటు రెండు, మూడో దశలకు సంబం ధించిన యంత్రాలను త్వరగా ఏర్పాటు చేయాలని కోరారు. సమావేశంలో రాష్ట్ర మంత్రి జి. వివేక వెంక టస్వామి, ఎంపీ గడ్డం వంశీక ష్ణ, ఎమ్మెల్యే గడ్డం వినోద్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (నీటిపారుదల) ఆదిత్యనాథ్ దాస్, సీఎం సెక్రటరీ మాణికరాజ్ తదిత రులు పాల్గొన్నారు.

చట్టం.. ఎవరి చుట్టం?

మొదటి పేజీ తరువాయి...

చేస్తోంది? ప్రయాణికుడి ప్రాణానికి ఫిట్‌నెస్ సర్టిఫి కెట్ ఎవరు ఇస్తారు?

కెమెరా చేతిలో పెట్టారు..

ట్రాఫిక్ పోలీసుల చేతిలో కెమెరాలు పెట్టి.. నిబం ధనలు ఉల్లంఘించిన వాహనాలను ఫొటోలు తీయమంటున్నారు. తప్పు చేస్తే పట్టుకోవడం అవసరమే. కానీ.. అదే కెమెరా రోడ్డు గుంతను కూడా చూడాలి.. ఫిట్‌నెస్ లేని బస్సును కూడా గుర్తించాలి.. భద్రతా లోపాలనూ చూపించాలి. సామాన్యుడి తప్పును కెమెరా పట్టుకుంటే.. వ్యవస్థ తప్పును పట్టుకునే కెమెరా ఎక్కడ?

నిబంధనలు ఒక్కరికి..

చట్టం ఉల్లంఘించిన వాహనదారుడికి బాధ్యత ఉంది. అదే సమయంలో ప్రజలకు సేవ లందించే శాఖలకూ జవాబుదారీతనం ఉండాలి. చలాన్ల వసూళ్లలో కనిపించే వేగం.. రోడ్ల మరమ్మతుల్లోనూ కనిపించాలి. వాహనాల ఫిట్‌నెస్‌పై ఉండే శ్రద్ధ.. ప్రజా రవాణా భద్రతపైనా ఉండాలి. రూల్స్ చెప్పే ముందు.. రూల్స్ అమలు చేసే వ్యవస్థ తన బాధ్యతను నెరవేర్చిందా అన్నదే అసలు లెక్క.

సామాన్యుడి ప్రశ్న ఒక్కటే..

తప్పు చేసిన వాహనదారుడిని ప్రశ్నించాలి.. కానీ అదే సమయంలో లోపం చేసిన అధికార వ్యవస్థను కూడా నిలదీయాలి. చలాన్ కట్టకపోతే చర్య ఉంటే.. రోడ్డు సరిగా వేయకపోతే చర్య ఉండాలి. బస్సు ఫిట్‌నెస్ లేకుండా నడిస్తే.. దానికి అనుమతి ఇచ్చిన వ్యవస్థపైనా ప్రశ్న ఉండాలి. సామాన్యుడి నుంచి నిబంధనలు పాటించాలని కోరే పాలన.. అదే సామాన్యుడి కోసం తన బాధ్యత ఎంతవరకు నెరవేర్చిందో చెప్పగల గాలి. చట్టం ముందు అందరూ సమానమే అయితే.. జవాబుదారీతనంలోనూ అదే సమానత్వం కనిపించాలి.

ధరణి పేరిట రికార్డులు తారుమారు

హైదరాబాద్, సెప్టెంబర్ 29 (సింగిడి):

సిద్దిపేట జిల్లా గజ్వేలు నియోజకవర్గంలోని మార్కుక మండలం శివారు వెంకటా పూర్ గ్రామ రైతులకు న్యాయం చేస్తామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. ధరణి పోర్టల్‌లో రికార్డుల మార్పులతో తమ తాత ముత్తాతల నుంచి సాగు చేసుకుంటున్న భూములపై హక్కులు కోల్పోయామని రైతులు మంత్రికి విన్నవించిన నేపథ్యంలో, ఈ వ్యవహారంపై పూర్తిస్థాయి విచారణ జరిపి వాస్తవాలు వెలికితీసి అర్హులైన వారికి న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. సోమవారం సచివాలయంలో శివారు వెంకటాపూర్ గ్రామానికి చెందిన తుమ్మల సత్యనారాయణ, శేరి పోషయ్య, శేరి శ్రీకాంత్, పుట్ట విఠల్, పుట్ట దయానంద్, బచ్చలి జహంగీర్ తదితరులు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. శివారు వెంకటాపూర్ గ్రామంలోని సర్వే నంబర్లు 38, 41, 47, 85, 88, 100లోని దాదాపు 134 ఎకరాల వ్యవసాయ భూములపై తమ తాత ముత్తాతల కాలం నుంచి వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని తెలిపారు. అయితే ధరణి పోర్టల్ వచ్చిన తర్వాత రికార్డులను తారుమారు చేయడం ద్వారా తమ భూములపై హక్కులు లేకుండా చేశారని, తమ పొలాలు తమకు కాకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ధరణి అమలుకు ముందు తమ వద్ద ఉన్న పాస్‌బుక్కులు, గ్రామ నక్షా పత్రాలను కూడా రైతులు మంత్రికి చూపించారు. ఆనాటి ప్రభుత్వంలో అధికా రులు కొత్త పాస్‌బుక్కులు ఇస్తామని చెప్పి తమ వద్ద ఉన్న పాత పాస్‌బుక్కులను తీసుకున్నారని, అయితే కొత్త పాస్‌బుక్కులు ఇవ్వకుండా తమను మోసం చేశారని వారు మంత్రికి వివరించారు.

పాలనలో కొత్త ఒరవడి... నైపుణ్యాలే

అభివృద్ధికి చోదకశక్తి

విజయవాడ, సెప్టెంబర్ 29 (సింగిడి):

దేశాభివృద్ధిలో వచ్చే 20 ఏళ్లు అత్యంత కీలకమని, ఈ కాలంలో ప్రభుత్వ వ్యవస్థలు, సంస్థల్లో విప్లవాత్మక మార్పులు రావాల్సిన అవసరం ఉందని ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. దేశ ప్రజల ఆకాంక్షలు వేగంగా మారుతున్నా యని, వాటికి అనుగుణంగా ప్రభుత్వ పాలనా విధానాలు, ప్రక్రియలు, ఉద్యోగుల నైపుణ్యాలు కూడా నిరంతరం మెరుగుపడాలని పేర్కొన్నారు. సాంకేతికతను విని యోగించుకోవడంతో పాటు పాత విధానాలు, అనవసర నిబంధనలను సరళీకరించి పాలనను ప్రజలకు మరింత చేరువ చేయాలని సూచించారు. విజయవాడలోని అంబేద్కర్ కళావేదికలో కెపాసిటీ బిల్డింగ్ కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సాధన శృంఖల-2026 మిషన్ కర్మయోగి ప్రాంతీయ సదస్సును ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణ, కర్ణాటక, కేరళ, తమిళనాడు, ఒడిశా, పుదుచ్చేరి రాష్ట్రాలకు చెందిన అధికారులు, శిక్షణ సంస్థల ప్రతినిధులు ఈ రెండు రోజుల సదస్సుకు హాజరయ్యారు. ప్రభుత్వ ఉద్యోగుల సామర్థ్యాల పెంపు, పరిపాలనా నైపుణ్యాల మెరుగుదల, ప్రభుత్వ శిక్షణ సంస్థల సామర్థ్య నిర్మాణంపై ఈ సదస్సులో ప్రధానంగా చర్చించారు. ప్రభుత్వ శిక్షణ సంస్థలు కేవలం ఉద్యోగు లకు కోర్సులు నిర్వహించే కేంద్రాలుగా ఉండకూడదని సీఎం అన్నారు. సవాళ్లను పరిష్కరించడంలో ఉద్యోగుల నైపుణ్యాలను పెంచే సంస్థలుగా అవి మారాలని సూచించారు. ఉద్యోగులకు శిక్షణ ఇవ్వడమే కాకుండా, ఆ శిక్షణ వల్ల పాలనలో ఎలాంటి మార్పు వచ్చిందో, ప్రజలకు అందే సేవల్లో ఎలాంటి మెరుగుదల కనిపిం చిందో కూడా కొలవాల్సిన అవసరం ఉందన్నారు. కోర్సులు పూర్తి చేసి సర్టిఫికెట్లు పొందడం మాత్రమే కెపాసిటీ బిల్డింగ్ కాదని.. నేర్చుకున్న అంశాలను ఉద్యోగులు తమ విధుల్లో ఎంతవరకు అమలు చేస్తున్నారు. ప్రజలకు అందే సేవల నాణ్యత ఎంత మెరుగుపడుతోందన్న అంశమే ప్రామాణికత అని సీఎం స్పష్టం చేశారు.

ఎన్నికల్లో 'మ్యాచ్ ఫిక్సింగ్'

మంగళవారం ఢిల్లీలో పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన జరిగిన సీడబ్ల్యూసీ సమావేశంలో ఈ మేరకు కీలక తీర్మానాన్ని ఆమో దించారు. దేశంలో ప్రస్తుతం కొనసాగుతున్న ఎన్నికల ప్రక్రియను ప్రధాని, ఎన్నికల సంఘం మధ్య జరుగుతున్న 'మ్యాచ్ ఫిక్సింగ్'గా కాంగ్రెస్ అభివర్ణించింది. ప్రధాని, హోంమంత్రి తరఫున ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ 'ఓట్ల దొంగతనానికి' పాల్పడుతు న్నారని తీవ్ర ఆరోపణలు గుప్పించింది. సీఈసీని తక్షణమే పదవి నుంచి తొలగించాలని, ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియను నిలిపివేయా లని తీర్మానంలో పేర్కొంది. జాబితా నుంచి అన్యాయంగా తొలగించిన 13.30 కోట్ల ఓట్లను వెంటనే పునరుద్ధరించాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. ఈ సమావేశంలో దాదాపు 25 నిమిషాల పాటు ప్రసంగించిన రాహుల్ గాంధీ, కాంగ్రెస్ కేవలం ప్రతిపక్షం మాత్రమే కాదని, అది ఒక 'ప్రతిఘటన' పార్టీ అని స్పష్టం చేశారు. ఓటు హక్కు పునరుద్ధరణ కోసం తాము చేసే పోరాటం స్వాతంత్ర్య సంగ్రామంతో సమానమని తీర్మానంలో ఉద్ఘాటించారు. ఎన్నికల సంఘం తన స్వతంత్ర ప్రతిపత్తిని తిరిగి పొందే వరకు పార్లమెంటు, న్యాయస్థానాలు, వీధుల్లో తమ పోరాటాన్ని కొనసాగిస్తామని కాంగ్రెస్ నేతలు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఎన్నికల్లో రెండు రకాల 'మ్యాచ్ ఫిక్సింగ్' జరుగుతోందని రాహుల్ ఆరోపించారు. ఒకటి ఈవీఎంలకు సంబంధించినదైతే, రెండోది ఓటర్ల జాబితాల్లో ఉద్దేశపూర్వకంగా మార్పులు చేయడమని ఆయన పేర్కొన్నారు. 2024 ఎన్నికలు పూర్తిగా ఫిక్స్, రిగ్డ్ అయ్యాయని కూడా ఆయన ఆరోపణలు చేశారు. గత కొంతకాలంగా కాంగ్రెస్ ఓట్ చోరీ అంశాన్ని పదేపదే ప్రస్తావిస్తోంది. హరియాణా, కర్ణాటక, మహారాష్ట్ర ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని పార్టీ ఆరోపిస్తూ వస్తోంది. మొదట్లో ఆ అంశాలపై చాలామంది అనుమానాలు వ్యక్తం చేసినా, ఇప్పుడు మీడియా, సంపాదకీయాల్లో కూడా ఎన్నికల ప్రక్రియపై చర్చ జరుగు తోందని రాహుల్ చెప్పారు.

సైబర్ మోసాల్లో కొత్త కోణం

సైబర్ ఆర్థిక మోసాల బారిన కేవలం నిరక్షరాస్యులు, అవగాహన లేని వారు మాత్రమే పడతారనే అపోహను ఐఐటీ మద్రాస్ తాజా అధ్యయనం పటాపంచలు చేసింది. ఉన్నత విద్యావంతులు, డిజిటల్ పరిజ్ఞానం కలిగిన ఉద్యోగులు సైతం పెద్ద సంఖ్యలో ఈ మోసాలకు గురవుతున్నా రని ఈ పరిశోధన స్పష్టం చేసింది. కేవలం డిజిటల్ అక్షరాస్యత కలిగి ఉండటం ఒక్కటే సైబర్ నేరాల నుంచి పూర్తి రక్షణ కల్పించలేదని ఈ నివేదిక తేల్చి చెప్పింది. ఐఐటీ మద్రాస్‌కు చెందిన విశ్రాంత ఐపీఎస్ అధికారి, ప్రొఫెసర్ పి. కందస్వామి, ప్రొఫెసర్ నందన్ సుదర్శనం నేతృత్వంలో ఈ అధ్యయనం సాగింది. ఇందుకోసం చెన్నై, బెంగళూరు, హైదరాబాద్, ఢిల్లీ, ముంబై వంటి నగరాల్లోని బాధితులపై సర్వే నిర్వ హించారు. బాధితుల్లో ఐటీ నిపుణులు, బ్యాంకు ఉద్యోగులు, వైద్యులు, ఆర్థిక రంగ నిపుణులు, ప్రభుత్వ అధికారులతో పాటు సైబర్ సెక్యూరిటీ ధ్రువీకరణ పత్రాలు కలిగిన వారు సైతం ఉండటం గమనార్హం. సైబర్ నేరగాళ్లు బాధితులను ఎంచుకోవడంలో ప్రత్యేక వ్యూహాలను అనుసరిస్తు న్నారని ఈ నివేదిక వెల్లడించింది. ముఖ్యంగా కుటుంబంలో అనారోగ్య సమస్యలు, ఉద్యోగ వేట, పదవీ విరమణ, పని ఒత్తిడి వంటి కారణాలతో మానసిక ఆందోళనకు గురవుతున్న వారిని వీరు లక్ష్యంగా చేసుకుంటు న్నారు. భయం, ఆత్మన్యూనత వంటి భావోద్వేగాలను ఆసరాగా చేసుకుని, వారిని మానసికంగా లొంగదీసుకుని మోసాలకు పాల్పడుతు న్నారు. ఈ మోసాల కారణంగా బాధితులు కేవలం ఆర్థికంగానే కాక, తీవ్ర మానసిక క్షోభకు గురవుతున్నారు.



దురుసుగా ప్రవర్తించిన

పోలీసులను గుర్తించండి

ఆ అధికారుల వివరాలను సేకరించి, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు సమర్పించాలని డీజీపీ సీవీ ఆనంద్‌కు సూచించింది. సెప్టెంబర్ 7న అసెంబ్లీ వర్షాకాల సమావేశాల మొదటి రోజున ఈ ఘటన చోటుచేసుకుంది. నల్ల టీ-షర్టులు ధరించి నిరసన తెలిపేందుకు వెళుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అసెంబ్లీ గేటు వద్ద పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసు లకు, ఎమ్మెల్యేలకు మధ్య తీవ్ర వాగ్వాదం, తోపులాట జరిగింది. ఈ ఘటనలో తమ మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసులు అమర్యాదగా ప్రవర్తిం చారని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం, బాధ్యులైన అధికారులపై అసెంబ్లీ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకునే అధికారం స్పీకర్‌కు ఉంటుందని స్పష్టం చేసింది. ఒక మహిళా ఎమ్మెల్యే చీర లాగారని, మాజీ హోంమంత్రిగా పనిచేసిన మరో మహిళా ఎమ్మెల్యేను మెడ పట్టుకుని నెట్టారని బీఆర్ఎస్ తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. శాసనసభ్యులను అసెంబ్లీలోకి వెళ్లకుండా నిలువ రించే హక్కు పోలీసులకు లేదని, నిబంధనల ఉల్లంఘన జరిగితే చర్యలు తీసుకోవాల్సింది స్పీకర్ మాత్రమేనని సెప్టెంబర్ 8నే హైకోర్టు తేల్చి చెప్పిన విషయం విదితమే. మరోవైపు, ఈ ఘటనకు సంబంధించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీశ్ రావు సహా పలువురు ఎమ్మెల్యేలపై కేసులు నమోదయ్యాయి. అయితే, తాము ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసులు కేసులు నమోదు చేయలేదని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. ఈ వ్యవహారంపై బీఆర్ఎస్ ఇప్పటికే జాతీయ మహిళా కమిషన్, జాతీయ మానవ హక్కుల కమిషన్‌తో పాటు గవర్నర్‌కు కూడా ఫిర్యాదు చేసింది.

స్పామ్ కాల్స్‌పై ట్రాయ్ ఉక్కుపాదం

అనవసర స్పామ్ కాల్స్‌తో విసిగిపోతున్న మొబైల్ వినియోగదారులకు ఊరటనిచ్చేలా టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై వినియోగదా రుల నుంచి ఫిర్యాదులు అందకపోయినా, ఆర్టిఫి షియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సాంకేతికత సాయంతో స్పామ్ కాల్స్‌కు అడ్డుకట్ట వేయాలని టెలికాం సంస్థలను ఆదేశించింది. ఈ మేరకు 'టెలికాం కమర్షియల్ కమ్యూనికేషన్స్ కస్టమర్ ప్ర

ప్రజావాణి అర్జీలను వెంటనే పరిష్కరించండి

● కలెక్టర్ మనుచౌదరి ఆదేశం



మేడ్చల్ కలెక్టరేట్, సెప్టెంబర్ 29 (సింగిడి): ప్రజావాణిలో స్వీకరించిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ ను చౌదరి ఆదేశించారు. మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) సమావేశ మందిరంలో 'ప్రజావాణి' కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో నిర్వహించ బడింది. జిల్లా కలెక్టర్ మను చౌదరి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డి. విజయేందర్ రెడ్డిలతో పాటు డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్ఓ) ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి తమ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన ప్రజల నుంచి అధికారుల బృందం మొత్తం 111 అర్జీలను స్వీకరించింది. భూ సమస్యలు, పింఛన్లు, ఇళ్ల స్థలాలు ఇతర వ్యక్తిగత, ప్రభుత్వ శాఖలకు సంబంధించిన వినతులను ప్రజలు అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మను చౌదరి అర్జీదారులతో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను ఓపికగా ఆలకించారు. ప్రజావాణిలో స్వీకరించిన ప్రతి దరఖాస్తును నిర్దేశిత కాలపరిమితిలోగా పరిష్కరించేలా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలను వేగంగా అందించడమే ప్రభుత్వ ధ్యేయమని కలెక్టర్ స్పష్టం చేశారు.నిన్న జరిగిన ప్రపంచ పర్యాటక దినోత్సవం (వరల్డ్ టూరిజం డే) సందర్భంగా... మల్కాజ్‌గిరిలోని టీజీఎస్‌దబ్ల్యూ ఫైన్ ఆర్ట్స్ కళాశాలకు చెందిన ప్రతిభావంతులైన విద్యార్థులు మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టరేట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ అద్భుతమైన సృజనాత్మకతను చాటుతూ వారు స్వయంగా గీసిన సుందరమైన పెయింటింగ్స్‌ను ప్రదర్శించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు జిల్లా కలెక్టర్ మను చౌదరి యొక్క ప్రత్యేక పోర్ట్రెయిట్‌తో పాటు, 'రైజింగ్ తెలంగాణ' థీమ్‌తో రూపొందించిన మరో సుందరమైన చిత్రాన్ని కలెక్టర్‌కు ఎంతో గర్వంగా అందజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన కళాఖండాలను, వారి ప్రతిభను కలెక్టర్ మను చౌదరి అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. యువతలో ఉన్న సృజనాత్మక ప్రతిభను ప్రోత్సహించాలని, భవిష్యత్తులో వారు మరింత గొప్ప కళాకారులుగా ఎదగాలని ఆకాంక్షించారు.

బీరంగూడలో ఘనంగా గణేష్ నిమజ్జనం



● భక్తిశ్రద్ధలతో గణనాథుడికి వీడ్కోలు..

● రూ.26.0116 లక్షలకు లడ్డూ వేలం

అమీన్‌పూర్ , సెప్టెంబర్ 29 (సింగిడి): బీరంగూడలో అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ ఉపాధ్యక్షుడు నందారం నరసింహా గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ నిమజ్జన వేడుకలు ఘనంగా జరిగాయి. 13 రోజులపాటు భక్తిశ్రద్ధలతో పూజలందుకున్న గణనాథుడికి భక్తులు కన్నులపండువగా వీడ్కోలు పలికారు. కార్యక్రమానికి పటాన్‌చెరు శాసనసభ్యుడు గూడెం మహిపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉత్సవాల్లో భాగంగా గణనాథుడి లడ్డూ, వెండి నాణేల వేలం నిర్వహించారు. లడ్డూ వేలం పాటలో నేరేడుగుంట సర్పంచ్ ఒగ్గు సాయికిరణ్ యాదవ్ రూ. 26,01,116లకు లడ్డూను కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణనాథుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. బీరంగూడలో గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. లడ్డూ వేలంలో పాల్గొని గణనాథుడి ప్రసాదాన్ని పొందడం ఆనందంగా ఉందని తెలిపారు.

వెండి నాణేల వేలంలో భక్తుల పోటీ

అనంతరం నిర్వహించిన వెండి నాణేల వేలంలో భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మొదటి వెండి నాణేన్ని శ్యామ్ రూ. 1. 60 లక్షలకు, రెండో నాణేన్ని కూడా శ్యామ్ రూ. 1. 60 లక్షలకు కైవసం చేసుకున్నారు. మూడో నాణేన్ని ఆదిత్య రూ. 1. 60 లక్షలకు దక్కించుకున్నారు. నాలుగో నాణేన్ని రవి జన్నాద రూ. 1. 70 లక్షలకు దక్కించుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గణేష్ నిమజ్జన వేడుకల్లో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, కళాకారుల ప్రదర్శనలు భక్తులను ఆకట్టుకున్నాయి. భారీ సంఖ్యలో భక్తులు తరలిరావడంతో బీరంగూడ పరిసర ప్రాంతాలు సందడిగా మారాయి. గ్రామ పెద్దలు, ఉత్సవ కమిటీ సభ్యులు, యువకులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడికి ఘనంగా వీడ్కోలు పలికారు.

ఫార్మా రంగంపై ప్రత్యక్ష అవగాహనకు డిగ్రీ విద్యార్థుల విజ్ఞాన యాత్ర



సిద్దిపేట ప్రతినిధి, సెప్టెంబర్ 29 (సింగిడి): సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల చెందిన బి.ఎస్సీ. ఫార్మాస్యూటికల్ మ్యాన్యు ఫ్యాక్చరింగ్ అండ్ క్వాలిటీ విద్యార్థులు కెమిస్ట్రీ విభాగం ఆధ్వర్యంలో శ్రీకృప ఫార్మాస్యూటికల్ ఇన్‌స్టిట్యూట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా కెమిస్ట్రీ విభాగం అధిపతి డాక్టర్ ఎం శ్రీధర్ మాట్లాడుతూ ఇలాంటి సందర్శన ద్వారా తరగతి గదిలో నేర్చుకున్న సైద్ధాంతిక అంశాలను వాస్తవిక ఫార్మాస్యూటికల్ ప్రక్రియలతో అనుసంధానం చేసుకునే అవకాశం విద్యార్థులకు లభించిందని అలాగే ఔషధ తయారీ రంగంలోని ప్రాయోగిక పరిజ్ఞానం, ఆధునిక ప్రయోగశాల విధానాలు,-ఇజ,-ఐూ, ఫార్ములేషన్ టెక్నిక్స్, భద్రతా ప్రమాణాలపై ప్రత్యక్ష అవగాహన, ఔషధ పరిశ్రమలో ఉన్న ఉద్యోగ, కెరీర్ అవకాశాలపై అవగాహన పెంపొందించుకునేందుకు ఈ పర్యటన దోహదపడిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి. సునీత నిర్వాహకులను అభినందించారు అలాగే వారు మాట్లాడుతూ ఫార్మాస్యూటికల్ రంగంలో విద్యార్థుల నైపుణ్యాలను పెంపొందించేందుకు ఇటువంటి ఇండస్ట్రీ--అకాడమిక్ ఎక్స్‌పోజర్ కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పి. అయోధ్య రెడ్డి, రసాయన శాస్త్ర విభాగం అధ్యాపకులు డాక్టర్ జి.రవికుమార్, డాక్టర్ కె.భాస్కర్, డాక్టర్ పి. సుమలత, డాక్టర్ వి. బాలకిషన్, డాక్టర్ కే. రవికుమార్, చైతన్య, రుక్సార్, భాగ్యలక్ష్మి, శ్రీకాంత్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

నూతన సిసి రోడ్ల నిర్మాణానికి 1. 80 కోట్ల నిధులు మంజూరు

సిసి రోడ్డు అభివృద్ధి పనులు ప్రారంభించిన కొలన్ హన్మంతా రెడ్డి



కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 29 (సింగిడి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో మౌలిక వసతుల అభివృద్ధికి మరో ముందడుగు పడింది. సిఎంసి నిధుల ద్వారా 1కోటి 80 లక్షల వ్యయంతో సర్దార్‌జీ బస్తీ (గణేష్ ఆలయం) నుండి మహాదేవ్‌పూర్ వరకు చేపట్టనున్న సి సి రోడ్డు అభివృద్ధి పనులకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై పనులు ప్రారంభించారు. చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. స్థానిక ప్రజలకు మెరుగైన రహదారి, రవాణా సౌకర్యాలు కల్పించడంతో పాటు, ప్రజలకు మౌలిక వసతులను మరింత అభివృద్ధి చేయడమే లక్ష్యంగా రోడ్డు పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా హన్మంతరెడ్డి మాట్లాడుతూ, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నియోజకవర్గంలో రోడ్లు, డ్రైనేజీ, ఇతర మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులను దశలవారీగా చేపట్టేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గంగుల అంజలి యాదవ్, డీసీసీ సెక్రటరీ గణేష్, లాయక్, డిస్ట్రిక్ట్ మైనారిటీ జనరల్ సెక్రటరీ షఫీ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎండి నయీమ్, గంట శివ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మహాదేవపురం వెల్ఫేర్ సొసైటీ కమిటీ సభ్యులు కె. వెంకట్ రెడ్డి, డి. జగదేశ్వర్ రెడ్డి, ఎం. రంగారావు, డి. ప్రసాద్ బాబు, పి. రాంచంద్రారెడ్డి, ఆర్. ప్రవీణ్ కుమార్, ఇ. ప్రభాకర్ రెడ్డి, పి. వెంకట్ రెడ్డి, బి. నరేంద్ర రెడ్డి, పి. రామకృష్ణా రెడ్డి, ఎస్. యాదగిరి, డి. మహేశ్వర్ రెడ్డి, కె. నవీన్ రావు, డి. మల్లా రెడ్డి, టి. రంజిత్, ఎ. మల్లా రెడ్డి, జి. దేవేందర్ రెడ్డి, వి. వెంకట్ రెడ్డి, జె. మధుసూధన్ రెడ్డి, ఎం. శ్రీనివాస రెడ్డి, పి. శ్రీనివాస రావు, ఎ. దిలీప్ కుమార్ పాల్గొన్నారు.

27 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

పనులు ప్రారంభించిన కూనా శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 29 (సింగిడి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం సర్కిల్ రోడమేస్త్రి నగర్ డివిజన్ ఎన్‌టీఆర్ నగర్ దర్బార్ బస్తీలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి 27లక్షల నిధులు ప్రభుత్వం మంజూరు చేసింది. సిసి రోడ్ల నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ ముఖ్యమంత్రిగా హాజరై పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ గారు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి తగిన నిధులు కేటాయించలేదని విమర్శించారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో, తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. స్థానిక ప్రజల అవసరాలను గుర్తించి సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం పట్ల బస్తీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. రోడ్ల నిర్మాణంతో స్థానిక ప్రజలకు రాకపోకలకు మెరుగైన సౌకర్యం కలగనుంది. ఈ కార్యక్రమంలో కేకేఎం ట్రస్ట్ అధినేత, మేడ్చల్--మల్కాజ్‌గిరి డీసీసీ ఉపాధ్యక్షుడు కూన శ్రీనివాస్ గౌడ్ తో పాటు స్థానిక డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమస్తా మధుసూదన్, బస్తీ వాసులు సత్యనారాయణ, ప్రసాద్, రమేష్, వేణు, శ్రీను, అలీ, స్థానిక కాంగ్రెస్ కాంగ్రెస్ నాయకులు కాజా, బలరాం, రాజిరెడ్డి, రఘు రెడ్డి, రజాక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలి

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



సంగారెడ్డి బ్యూరో, సెప్టెంబర్ 29 (సింగిడి): ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అందిన అర్జీలను క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి, అర్హత మేరకు సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. సంగారెడ్డి కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్లు సంగీత, పాండు పాల్గొని ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులను స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల సమస్యలను స్వయంగా ఆలకించిన కలెక్టర్, సంబంధిత శాఖల అధికారులకు దరఖాస్తులను పంపించి, వాటిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారంలో జాప్యానికి తావులేకుండా ప్రతి అర్జీనిక్షుణ్ణంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు . ప్రజావాణిలో మొత్తం 65 వినతులు అందినట్లు అధికారులు తెలిపారు. వాటిలో సంగారెడ్డి డివిజన్‌కు12 , నారాయణఖేడ్ డివిజన్‌కు 05,జహీరాబాద్ డివిజన్‌కు 05,అందోల్ డివిజన్‌కు ఎలాంటి వినతులు అందలేదని , కలెక్టరేట్‌కు 43 దరఖాస్తులు అందాయని, అందోల్ డివిజన్‌కు ఎలాంటి వినతులు అందలేదని వెల్లడించారు. ప్రజావాణిలో ప్రధానంగా రెవిన్యూ, హౌసింగ్,పెన్షన్లు, పంచాయతీరాజ్, ఆర్ దెబ్యూ ఎస్ ,మిషన్ భగీరథ గ్రిడ్, పోలీస్,సోషల్ వెల్ఫేర్ ,సర్వే ఆ ల్యాండ్ రికార్డు , మహిళా ,శిశు, వికలాంగులు వయోవృద్ధుల సంక్షేమ శాఖ,పిసిబి,ఎల్‌డిఏం ,వైద్య ఆరోగ్య శాఖ .మునిసిపల్ శాఖలకు సంబంధించిన ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ జానకిరెడ్డి, డీఆర్డీఓ జ్యోతి, సంగారెడ్డి ఆర్డీఓ రాజేందర్, బీసీ సంక్షేమాధికారి జగదీష్, సాంఘిక సంక్షేమాధికారి అఖిలేష్ రెడ్డితో పాటు వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ దీపక్ తివారి



వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 29 (సింగిడి): ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన ఫిర్యాదులతో పాటు, ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి సంబంధిత అధికారులను ఆదేశించారు. వికారాబాద్ కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ రోజు ప్రజావాణిలో 118 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ప్రజల సమస్యలకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ, ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని సూచించారు. ముఖ్యంగా పెండింగ్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలని, వాటి పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వ అధికారులు, సిబ్బంది తమ హాజరును తప్పనిసరిగా మీ ప్రమాణం మొబైల్ యాప్ ద్వారా నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ సేవలందిస్తుండటంలో పారదర్శకత, జవాబుదారీతనం పాటిస్తూ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటాచారి, డిఆర్‌డిఓ శ్రీనివాస్, డిఆర్ఓ స్వర్ణలత, జెడ్పీ సీఈఓ సుధీర్, ఇతర జిల్లా అధికారులు మరియు కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇంకుడుగుంత నిర్మించిన ఇంటికే బోరు తవ్వడానికి అనుమతి ఇవ్వాలి

● అధికారులకు వినతిపత్రం కోలా రవీందర్ అందజేత



కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 29 (సింగిడి): హైదరాబాద్ మహానగరంలో విచ్చలవిడిగా బోర్లు వేయడం వల్ల భూగర్భ జలాలు రోజురోజుకూ అడుగంటిపోతున్నా యని పర్యావరణ ప్రేమికులు, సామాజిక కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేశారు. భవిష్యత్‌లో తీవ్ర నీటి సంక్షోభం తలెత్తకుండా ఇప్పటి నుంచే కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ కుత్బుల్లాపూర్ తహసీల్దార్ భైరెడ్డి రాజేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పర్యావరణ సామాజిక కార్యకర్త రవీందర్ ముదిరాజ్ మాట్లాడుతూ ప్రతి ఇంటి యజమాని తన ఇంటి ఆవరణలో ఇంకుడు గుంత ఏర్పాటు చేసిన తర్వాతే బోరు వేయడానికి అనుమతి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. బోరు యజమానులకు రెవెన్యూ, వాటర్ డిపార్ట్‌మెంట్ అధికారులు నోటీసులు జారీ చేసి, భూగర్భ జలాల పరిరక్షణకు చర్యలు చేపట్టాలని కోరారు. దీనిపై తహసీల్దార్ సానుకూలంగా స్పందిస్తూ సంబంధిత బోరు యజమానులకు నోటీసులు జారీ చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.కొత్త లేఅవుట్లు, హెచ్‌ఎండీఏ, డీపీ లేఅవుట్లలో కూడా వర్షపు నీటి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఇంకుడు గుంత ఉంటేనే రిజిస్ట్రేషన్, ప్రభుత్వ ప్రోత్సాహకాలు, సబ్సిడీలకు అర్హత కల్పించేలా నిబంధనలు తీసుకురావాలని సూచించారు. ఇంట్లో లేదా ప్లాట్‌లో ఇంకుడు గుంత లేకపోతే బోరు వేయడానికి బోరు యజమానులు కూడా అనుమతించకుండా బాధ్యతగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు.వర్షపు నీటిని భూమిలోకి ఇంకకుండా వృథా చేస్తే భవిష్యత్ తరాలకు తాగునీటి కొరత మరింత తీవ్రంగా మారే ప్రమాదం ఉందని వారు హెచ్చరించారు. ఇప్పుడే నీటి పొదుపు, వర్షపు నీటి సంరక్షణపై ప్రజల్లో చైతన్యం కల్పించకపోతే రానున్న రోజుల్లో వేల అడుగుల లోతుకు వెళ్లినా నీటి జాడ దొరకని పరిస్థితి ఏర్పడే అవకాశం ఉందన్నారు. ఇతర ప్రాంతాల నుంచి ట్యాంకర్ల ద్వారా నీటిని కొనుగోలు చేయాల్సిన పరిస్థితి వచ్చినా, అధిక ధరలు చెల్లించినప్పటికీ నీరు అందుబాటులో ఉండకపోవచ్చని ఆందోళన వ్యక్తం చేశారు.నీరు ఉన్నప్పుడే దాని విలువ తెలియకపోతే, నీరు లేని రోజుల్లో ఎంత డబ్బు పెట్టినా దొరకదని, రక్తం దొరికే పరిస్థితి ఉండొచ్చు కానీ నీరు దొరకని దుస్థితి రాకుండా ఇప్పుడే మేల్కొనాలని వారు విజ్ఞప్తి చేశారు.భూగర్భ జలాల పరిరక్షణను అధికారులు అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని, అక్రమ బోర్లపై నిఘా పెంచడంతో పాటు ఇంకుడు గుంతల ఏర్పాటును తప్పనిసరి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో విఐపీ మల్లేష్, గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ఫిల్టర్‌ల నీటి వృథాపై కఠిన చర్యలు తీసుకోవాలి - జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్‌కు ప్రజావాణిలో వినతి

అనుమతులు లేకుండా విచ్చలవిడిగా నీటి వ్యాపారం నిర్వహిస్తూ, వాటర్ ఫిల్టర్ ప్లాంట్ల నుంచి వెలువడుతున్న వృథాజలాలను వృథాగా రోడ్లపై, డ్రైనేజీలు, ఓపెన్ నాలాల్లోకి వదులుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సామాజిక, పర్యావరణ ప్రేమికుడు కోలా రవీందర్ ముదిరాజ్ డిమాండ్ చేశారు.ఈ విషయంపై ప్రజావాణిలో జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్‌కు కోల రవీందర్ ముదిరాజ్, గోపాల్‌రెడ్డి, విఐపీ మల్లేష్ వినతిపత్రం సమర్పించారు. వాటర్ ఫిల్టర్ ప్రక్రియలో వృథాగా వెలువడే నీటిని బయటకు వదలకుండా ప్రతి ఫిల్టర్ యజమాని తమ ఆవరణలో ఇంకుడు గుంత ఏర్పాటు చేసి, వృర్థజలాలను అందులోకి మళ్లించేలా నిబంధనలు విధించాలని కోరారు.నీటిని శుద్ధి చేసి వ్యాపారం చేస్తున్న ఫిల్టర్ యజమానులు, శుద్ధి ప్రక్రియలో వెలువడే నీటిని బాధ్యత లేకుండా రోడ్లపై, డ్రైనేజీల్లోకి వదలడం వల్ల నీటి వృథాతో పాటు పరిసరాల్లో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తుతున్నాయని వినతి పత్రంలో పేర్కొన్నారు.

వర్షపు నీటిని భూమిలోకి పంపించాల్సిన సమయంలో ఇలాంటి నీటిని కూడా వృథా చేయడం వల్ల భూగర్భ జలాల పరిరక్షణకు విఘాతం కలుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. నీటి వ్యాపారం నిర్వహిస్తున్న ఫిల్టర్ కేంద్రాలను గుర్తించి చర్యలు తీసుకోవాలని, నిబంధనలు ఉల్లంఘిస్తూ నీటిని బయటకు వదులుతున్న ఫిల్టర్ కేంద్రాలను సీజ్ చేయడంతో పాటు భారీ జరిమానాలు విధించాలని అధికారులను కోరారు.ప్రతి వాటర్ ఫిల్టర్ కేంద్రంలో ఇంకుడు గుంత తప్పనిసరి చేసి, నీటి వృథాకు అడ్డుకట్ట వేయాలని వారు విజ్ఞప్తి చేశారు. భవిష్యత్‌లో నీటి కొరత తీవ్ర రూపం దాల్చకుండా ఇప్పటి నుంచే అధికారులు కఠినంగా వ్యవహరించాలని కోరారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి



మల్కాజిగిరి, సెప్టెంబర్ 29 (సింగిడి): గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని మల్లికార్జున నగర్ వీధి నెంబర్ 8లో రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని నిర్మాణం కోసం, మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ మల్కాజిగిరి జోనల్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్‌ను మల్లికార్జున నగర్ కాలనీవాసులు, స్థానిక బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మేకల రాము యాదవ్‌తో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సానుకూలంగా స్పందించిన జూనియర్ కమిషనర్ మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు కాలనీ వాసులు తెలిపారు.

కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు పరిశీలన



కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 29 (సింగిడి): కుత్బుల్లాపూర్ నియోజక వర్గం బాచుపల్లి డబుల్ బెడ్ రూమ్ నివాస ప్రాంతాలలో 45 లక్షల నిధులతో మంజూరైన కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పరిశీలించారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన పూర్తికాగా, ఈ రోజు స్థలాన్ని సందర్శించి నిర్మాణ పనుల ఏర్పాట్లను పరిశీలించారు. త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభం కానున్న నేపథ్యంలో పనుల పురోగతి, నాణ్యతపై సంబంధిత నిర్వాహకులతో చర్చించారు. ఈ సందర్భంగా బండారి లేఔట్ అధ్యక్షులు వారాగాని వాసు, సొసైటీ ప్రెసిడెంట్ బాలబ్రహ్మచారి, నందకుమార్, మల్లేష్, నర్సింహ గౌడ్, నీలకంఠం, ఉమర్, సంధ్య, వికాస్, రాజు, హేమంత్, ముజాహిద్, బాలకృష్ణ, శ్రీను, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

25 రోజులు గడిచినా అజయ్ ఆచూకీ లేదు..

● పోలీసుల దర్యాప్తు తీరుపై బాధిత కుటుంబం ఆందోళన



కీసర, సెప్టెంబర్ 29 (సింగిడి): కీసర సర్కిల్, కీసర పోలీస్ స్టేషన్లో తన కొడుకు గంధమల్ల అజయ్ కనిపించడం లేదు అని ఫిర్యాదు చేసిన పోలీసుల చర్యలు లేదని తల్లిదండ్రులు వాపోతున్నారు. ఉన్నత స్థాయి అధికారులలు వెంటనే స్పందించి కింది స్థాయి అధికారులకు ఆదేశాలు ఇచ్చిన విచారణ మాత్రం తూతూ మంత్రంగానే జరుగుతోంది ఆరోపిస్తున్నారు. రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ ఆశ్రయించిన బాధిత కుటుంబం, 04/09/26 గంధమల్ల శంకర్ కీసర పోలీస్ స్టేషన్లో తన కొడుకు గంధమల్ల అజయ్ కనిపించడం లేదు అని ఫిర్యాదు చేసిన పోలీసులుల చర్యలు లేదని, 25 రోజులు గడుస్తున్నా ఇప్పటికీ ఆచూకీ తెలియక పోవడంతో కుటుంబసభ్యులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. తమ కుటుంబ సభ్యుడి ఆచూకీ కోసం ఎదురుచూస్తున్నప్పటికీ ఇప్పటివరకు స్పష్టమైన సమాచారం లభించలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు విచారణ చేపట్టినప్పటికీ, ఇప్పటివరకు దర్యాప్తు నామమాత్రంగానే సాగుతోందని బాధిత కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. రోజులు గడుస్తున్న కొద్దీ తమ ఆందోళన మరింత పెరుగుతోందని, పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి అన్ని కోణాల్లో సమగ్రంగా దర్యాప్తు చేసి ఆచూకీ కనిపెట్టాలని వారు కోరుతున్నారు. 25 రోజులు అంటే ఒక కుటుంబానికి 25 సంవత్సరాల్లాంటి ఎదురుచూపు. ఇకనైనా పోలీసు అధికారులు ఈ కేసును అత్యంత ప్రాధాన్యతతో తీసుకుని, ఆచూకీ కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, అందుబాటులో ఉన్న సాంకేతిక ఆధారాలు, సీసీటీవీ ఫుటేజీలు, ఫోన్ వివరాలు తదితర అంశాలను పరిశీలించి నిజానిజాలను వెలుగులోకి తీసుకురావాలని కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఉనత స్థాయి అధికారులు స్పందించి కేసు దర్యాప్తు వేగవంతం చేయాలని ఆదేశించానా కింది స్థాయి అధికారులు మాత్రం తు తు మంత్రంగా వ్యవహరిస్తున్నారు అంటూ. బాధిత కుటుంబాలకు ఒక్క అమ్మాయి ఫోన్ చేసి, అజయ్ కోసం ఏమైంది అని పదే పదే అడగడం? పోలీసులు అమ్మాయి కుటుంబ సభ్యులను కనీసం విచారణ చేయకుండా నిర్లక్ష్యం చేయడం, బాధిత కుటుంబానికి కూడా అమ్మాయి, వల్ల కుటుంబం మీద అనేక అనుమానాలు ఉన్నాయి అని అన్నారు. పోలీసులు కేసు దర్యాప్తు అన్ని కోణాలలో విచారణ చేయాలని కుటుంబ సభ్యులు కోరారు.

సర్వే రిపోర్టు జారీ చే

ప్రభాతనవ సింగిడి ప్రతి రంగూ ఓ నిజం
Singidi
బుధవారం 30-9-2026

ఎడిటోరియల్

Editorial

పత్రికా స్వేచ్ఛపై పడగనీడలు
పాలకుల నిర్లక్ష్యంపై నిరసన గళం!

భారత ప్రజాస్వామ్య వ్యవస్థకు పత్రికారంగం నాల్గవ స్తంభం అని సభలు, సమావేశాలలో ఉపన్యాసాలు దంచడం, వేదికలపై పొగడ్తలతో ముంచెత్తడం పాలకులకు అలవాటైపోయింది. కానీ, అదే వ్యవస్థకు నిజమైన వెన్నుముకగా నిలుస్తూ అహర్నిశలు శ్రమిస్తున్న పాత్రికేయుల బతుకులు మాత్రం నేడు తీవ్ర అభద్రత, నిర్బంధం, ఆర్థిక దోపిడీ, ప్రాణభయాల నడుమ కొట్టుమిట్టాడుతున్నాయి. సమాజంలోని అక్రమాలను, అన్యాయాలను సమాజానికి చూపుతూ, ప్రజాసమస్యలను పాలకుల దృష్టికి తీసుకెళ్తూ, ప్రభుత్వాల వైఫల్యాలను నిష్పాక్షికంగా ఎండగట్టే జర్నలిస్టుల భద్రత, హక్కుల గురించి మాట్లాడే నాథుడే నేడు కరువయ్యాడు. ఈ దయనీయ పరిస్థితులకు వ్యతిరేకంగా, శ్రమ దోపిడీకి నిరసనగా, పాలకుల నిమ్మకు నీరెత్తిన వైఖరిని ఎండగట్టేందుకు ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయూ) పిలుపు మేరకు అక్టోబర్ 2న దేశవ్యాప్తంగా 'పనిచేస్తున్న పాత్రికేయుల డిమాండ్ల దినం' నిర్వహించడం అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది. పాలకుల గుండెల్లో నిరసన గళాన్ని విన్పించేందుకు మరియు హక్కులను సాధించుకునేందుకు ఈ సందర్భం ఒక బలమైన పోరాట వేదికగా మారనుంది.

నాలుగు దశాబ్దాల పాత విధానాలా?
నేడు ప్రపంచవ్యాప్తంగా సాంకేతిక పరిజ్ఞానం శరవేగంగా మారుతోంది. ఆ మార్పులకు అనుగుణంగా ప్రసార మాధ్యమాలు, వార్తా సేకరణ పద్ధతులు కూడా పూర్తిగా మారిపోయాయి. అయితే, పత్రికారంగానికి సంబంధించి చివరిగా 1978లో రెండవ పత్రికా కమిషన్‌ను నియమించారు. ఆ తర్వాత పత్రికారంగంలో విప్లవాత్మకమైన, అపూర్వమైన మార్పులు వచ్చాయి. 24 గంటల వార్తా ఛానళ్లు, డిజిటల్ మీడియా వేదికలు, సోషల్ మీడియా వ్యవస్థలు వచ్చాక ప్రజాభిప్రాయాన్ని ప్రభావితం చేసే శక్తి విపరీతంగా పెరిగింది. కానీ, మీడియా రంగాన్ని సమగ్రంగా సమీక్షించే లేదా మార్గనిర్దేశం చేసే విధానాలు మాత్రం ఇప్పటికీ పాతకాలపు ఆలోచనలకే పరిమితమయ్యాయి. నేటి నైతిక, సాంకేతిక, చట్టపరమైన సంక్లిష్ట సమస్యలను లోతుగా సమీక్షించి, ఆధునిక యుగానికి అనుగుణమైన విధానాలను రూపొందించడానికి తక్షణమే ఒక సమగ్ర 'మీడియా కమిషన్' ఏర్పాటు చేయకపోవడం కేంద్ర ప్రభుత్వ అజ్ఞానానికి, బాధ్యతారాహిత్యానికి స్పష్టమైన పరాకాష్ట.

కలం పట్టిన చేతులపై దాడులా?
ప్రజాస్వామ్యంలో సత్యం చెప్పడం, అక్రమాలను నిలదీయడం ఈ రోజుల్లో తీవ్రమైన నేరంగా మారిపోవడం అత్యంత విచారకరం. కార్పొరేట్ శక్తులు, రాజకీయ నాయకులు, అక్రమార్కుల అన్యాయాలను ప్రశ్నించే జర్నలిస్టులపై శారీరక దాడులు చేయడం, నిబంధనలకు విరుద్ధంగా అక్రమ కేసులు బనాయించి జైళ్లకు పంపడం, ఆన్‌లైన్ వేధింపులకు గురిచేయడం నిత్యకృత్యమైంది. రాజ్యాంగం ప్రసాదించిన పత్రికా స్వేచ్ఛను బహిరంగంగా కాలరాస్తూ, పాత్రికేయుల ప్రాణాలకు రక్షణ లేకుండా చేస్తున్నారు. నిజాన్ని నిర్భయంగా సమాజానికి అందించే మీడియా సిబ్బంది తమ విధులను భయం లేకుండా నిర్వర్తించేలా, వారిపై జరుగుతున్న హింసను ఆపేలా ఒక పటిష్టమైన ప్రత్యేక కేంద్ర రక్షణ చట్టాన్ని తక్షణమే తీసుకురావాలి. అప్పుడే పత్రికారంగానికి అసలైన స్వేచ్ఛ లభిస్తుంది.

చట్టబద్ధ రక్షణల విధ్వంసం
గతంలో అమలులో ఉన్న 1955 మరియు 1958 నాటి 'వర్కింగ్ జర్నలిస్ట్స్ చట్టాల' పత్రికా విలేకరులకు, సిబ్బందికి ఉద్యోగ భద్రతను, చట్టబద్ధమైన పని గంటలను, న్యాయమైన వివాద పరిష్కార యంత్రాంగాన్ని కల్పించాయి. కానీ, నూతన కార్మిక కోడ్‌ల పేరుతో కేంద్ర ప్రభుత్వం ఈ చట్టాలను విలీనం చేసి, రద్దు చేయడం వెనుక జర్నలిస్టుల నోళ్లు నొక్కే పెద్ద కుట్ర ఉందనేది స్పష్టమవుతోంది. ఏకీకృత కార్మిక చట్టాలు వార్తా పరిశ్రమ యొక్క ప్రత్యేక పరిస్థితులకు, పనివేళలకు తగినట్లుగా లేవు. దీనివల్ల ఉద్యోగ భద్రత, చట్టబద్ధమైన హక్కులు పూర్తిగా దెబ్బతిన్నాయి. కాలరాసిన ఈ ప్రత్యేక చట్టబద్ధమైన రక్షణలను ప్రభుత్వం తక్షణమే పునరుద్ధరించాల్సిందే.

రాష్ట్ర ప్రభుత్వాల మాటల మార్జిన్ – హామీల అమలు ఎక్కడ?
మరోవైపు రాష్ట్ర స్థాయిలో జర్నలిస్టులకు ఇచ్చే హామీలు కేవలం ఎన్నికల ప్రణాళికలకే పరిమితమవుతుండటం సిగ్గుచేటు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ముందు జర్నలిస్టుల ఇళ్లు, ఇళ్ల స్థలాల సమస్యలను తీరుస్తామని, సంక్షేమాన్ని చూస్తామని మైకులు పగలగొట్టి వాగ్దానం చేసింది. కానీ నేటికీ ఆ సమస్యలు కాగితాలకే పరిమితమయ్యాయి. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే జర్నలిస్టులందరికీ నగదు రహిత (క్యాష్ లెస్) వైద్య చికిత్సలు అందించేలా పటిష్టమైన హెల్త్ కార్డలు ఇవ్వాలి. ఆరోగ్యం క్షీణించినా, ప్రాణాపాయంలో ఉన్నా ఆస్పత్రుల చుట్టూ అప్పుల కోసం తిరిగే దయనీయ దుస్థితి మారాలి.
?జర్నలిస్టుల సహనాన్ని, సమయమనాన్ని ప్రభుత్వాలు అసమర్థతగా భావిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదు. దేశవ్యాప్తంగా అక్టోబర్ 2న గాంధీ జయంతి వేళ చేపట్టబోయే ఈ నిరసన ఆందోళనలు పాలకుల కళ్ళు తెరిపించాలి. పత్రికారంగాన్ని, జర్నలిస్టుల సంక్షేమాన్ని కాపాడుకోవడం అంటే ప్రజాస్వామ్య పునాదులను కాపాడుకోవడమే. కేంద్ర, రాష్ట్ర పాలకులు ఇప్పటికైనా కంటితుడుపు చర్యలు స్వస్తి చెప్పి, పాత్రికేయుల న్యాయమైన, చట్టబద్ధమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలి!



వెంక గారి భూమయ్య
సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ
9848559863

నిద్రలోనే సమాధైన గ్రామాలు

కిల్లారి భూకంప విషాదానికి మూడు దశాబ్దాలు

కాలం మాన్పని గాయం... కిల్లారి విధ్వంసానికి 33 ఏళ్లు

1993 సెప్టెంబర్ 30... భారతదేశ చరిత్ర పుటల్లో చెరగని కన్నీటి సిరాతో లిఖించబడిన అత్యంత విషాద దినం. మహారాష్ట్రలోని మరాఠ్వాడా ప్రాంతం నివాసాలు ధ్వంసమై, పది లక్షల మందికి పైగా నిలువ నీడలేక నిరాశ్రయులయ్యారు.



ప్రశాంత నిద్రలో జోగుతున్న వేళ, ప్రకృతి ప్రకోపం ఊహించని మారణ హోమాన్ని సృష్టించింది. ఆ రాత్రి వేళ అప్పటివరకు వినాయక నిమజ్జన వేడుకల కోలాహలంతో అలసిపోయిన పల్లెసీమలు గాఢనిద్రలో మునిగిపోయాయి. సరిగ్గా తెల్లవారుజామున 3 గంటల 56 నిమిషాలకు, భూమాత గర్భం నుంచి పెల్లుబికిన మృత్యుఘోష ఆ నిశ్శబ్దాన్ని ఒక్కసారిగా ఛిన్నాభిన్నం చేసింది. రిక్టర్ స్కేలుపై 6.2 నుంచి 6.4 తీవ్రతతో భూమి కంపించిన ఆ కొద్ది సెకన్లలోనే, లాతూర్ జిల్లాలోని కిల్లారి గ్రామాన్ని కేంద్రంగా చేసుకుని వందలాది పల్లెలు శ్మశాన సదృశంగా మారిపోయాయి.

ఆ విపత్తు మిగిల్చిన భీతావహ దృశ్యాలు వర్ణనాతీతం. కిల్లారి సమీపంలో భూ అంతర్భాగంలో కేవలం పది కిలోమీటర్ల కంటే తక్కువ లోతులోనే భూకంప కేంద్రం (ఫోకస్) కేంద్రీకృతమై ఉండటంతో, ఉత్పన్నమైన శక్తి తరంగాలు ఉపరితలంపై అపారమైన వినాశనాన్ని రగిల్చాయి. లాతూర్, ఉస్మానాబాద్ (ప్రస్తుత ధారాశివ్) జిల్లాల్లోని సుమారు 67 గ్రామాలు నేలమట్టమై గుర్తుపట్టలేనంతగా రూపురేఖలు కోల్పోయాయి. అధికారికంగా అంతర్జాతీయ రెడ్‌క్రాస్ నివేదిక 7,582 మంది ప్రాణాలు కోల్పోయినట్లు నమోదు చేసినప్పటికీ, ప్రభుత్వ ప్రచురణలు, స్వతంత్ర పరిశీలనల ప్రకారం దాదాపు 10,000 మందికి పైగా అమాయకులు శిథిలాల కిందే సమాధి అయిపోయారు. సుమారు ముప్పై వేల మందికి పైగా తీవ్ర గాయాలపాలై వికలాంగులుగా మిగలగా, 1,300కు పైగా గ్రామాల్లో లక్షలాది నివాసాలు ధ్వంసమయ్యాయి.

?ఈ విపత్తు ఇంతటి తీవ్ర ప్రాణనష్టాన్ని కలిగించడానికి సాంప్రదాయ నిర్మాణ శైలి మరియు సమయమే ప్రధాన హేతువులయ్యాయి. ఆ ప్రాంతంలో దశాబ్దాలుగా నిర్మించుకున్న ఇళ్ళు నల్లరాయి గోడలతో, బంకమట్టి లేదా సున్నపు గారతో కూర్చబడి, వాటిపై భారీ కలపతో కూడిన దట్టమైన మట్టి పైకప్పులతో ఉండేవి. భూమి కంపించిన మరుక్షణమే ఆ బరువైన రాతిగోడలు నిలువునా బీటలువారి కూలిపోగా, టన్నుల కొద్దీ బరువున్న పైకప్పులు ఒక్కసారిగా నిద్రిస్తున్న మనుషులపై పడ్డాయి. తప్పించుకునే వ్యవధి గానీ, కనీసం కేక వేసే అవకాశం గానీ దక్కకుండానే పసిబిడ్డలు, వృద్ధులు, పడుచు ప్రాణాలు శిథిలాల అడుగున నలిగిపోయాయి. పెంపుడు పశువులు, జీవాలు కొట్టాల్లోనే మట్టిదిబ్బల కింద ఊపిరాడక ప్రాణాలు వదిలాయి. తెల్లవారేసరికి ఆ పల్లెల నిండా మనుషుల ఆర్తనాదాలు, ఆప్తులను పోగొట్టుకున్న వారి గుండెలు పగిలే రోదనలు, నెత్తుటి మరకలు తప్ప మరేమీ మిగల్లేదు.

భారత భూగర్భ శాస్త్ర పరిశోధనల చరిత్రలో కిల్లారి భూకంపం ఒక విప్లవాత్మకమైన మలుపునకు కారణమైంది. అప్పటివరకు స్థిరమైనదని, భూకంప భయాలు లేని సురక్షిత ప్రాంతమని భావించిన దక్కన్ పీఠభూమి (పెనిన్సులార్ ఇండియా) వంటి స్థిర ఫలక అంతర్భాగాల్లో (ఇంట్రా-ప్లేట్) కూడా ఇంతటి ప్రళయకరమైన భూకంపాలు సంభవిస్తాయని శాస్త్రవేత్తలు అంతకుముందు ఊహించలేదు. హిమాలయ పర్వత శ్రేణులకే పరిమితం అనుకున్న భూకంప ముప్పు దక్షిణ భారతానికీ పొంచి ఉందని ఈ దుర్ఘటన దేశానికి కఠిన వాస్తవాన్ని రుచి చూపింది. ఫలితంగా, భారత బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ దేశ భూకంప జోనింగ్ మ్యాప్‌ను సమూలంగా సవరించి, దక్కన్ ప్రాంతాలను సైతం అధిక ముప్పు కలిగిన జోన్లుగా వర్గీకరించాల్సి వచ్చింది.

?ఆ మహమ్మారి విషాదం తర్వాత లాతూర్ పునర్నిర్మాణం అంతర్జాతీయ స్థాయిలో అతి పెద్ద సవాలుగా నిలిచింది. ప్రపంచబ్యాంకు ఆర్థిక సహకారం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యం, లెక్కలేనన్ని స్వచ్ఛంద సంస్థల సేవాభావంతో బాధితులకు తాత్కాలిక పునరావాసం కల్పించి, కాలక్రమేణా భూకంప నిరోధక సాంకేతికతతో కూడిన సరికొత్త గ్రామాలను తీర్చిదిద్దారు. భూకంపాలు ఎప్పుడు వస్తాయో కచ్చితంగా ముందే ఊహించడం ఆధునిక శాస్త్ర విజ్ఞానానికి సైతం అసాధ్యమైనా, విపత్తు నిర్వహణ సన్నద్ధత, నిర్మాణ ప్రమాణాల పటిష్టత, ప్రజల్లో ప్రాథమిక అవగాహన ప్రాణనష్టాన్ని గణనీయంగా నివారిస్తాయన్న సత్యం కిల్లారి పాఠాల ద్వారా రుజువైంది. దశాబ్దాలు గడిచినా, కిల్లారి భూకంప జ్ఞాపకం ప్రకృతి ప్రకోపం ముందు మనిషి నిస్సహాయతను చాటుతూనే, అపార వినాశనం నుంచి మళ్ళీ జీవాన్ని చిగురింపజేసుకున్న మానవ ఆత్మస్థైర్యానికి, జీవన సంకల్పానికి ఒక నిలువెత్తు నిదర్శనంగా చరిత్రలో నిలిచి ఉంటుంది.

రామ కిష్టయ్య సంగన భట్ల సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...9440595494



దూసుకుపోతున్న మహిళా మహారాణులు

వంటింటి నుంచి అంతరిక్షం వరకు... విజయపథంలో మహిళా ప్రస్థానం

మహిళ అంటే ఒక వ్యక్తి కాదు, ఒక కుటుంబానికి ఆత్మ, సమాజానికి పునాది, భవిష్యత్తు తరాలకు మార్గదర్శి. నాడు వంటింటికే పరిమితమైందని భావించిన మహిళ నేడు అంతరిక్షంలోకి అడుగుపెడుతోంది. ఒకప్పుడు ఇంటి గడప దాటడమే కష్టంగా ఉన్న పరిస్థితి, ఆడపిల్లకు చదువా అనే పరిస్థితుల నుంచి, నేడు ఆకాశమే హద్దుగా అంతరిక్షం నుంచి పరిశోధనశాలల వరకు, వ్యవసాయం నుంచి పారిశ్రామిక రంగం వరకు, విద్య నుంచి క్రీడల వరకు ప్రతి రంగంలోనూ తనదైన ముద్ర వేస్తోంది. కుటుంబ బాధ్యతలను భుజాన వేసుకుంటూనే, తన కలలను సాకారం చేసుకుంటూ, సమాజ పురోగతిలో కీలక పాత్ర పోషిస్తోంది. కుటుంబ బాధ్యతలను భుజాన వేసుకుంటూనే తన కలలను సాకారం చేసుకుంటూ, సమాజ పురోగతిలో కీలక పాత్ర పోషిస్తున్నారు.



ఒక బిడ్డకు తొలి పలుకులు నేర్పేది తల్లి. తొలి అడుగులు వేయించేది తల్లి. మంచి,చెడుల మధ్య తేడాను తెలియజేసి, జీవితానికి అవసరమైన విలువలను నేర్పేది కూడా తల్లే. అందుకే మహిళను తొలి గురువుగా అభివర్ణిస్తారు. కుటుంబంలోనే కాదు. సమాజ నిర్మాణంలోనూ మహిళ పాత్ర ఎంతో కీలకమైనది. మహిళ భాగస్వామ్యం లేకుండా కుటుంబం సంపూర్ణం కాదు, మహిళల సమాన భాగస్వామ్యం లేకుండా సమాజ అభివృద్ధి కూడా సంపూర్ణం కాదు. ప్రేమ, సహనం, బాధ్యత, ఆత్మవిశ్వాసం, త్యాగం వంటి లక్షణాలతో కుటుంబాన్ని నడిపించే మహిళకు తనకంటూ ఆశయాలు, ఆలోచనలు, లక్ష్యాలు కూడా ఉంటాయి. వాటిని సాధించేందుకు అవకాశాలు, ప్రోత్సాహం లభిస్తే ఆమె అద్భుతాలు సృష్టించగలదు. విద్యారంగంలో మహిళలు విశేషమైన పురోగతి సాధిస్తున్నారు. ఒకప్పుడు బాలికల విద్యకు ఎన్నో అడ్డంకులు ఉండేవి. నేడు ఉన్నత విద్యను అభ్యసిస్తూ వైద్యులు, ఇంజినీర్లు, శాస్త్రవేత్తలు, పరిశోధకులు, అధ్యాపకులుగా ఎదుగుతున్నారు. విద్య కేవలం ఉద్యోగం కోసం మాత్రమే కాదు, ఆత్మవిశ్వాసం, ఆలోచనా స్పేచ్ఛ, నిర్ణయం తీసుకునే సామర్థ్యాన్ని కూడా అందిస్తుంది. విద్యావంతురాలైన మహిళ తన జీవితాన్నే కాదు, తన కుటుంబం మరియు తదుపరి తరాల భవిష్యత్తును కూడా ప్రభావితం చేయగలదు. క్రీడారంగంలో మహిళలు దేశానికి గర్వకారణంగా నిలుస్తున్నారు. అంతర్జాతీయ వేదికలపై పతకాలు సాధిస్తూ తమ ప్రతిభను ప్రపంచానికి చాటుతున్నారు. కఠినమైన సాధన, క్రమశిక్షణ, పట్టుదలతో విజయాలను అందుకుంటున్నారు. శాస్త్ర, సాంకేతిక రంగాల్లోనూ మహిళల పాత్ర రోజురోజుకూ విస్తరిస్తోంది. ప్రజాప్రతినిధులుగా వార్డు మెంబెర్ స్థాయి నుంచి రాష్ట్రపతి స్థాయి వరకు మహిళలు ప్రజాసేవలో తమదైన ముద్ర వేస్తున్నారు. గ్రామస్థాయిలో ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తూ, పట్టణాలు, నగరాలు, రాష్ట్రాలు, దేశ అభివృద్ధిలో భాగస్వాములవుతున్నారు. ప్రజల అవసరాలను గుర్తించి, సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం పాటుపడుతున్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో మహిళల భాగస్వామ్యం పెరుగుతుండటం సమాజ పురోగతికి దోహదపడుతోంది. సమాజ రక్షణలోనూ మహిళలు కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఎమ్మార్, ఎంఈఓ, జిల్లా కలెక్టర్లు, మెడికల్ ఆఫీసర్లులు ఇలా ఎన్నో రంగాలలో సేవలు అందిస్తున్నారు. హోంగార్డు స్థాయి నుంచి ఇన్‌స్పెక్టర్ జనరల్ (ఐజీ), డి ఐ జి స్థాయి వరకు పోలీసు వ్యవస్థలో వివిధ హోదాల్లో విధులు నిర్వర్తిస్తున్నారు. శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల భద్రత, నేరాల నియంత్రణ వంటి బాధ్యతలను నిర్వహిస్తూ సమాజానికి రక్షణగా నిలుస్తున్నారు. విధి నిర్వహణలో ఎదురయ్యే సవాళ్లను అధిగమిస్తూ, బాధ్యతాయుతంగా తమ సేవలను అందిస్తున్నారు. వైద్యరంగంలో మహిళలు వైద్యులుగా, నర్సులుగా, పరిశోధకులుగా, ఆరోగ్య ఆశాకార్యకర్తలుగా ప్రజల ఆరోగ్య పరిరక్షణకు కృషి చేస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లోనూ, క్లిష్టమైన వైద్య సేవల్లోనూ తమ నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ ఎంతోమందికి ఆరోగ్య భరోసా కల్పిస్తున్నారు. క్రీడారంగంలో కఠోర సాధనతో విజయాలను సాధిస్తూ దేశ కీర్తిని ప్రపంచానికి చాటుతున్నారు. సాంకేతిక రంగంలో నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుడుతూ, పరిశోధనల్లో ముందంజ వేస్తున్నారు. విద్యారంగంలోనూ మహిళలు అద్భుతమైన ప్రగతిని సాధిస్తున్నారు. అంగన్వాడీ టీచర్‌గా చిన్నారులకు తొలి విద్యాబుద్ధులు నేర్పించే స్థాయి నుంచి పాఠశాల ఉపాధ్యాయులుగా, అధ్యాపకులుగా, ప్రొఫెసర్లుగా, విద్యాసంస్థల నిర్వాహకులుగా ఎదుగుతున్నారు. అంతేకాకుండా సొంతంగా విద్యాసంస్థలను, కళాశాలలను, విశ్వవిద్యాలయాలను స్థాపించే స్థాయికి చేరుకున్నారు. విద్యను కేవలం ఒక వృత్తిగా కాకుండా సమాజ మార్పుకు సాధనంగా భావిస్తూ, భావితరాల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు విద్యావ్యాప్తికి కృషి చేస్తూ, ఎంతోమంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో మహిళలు కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఉన్నత పదవులను చేపడుతూ తమ సామర్థ్యాన్ని చాటుతున్నారు. వ్యాపారవేత్తలుగా ఎదుగుతూ సంస్థలను స్థాపించడమే కాకుండా, ఇతరులకు కూడా ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారు. సినిమా, పాత్రికేయం, వార్తా ప్రసారసాధనాలు, కళలు, కళారంగాలు, మోడలింగ్, వ్యవసాయం, పారిశ్రామిక రంగం,రక్షణ సైనిక రంగం, న్యాయరంగం, అంతరిక్ష పరిశోధనలు, సాంకేతిక ఆవిష్కరణలు, వైద్య పరిశోధనలు, ఇలా ప్రతి రంగంలోనూ మహిళల అడుగులు బలంగా వినిపిస్తున్నాయి. ఏ రంగాన్ని పరిశీలించినా మహిళల భాగస్వామ్యం స్పష్టంగా కనిపిస్తుంది. తమ సామర్థ్యాన్ని నిరూపిస్తున్నారు. ఒకప్పుడు కలగా కనిపించిన ఎన్నో లక్ష్యాలను నేడు వాస్తవాలుగా మార్చుతున్నారు. మహిళల విజయగాథలు కేవలం ఉద్యోగాలు, ఉన్నత పదవులు, అవార్డులతో మాత్రమే కొలవలేం. కుటుంబాన్ని నిలబెట్టేందుకు వారు చేసే పోరాటం కూడా అంతే గొప్పది. భర్తను కోల్పోయిన మహిళలు, బాధ్యరహిత్యమైన భర్తలు ఉన్న కుటుంబాలలో ఉండే తల్లులు, ఒంటరి తల్లులు, ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్న మహిళలు తమ పిల్లల భవిష్యత్తు కోసం నిరంతరం శ్రమిస్తున్నారు. కూలిపనులు చేస్తూ, చిన్నచిన్న వ్యాపారాలు నిర్వహిస్తూ, ఇంటి పనులు చేస్తూ కుటుంబాన్ని ముందుకు నడిపిస్తున్నారు. తమకు ఎన్ని కష్టాలు ఎదురైనా పిల్లల చదువు ఆగకూడదని, వారి భవిష్యత్తు బాగుండాలని తపిస్తున్నారు. తమ అవసరాలను తగ్గించుకుని కుటుంబ సభ్యుల అవసరాలను తీర్చే మహిళలు తమ ఆకలిని పక్కనపెట్టి పిల్లల కడుపు నింపే తల్లులు ఎందరో ఉన్నారు. వారి కష్టాలు బయటకు కనిపించకపోవచ్చు. వారి విజయాలకు బహుమతులు లభించకపోవచ్చు. కానీ కుటుంబాన్ని నిలబెట్టే వారి శ్రమకు వెలకట్టలేం. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగుతున్నప్పటికీ, వారి ప్రయాణం పూర్తిగా సులభమైనది కాదు. కుటుంబ బాధ్యతలు, ఆర్థిక ఇబ్బందులు, సామాజిక ఆంక్షలు, వివక్ష, భద్రతకు సంబంధించిన సమస్యలు ఇంకా అనేకమంది మహిళల ఎదుగుదలకు అడ్డంకులుగా ఉన్నాయి. ఉద్యోగం చేసే మహిళలు కార్యాలయ బాధ్యతలతో పాటు ఇంటి బాధ్యతలను కూడా నిర్వహించాల్సిన పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు నాణ్యమైన విద్య, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలు మరిన్ని అందుబాటులోకి రావాల్సిన అవసరం ఉంది. మహిళల శ్రమకు తగిన గుర్తింపు, సమాన అవకాశాలు, నిర్ణయాధికారంలో భాగస్వామ్యం మరింత పెరగాలి. మహిళల ఎదుగుదలకు కుటుంబం, సమాజం, ప్రభుత్వాలు సమష్టిగా కృషి చేయాలి. బాలికల విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలి. విద్యతో పాటు క్రీడారంగాలలో, ఆత్మరక్షణకు తీసుకోవలసిన వాటిలో శిక్షణ ఇవ్వాలి, మహిళలకు నైపుణ్యాభివృద్ధి, ఉపాధి, వ్యాపార అవకాశాలు కల్పించాలి. వారి భద్రతకు తగిన చర్యలు తీసుకోవాలి. వారి ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలి. మహిళలకు అవకాశాలు కల్పించడం అంటే ఒక వ్యక్తిని మాత్రమే అభివృద్ధి చేయడం కాదు, ఒక కుటుంబాన్ని, ఒక తరాన్ని, చివరికి మొత్తం సమాజాన్ని ముందుకు నడిపించడం. విద్యావంతురాలైన మహిళ తన పిల్లలకు మంచి భవిష్యత్తును అందించగలదు. ఆర్థికంగా స్వతంత్రంగా ఉన్న మహిళ కుటుంబ నిర్ణయాల్లో భాగస్వామ్యం కావచ్చు. ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగే మహిళ మరికొందరికి స్ఫూర్తిగా నిలవగలదు. ఇంటి పనులు చేసే మహిళ అయినా, ఉద్యోగం చేసే మహిళ అయినా, వ్యవసాయ కూలీ అయినా, వ్యాపారవేత్త అయినా, ఉన్నత పదవిలో ఉన్న మహిళ అయినా ఎవ్వరైనా ఉండని ప్రతి ఒక్కరికీ గౌరవం, సమాన అవకాశాలు లభించాలి. మహిళ అంటే సహనానికి ప్రతిరూపం మాత్రమే కాదు, సాధనకు చిరునామా కూడా. త్యాగానికి ప్రతీక మాత్రమే కాదు, విజయాలకు మార్గదర్శి. మహిళ ఎదిగితే కుటుంబం ఎదుగుతుంది. కుటుంబం ఎదిగితే సమాజం ఎదుగుతుంది. సమాజం ఎదిగితే దేశం అభివృద్ధి చెందుతుంది. మహిళా మహారాణుల విజయ ప్రస్థానం నిరంతరం కొనసాగాలి.

వై. సంజీవ కుమార్,
ఫౌండర్ & ప్రెసిడెంట్,
స్మై ఫౌండేషన్ & స్మై ఫౌండేషన్ ట్రస్ట్,
93936135555 / 9493613555



కాంగ్రెస్ నాయకుడి కుటుంబానికి పరామర్శ



- మృతురాలి కుటుంబ సభ్యులకు పరామర్శ, ప్రగాఢ సానుభూతి

కరీంనగర్, సెప్టెంబర్ 29(సింగిడి): నగరంలోని 33వ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ నాయకుడు ఇక్రమ్ సికిందర్ మాతృమూర్తి ఇటీవల మృతి చెందగా, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావు మంగళవారం ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. మృతికి సంబంధించిన వివరాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్న రాజేందర్‌రావు, వారికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న, మాజీ కార్పొరేటర్ అర్ష మల్లేశం, కాంగ్రెస్ నాయకులు వేల్పుల వెంకటేష్, అనంతుల రమేష్, మూల కృష్ణారెడ్డి, కొలిపాక కనకరాజు, తిప్పారపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎస్సీ సెల్ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



మానకొండూర్, సెప్టెంబర్29(సింగిడి): టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ శాసనసభ్యులు డా. కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు మానకొండూర్ మండలంలోని పచ్చునూర్ గ్రామంలో నూతన ఎస్సీ సెల్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కనకం అశోక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికల కార్యక్రమంలో దేవంపల్లి పాక్స్ చైర్మన్ రోంటాల లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు బాలగొని మల్లయ్య, కిసాన్ సెల్ అధ్యక్షులు కసిరెడ్డి సంపత్ రెడ్డి సమక్షంలో నూతన కమిటీ బాధ్యులను ప్రకటించారు. అధ్యక్షులు ఎల్కపెల్లి వీరయ్య,ఉపాధ్యక్షులు కనకం విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి కవ్వంపల్లి గోపి, సహాయ కార్యదర్శి నాయని సాగర్,కోశాధికారి నెలవేణి దేవేందర్,కార్యవర్గ సభ్యులు,ఎల్లపెల్లి రాజయ్య,సోమిడి మల్లయ్య,గొర్రె కనుకయ్య, పుల్లూరి అశోక్,ఎల్లపెల్లి వెంకటేష్,కనకం రాజు, ఎల్లపెల్లి మధుకర్,కందుకూరి రాజేందర్,ఎల్లపెల్లి శ్రీకాంత్,దాసారపు సురేష్,ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణకు, మండల పార్టీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో పార్టీ బలోపేతానికి, దళిత వర్గాల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని వారు పేర్కొన్నారు.

ఆర్టిఐ ఆవిర్భావ దినోత్సవ పోస్టర్ ఆవిష్కరించిన ప్రణవ్‌బాబు



జమ్మికుంట సెప్టెంబర్ 29 (సింగిడి): సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఆధ్వర్యంలో అక్టోబర్ 7 న హైదరాబాదులోని రవీంద్రభారతిలో నిర్వహించనున్న ఆర్టిఐ ఆవిర్భావ దినోత్సవ అవగాహన సదస్సుకు సంబంధించిన పోస్టర్ను హుజురాబాద్ నియోజకవర్గం ఇన్చార్జి ప్రణవ్ బాబు మంగళవారం ఆవిష్కరించారు. సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్. రాష్ట్ర అధ్యక్షురాలు సుర ప్రవంతి ఆదేశాల మేరకు ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. కరీంనగర్ జిల్లా కన్వీనర్ బండ నరేందర్. జిల్లా కార్యనిర్వాక అధ్యక్షుడు దాట్ల శ్రీనివాస్. నియోజకవర్గ అధ్యక్షుడు తిరగమల్ల నాగార్జున ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్టోబర్ 7న హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగే ఆవిర్భావ దినోత్సవ అవగాహన సదస్సు సమాచార హక్కు చట్టం ప్రాధాన్యత ప్రజలకు అందుబాటులో ఉన్న హక్కు ఆర్టిఐ చట్టం ద్వారా సమాచారాన్ని పొందే విధానంపై అవగాహన కల్పించినట్టు నిర్వాహకులు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గం అధ్యక్షుడు తిరగమళ్ళ నాగార్జున. రాజపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు శనిగరపు రవి. గొడిశాల గ్రామ శాఖ అధ్యక్షులు రాజ్ కుమార్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పబ్లిక్ పాఠశాలల ఏర్పాటుపై టీఆర్ఎస్ఎంఏ అభ్యంతరం

ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని డిమాండ్, లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడతామని హెచ్చరిక

టీఆర్ఎస్ఎంఏ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు యాదగిరి శేఖర్‌రావు



కరీంనగర్, సెప్టెంబర్ 29 (సింగిడి): రాష్ట్రంలో 93 తెలంగాణ పబ్లిక్ పాఠశాలల ఏర్పాటుకు ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను తక్షణమే ఉపసంహరించుకోవాలని తెలంగాణ గుర్తింపు పొందిన పాఠశాలల యాజమాన్యాల సంఘం (టీఆర్ఎస్ఎంఏ) డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు యాదగిరి శేఖర్‌రావు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వ ఉత్తర్వుల్లో చిన్న ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుంచి విద్యార్థులను ఆకర్షించాలనే అంశాన్ని పేర్కొనడం ప్రైవేట్ విద్యా సంస్థలపై ప్రతికూల ప్రభావం చూపుతుందని సంఘం అభిప్రాయపడింది. తక్కువ విద్యార్థుల నమోదు పేరుతో చిన్న ప్రభుత్వ పాఠశాలలను మూసివేయకుండా, వాటిలో మౌలిక వసతులు, ఉపాధ్యాయుల సంఖ్యను పెంచాలని కోరింది. ప్రైవేట్ పాఠశాలలు లక్షలాది మంది విద్యార్థులకు విద్య అందించడంతో పాటు వేలాది మందికి ఉపాధి కల్పిస్తున్నాయని పేర్కొంది. నాణ్యమైన విద్య కోసం కొత్తగా 93 పాఠశాలలను ఏర్పాటు చేయడం కంటే రాష్ట్రంలోని 26 వేలకు పైగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని సూచించింది. ఈ నెల 27న జారీ చేసిన సంబంధిత ఉత్తర్వులను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని టీఆర్ఎస్ఎంఏ డిమాండ్ చేసింది. నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే రాష్ట్రంలోని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలను ఏకం చేసి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని యాదగిరి శేఖర్‌రావు హెచ్చరించారు.

మైనారిటీల అభివృద్ధికి సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

- అక్టోబర్ 1 నుండి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం
- రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగొద్దు
- అధికారులకు ఆదేశాలు జారీ చేసిన ప్రణవ్



జమ్మికుంట, సెప్టెంబర్ 29 (సింగిడి): హుజురాబాద్ నియోజకవర్గంలో మైనారిటీల అభివృద్ధికి కృషి చేస్తున్నామని ఏళ్ళుగా ఎదురుచూస్తున్న పనులకు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మోక్షం కలిగిస్తున్నామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని 13వ వార్డులో గల శాధిఖాన అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్నివర్గాలకు సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందిస్తున్నామని మైనారిటీల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ ముందుటుందని,ప్రత్యేక నిధుల ద్వారా శాధిఖాన ప్రహరీ కోసం 17 లక్షలు కేటాయించడం జరిగిందని తెలిపారు.రానున్న రోజుల్లో మరిన్ని నిధులు కేటాయించి అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా నిధులు కేటాయించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి,ఇంచార్జ్ ప్రణవ్ బాబుకు మైనారిటీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని కౌన్సిలర్లు,మైనారిటీ నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రభుత్వం రైతుల విషయంలో చిత్తశుద్ధితో ఉందని,వానాకాలం సంబంధించి పంట కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నామని రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.కొనుగోలు కేంద్రాల వద్ద సరిపడా గన్ని సంచులను,టార్పాలిన్ కవర్లను అందుబాటులో ఉంచుకోవాలని కోరారు.రైతులు దళారులను నమ్మకుండా కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవాలని,ప్రభుత్వం రైతు పండించిన చివరిగింజ వరకు కొనుగోలు చేస్తామని తెలిపారు.

సీఎం సహాయనిధితో పేదల జీవితాల్లో వెలుగులు

ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు అందించాలి

హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



జమ్మికుంట, సెప్టెంబర్ 29 (సింగిడి) : ముఖ్యమంత్రి సహాయనిధి పేదల జీవితాల్లో వెలుగులు నింపుతుందని నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు అందించాలని హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని వివిధ గ్రామాలలో సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి స్వయంగా అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి సహాయనిధి ఏర్పాటు చేయడం జరిగిందని ఇలాంటి పథకాల ద్వారా పేదలకు లబ్ధి చేకూరుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వం ప్రైవేట్ ఆస్పత్రులను ప్రోత్సహించకుండా ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు కల్పించి నాణ్యమైన వైద్యాన్ని పేదలకు అందించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. పేదలకు కష్టం వస్తే అండగా ఉంటానని సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగళి రమేష్ జమ్మికుంట మండలం మాజీ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ రఫీ తనుగుల మాజీ సర్పంచ్ చిలుముల రామస్వామి గండ్రపల్లి సర్పంచ్ తోట కవిత లక్ష్మణ్ తో పాటు బీఆర్ఎస్ నాయకులు బత్తుల పాండు తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

అన్నదాతకు ఘనంగా సత్కారం

సురక్ష ఆసుపత్రి డాక్టర్ తిరుపతి సేవలు అభినందనీయం

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి రమేష్



జమ్మికుంట, సెప్టెంబర్ 29 (సింగిడి): జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో పట్టణానికి చెందిన సురక్ష మల్టీ స్పెషాలిటీ యాజమాన్యం డాక్టర్ కే. తిరుపతిని ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బి. రమేష్ తో పాటు అధ్యాపకులు, విద్యార్థులు శాలువా, పుష్పగుచ్ఛంతో ఘనంగా సత్కరించారు. కళాశాలలో విద్యార్థులకు ఉచిత మధ్యాహ్న భోజనం నిర్వహించేందుకు ఆసుపత్రి యాజమాన్యం ముందుకు వచ్చారు. గత మూడు సంవత్సరాలుగా కళాశాలలో మధ్యాహ్న భోజనం నిర్వహిస్తున్న క్రమంలో భాగంగా ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నుంచి సురక్ష మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో మధ్యాహ్నభోజనం నిర్వహిస్తున్నారు. దీంతో ఆసుపత్రి యాజమాన్యం డాక్టర్ కే తిరుపతిని ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొపెసర్ బి. రమేష్, డాక్టర్ తిరుపతిలు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు పోషకాహారం అందించడం ద్వారా వారి ఆరోగ్యం, విద్యాభ్యాసానికి తోడ్పాటు లభిస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థుల అవసరాలను గుర్తించి దాతలు ముందుకు వచ్చి సహకరించడం సమాజానికి ఆదర్శప్రాయమని తెలిపారు. మధ్యాహ్నభోజన పథకం ద్వారా విద్యార్థులకు సమయానికి నాణ్యమైన భోజనం అందడంతో విద్యార్థులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. భోజన సదుపాయం వల్ల విద్యార్థులు తరగతులకు క్రమం తప్పకుండా హాజరై, ఏకాగ్రతతో చదువుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. దాతల సహకారం విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు, సమాజం పట్ల బాధ్యతాభావాన్ని కూడా పెంచుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. ఎస్. ఓదెలు కుమార్, అకడమిక్ కో-ఆర్డినేటర్ డా. కే. రాజేంద్రం, డా.కే. గణేష్, డా. శామల, డా. మాధవి, కిరణ్ కుమార్, ఉమాకిరణ్, డా. సి. రాజకుమార్, డా. రవి, ఎల్.రవీందర్, శ్రీనివాస్ రెడ్డి, మమత,డా. సుష్మ, డా. రవిప్రకాష్ రావు, డా. శ్రీనివాస్, ప్రశాంత్, రమేష్,సాయికుమార్, అరుణ్ రాజ్, అ-నూష,డా. స్వప్న, దీన, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

హిందువుల మనోభావాలను దెబ్బ తీస్తే సహించేది లేదు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు అర్థరహితం

బిజెపి పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు

బిజెపి ఆధ్వర్యంలో సీఎం దిష్టిబొమ్మ దహనం



జమ్మికుంట, సెప్టెంబర్ 29 (సింగిడి): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం డిల్లీలో మీడియాతో మాట్లాడుతూ హిందు దేవుళ్ళను కించపరిచే విధంగా రాముడు పైసలు ఉన్నవారికి దేవుడని, శివుడు పేదల దేవుడని హిందువుల మనోభావాలు దెబ్బతినే విధంగా మాట్లాడటం, ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టేందుకు కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ఉత్తర భారతదేశం, దక్షిణ భారతదేశం అంటూ వ్యాఖ్యానించడన్ని నిరసిస్తూ బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో జమ్మికుంట గాంధీ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసన తెలిపారు. పోలీసులు భారీగా మోహరించి దిష్టిబొమ్మ దగ్ధాన్ని అడ్డుకునేందుకు ప్రయత్నించగా పోలీసులకు, బిజెపి నాయకులకు స్వల్ప తోపులాట జరిగింది, ఈసందర్భంగా పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, ఓబిసి మోర్చ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్, కౌన్సిలర్ శీలం శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు జీడి మల్లేష్ లు మాట్లాడుతూ కేవలం ఓ వర్గం ఓట్ల కోసం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం డిల్లీలో హిందువుల మనోభావాలను కించపరుస్తూ శ్రీరాముడు, శివుడు దేవుళ్ళను హేళన చేస్తూ మాట్లాడడం దిక్కుమాలిన చర్య అని మండిపడ్డారు. సీఎం వ్యాఖ్యలను నిరసిస్తూ ఆయన దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఉత్తర భారతదేశం, దక్షిణ భారతదేశం అంటూ ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడటం దేశ ప్రజలు గమనిస్తున్నారని ఇప్పటికైనా ముఖ్యమంత్రి హిందువులకు వెంటనే క్షమాపణ చెప్పాలని ఆయన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనట్లయితే రాష్ట్ర వ్యాప్తంగా రేవంత్ రెడ్డిని అడ్డుకుంటామని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడం చాతకాక డైవర్ట్ రాజకీయాలు చేసి జనం దృష్టి మళ్ళించడానికి ఇలాంటి చిల్లర రాజకీయాలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఈకార్యక్రమంలో జమ్మికుంట మండల అధ్యక్షులు దొంతరవేన రమేష్ యాదవ్, పట్టణ ప్రధానకార్యదర్శి కైలాసకొటి గణేష్, పూల్లూరి ఈశ్వర్, బచ్చు శివన్న, పల్లపు రవి, కిసాన్ మోర్చ అధ్యక్షుడు ఆకుల పోచయ్య, యువ మోర్చ అధ్యక్షుడు తుర్పాటి శంకర్, మైనారిటీ అధ్యక్షులు నసీరుద్దీన్, ఉడుగుల మహేందర్, బోనగిరి ప్రణీత్, మేడిపల్లి మహేష్, పంజాల అనిల్, అప్పాల రవిందర్, బద్రి యాదవ్, వెంకట్రాజం, పనికారి రమేష్, సిరియాల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆత్మరక్షణపై అవగాహన

- పారమిత వరల్డ్ స్కూల్‌లో కరాటే పరీక్షలు
- 40 మంది విద్యార్థుల ప్రతిభ



కరీంనగర్, సెప్టెంబర్ 29(సింగిడి) : అల్గునూర్‌లోని పారమిత వరల్డ్ స్కూల్‌లో ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు ఆత్మరక్షణపై అవగాహన కార్యక్రమం, కరాటే పరీక్షలు నిర్వహించారు. చీఫ్ ఎగ్జామినర్ కె. వసంత్‌కుమార్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో సుమారు 40 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు కరాటేలోని కటా, పోరాట విన్యాసాలు, ఆత్మరక్షణ పద్ధతులను ప్రదర్శించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులు వివిధ స్థాయిల బెల్ట్‌లను సాధించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న పాఠశాల ప్రిన్సిపాల్ ఎం. శ్రీకర్ మాట్లాడుతూ, చదువుతో పాటు విద్యార్థులకు ఆత్మరక్షణ నైపుణ్యాలు అవసరమన్నారు. కరాటే సాధనతో శారీరక దారుఢ్యంతో పాటు ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, ఏకాగ్రత, ధైర్యం పెంపొందుతాయని తెలిపారు. ఆపద సమయాల్లో తమను తాము రక్షించుకునే సామర్థ్యాన్ని ప్రతి విద్యార్థి అలవర్చుకోవాలని సూచించారు. బెల్ట్‌లు సాధించిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు ప్రసూన, వి. యూ. ఎం. ప్రసాద్, కరాటే శిక్షకులు మొయినుద్దీన్, రాజశేఖర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పోశవ్వ.... బాగున్నావా

కౌశిక్ రెడ్డి ఆత్మీయ పలకరింపు

వృద్ధురాలి ఆరోగ్యంపై ఆరా తీసిన ఎమ్మెల్యే



జమ్మికుంట, సెప్టెంబర్ 29 (సింగిడి) : ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి రోడ్డు పక్కన కూర్చున్న నీర్ల పోశవ్వను పరామర్శించారు. సరదాగా ఆమెతో ముచ్చటిస్తూ ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. నేనెవరో తెలుసా అని అడగగానే నువ్వు కౌశిక్ రెడ్డివి కదా బిడ్డ నాకు తెలవదా అని ఆ వృద్ధురాలు ఆప్యాయంగా ఎమ్మెల్యేతో సంభాషించారు. అనంతరం ఎమ్మెల్యే సైతం ఆమెతో కాసేపు సరదాగా గడిపారు. అనంతరం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కే డి సి సి బ్యాంక్ వైస్ చైర్మన్ పింగళి రమేష్ తో కలిసి గ్రామంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందించారు. కౌశిక్ రెడ్డి సరదాగా మాట్లాడడంతో పోచవ్వ సంతోషం వ్యక్తం చేసింది. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

ప్రధాన రహదారిపై వడ్లకుప్పలు

తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి





మానకొండూర్, సెప్టెంబర్29(సింగిడి): మానకొండూర్ మండల పరిధిలోని లలితపూర్ గ్రామంలో ప్రధాన రహదారిపై వరి ధాన్యాన్ని ఆరబోయడం వల్ల వాహనదారులు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ రహదారి గుండా నిత్యం భారీ లారీలు, ఇతర వాహనాలు విపరీతంగా రాకపోకలు సాగిస్తుంటాయి. రోడ్డుపై ధాన్యం కుప్పలు వేయడం వల్ల దారి ఇరుకుగా మారి వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. ముఖ్యంగా రాత్రి సమయాల్లో ఈ వడ్ల కుప్పలు సరిగ్గా కనిపించకపోవడంతో వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలకు గురవుతున్నాయని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఇటువంటి వడ్ల కుప్పల కారణంగా జరిగిన రోడ్డు ప్రమాదాల్లో పలువురు ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు కూడా ఉన్నాయని స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏ క్షణంలో ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని భయపడుతున్న ప్రయాణికులు,తక్షణమే స్పందించి రహదారిపై ఉన్న వడ్ల కుప్పలను తొలగించి తగిన రక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను డిమాండ్ చేస్తున్నారు.

మున్సిపల్ సిబ్బంది సంపూర్ణ ఆరోగ్యమే మా లక్ష్యం



- మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్
- హెల్త్‌వర్కర్ల వైద్య పరీక్ష కేంద్రం పరిశీలన

జమ్మికుంట, సెప్టెంబర్ 29 (సింగిడి): జమ్మికుంట పట్టణ ప్రజల సంక్షేమం కోసం ప్రతిరోజు ఉదయమే తమ ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్న మున్సిపల్ కార్మికుల సేవలు అభినందనీయమని మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ అన్నారు. మంగళవారం పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ సిబ్బందికి ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యాన్ని రక్షిస్తున్న మున్సిపల్ సిబ్బంది ఆరోగ్యం కూడా మాకు ముఖ్యమని మున్సిపల్ కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే పట్టణ ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని ఆయన తెలిపారు. పట్టణ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడంతోపాటు తమ ఆరోగ్యాన్ని కూడా వారు కాపాడుకోవాలని కార్మికుల సంక్షేమం కోసం ఏర్పాటుచేసిన హెల్త్ క్యాంపులో ప్రతి ఒక్కరు పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. విధి నిర్వహణలో ప్రతి ఒక్కరు సురక్షితంగా ఉండాలని మాస్కులు గ్లౌస్ లు ధరించి విధులు నిర్వహించాలని వారికి తెలిపారు. మీరు ఆరోగ్యంగా ఉన్నప్పుడే మీ కుటుంబ మార్గంగా ఉంటుందని ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి సానిటరీ ఇన్స్పెక్టర్ ఇల్లందుల రమేష్ వావిలాల పిహెచ్సి డాక్టర్ ములుగు చందన తో పాటు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

మధ్యవర్తిత్వంతో వివాదాలకు సత్వర పరిష్కారం

పరస్పర అంగీకారంతో సమస్యల పరిష్కారం

డీఎల్ఎస్ఏ కార్యదర్శి యశ్వంత్ సింగ్



కరీంనగర్, సెప్టెంబర్ 29(సింగిడి): సుదీర్ఘ న్యాయ ప్రక్రియకు వెళ్లకుండా వివాదాలను పరస్పర అంగీకారంతో, స్నేహపూర్వక వాతావరణంలో పరిష్కరించుకునేందుకు మధ్యవర్తిత్వం సమర్థవంతమైన మార్గమని జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి యశ్వంత్ సింగ్ తెలిపారు.జిల్లా కోర్టులోని న్యాయ సేవా సదన్‌లో ప్యానెల్ న్యాయవాదులు, న్యాయ సహాయక స్వచ్ఛంద కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ హైకోర్టు ఆధ్వర్యంలోని తెలంగాణ మధ్యవర్తిత్వం, మధ్యస్థత కేంద్రం నిర్వహిస్తున్న 'దేశానికి మధ్యవర్తిత్వం--3.0' కార్యక్రమం అక్టోబర్ 1 నుంచి డిసెంబర్ 31 వరకు కొనసాగుతుందని తెలిపారు. ప్రజల్లో మధ్యవర్తిత్వంపై అవగాహన పెంచడమే కార్యక్రమం లక్ష్యమన్నారు.మధ్యవర్తిత్వం ద్వారా వివాదాలకు త్వరిత పరిష్కారం లభించడంతో పాటు ఖర్చు తగ్గడం, పరస్పర సంబంధాలు కాపాడుకోవడం, న్యాయస్థానాలపై కేసుల భారం తగ్గడం వంటి ప్రయోజనాలు ఉన్నాయని పేర్కొన్నారు. కుటుంబ, ఆస్తి, వాణిజ్య తదితర వివాదాలను చట్టపరమైన పరిధిలో మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవచ్చన్నారు. కరీంనగర్ జిల్లా ప్రజలు న్యాయ సేవా సంస్థ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకునేలా ప్యానెల్ న్యాయవాదులు, న్యాయ సహాయక స్వచ్ఛంద కార్యకర్తలు అవగాహన కల్పించాలని యశ్వంత్ సింగ్ సూచించారు. అనంతరం కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. సమావేశంలో పలువురు ప్యానెల్ న్యాయవాదులు, న్యాయ సహాయక స్వచ్ఛంద కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రీ ప్రైమరీ టీచర్స్‌కు శిక్షణ



జమ్మికుంట సెప్టెంబర్ 29 (సింగిడి): స్థానిక బాలుర ఉన్నత పాఠశాల లో హుజురాబాద్ డివిజన్ పరిధిలోని హుజురాబాద్, జమ్మికుంట వీణవంక ఇల్లందకుంట, సైదాపూర్ మండలాలలో పనిచేస్తున్న ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్స్ కు కాంప్లెక్స్ శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఒకరోజు శిక్షణ సమావేశం మంగళవారం నిర్వహించినట్టు మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. ప్రీ ప్రైమరీ తరగతుల నిర్వహణ, లెర్నింగ్ కార్నర్స్, స్టోరీ కార్డ్, క్యూఆర్ కోడ్ వినియోగము,పిల్లల అభ్యసన ప్రమాణాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. జిల్లా నుండి పంపిణీ చేసిన వర్క్ బుక్స్ ను ఉపయోగించి విద్యార్థులకు అర్థమయ్యేలా ఓపికగా వివరించాలని వెల్లడించారు. కార్యక్రమాన్ని ఎస్సి ఈఆర్టీ సూచనల మేరకు షెడ్యూల్ ప్రకారం.. శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా రిసోర్స్ పర్సన్స్ శ్రీలత రావు, ఇల్లందుల శ్రీనివాస్ చేపట్టారు.కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు నమిండ్ల తిరుపతమ్మ, ఐదు మండలాల ఇన్స్ట్రక్టర్స్ 29 మంది సీఆర్పీలు రాజిరెడ్డి, రవిబాబు పాల్గొన్నారు.

సీఎం వ్యాఖ్యలపై బీజేపీ నిరసన

హిందూ దేవుళ్లపై వ్యాఖ్యలను ఉపసంహరించుకుని క్షమాపణ చెప్పాలని డిమాండ్



కరీంనగర్, సెప్టెంబర్29(సింగిడి): హిందూ దేవుళ్లపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ, బీజేపీ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లావ్యాప్తంగా ఆందోళనలు నిర్వహించారు. మండల కేంద్రాల్లో ముఖ్యమంత్రి దిష్టిబొమ్మలను దహనం చేయగా, కరీంనగర్ నగరంలోని కోర్టు చౌరస్తాలో బీజేపీ శ్రేణులు నిరసన చేపట్టాయి. ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకుడు గుజ్జ శ్రీనివాసరావు మాట్లాడుతూ, సీఎం వ్యాఖ్యలు హిందూ దేవుళ్ల మధ్య విభేదాలు సృష్టించేలా ఉన్నాయని ఆరోపించారు. పేద, ధనిక దేవుళ్లంటూ విభజించడం సరికాదని, శైవ, వైష్ణవ సంప్రదాయాల మధ్య భేదాలు చూపడం ద్వారా హిందూ సమాజాన్ని విభజించే ప్రయత్నం చేయవద్దని అన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం దేవుళ్ల పేర్లను ప్రస్తావించడం తగదని విమర్శించారు. హిందూ దేవుళ్లపై చేసిన వ్యాఖ్యలను ముఖ్యమంత్రి వెంటనే ఉపసంహరించుకుని, హిందూ సమాజానికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఇనుగొండ నాగేశ్వర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు గుర్రాల వెంకట్‌రెడ్డి, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బత్తుల లక్ష్మీనారాయణ, యువమోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరెడ్ల ప్రవీణ్‌రెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సంగ నరేష్, పలువురు పార్టీ నాయకులు, కార్పొరేటర్లు, మండల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఏజెన్సీ వ్యవస్థ రద్దు చేయాలి

- కార్మికులకు నేరుగా ప్రభుత్వమే వేతనాలు చెల్లించాలి
- వైద్య విద్య సంచాలకులకు హాస్పిటల్ వర్కర్స్ యూనియన్ వినతి
- హాస్పిటల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు బండారి శేఖర్



కరీంనగర్, సెప్టెంబర్ 29(సింగిడి): ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న కార్మికుల కోసం కాంట్రాక్ట్ ఏజెన్సీ వ్యవస్థను రద్దు చేసి, ప్రభుత్వమే నేరుగా వేతనాలు చెల్లించాలని హాస్పిటల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు యూనియన్ గౌరవ అధ్యక్షుడు బండారి శేఖర్ ఆధ్వర్యంలో ప్రతినిధులు వైద్య విద్య సంచాలకురాలు డాక్టర్ వాణిని కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా బండారి శేఖర్ మాట్లాడుతూ, ఏజెన్సీలు కార్మికులతో అధిక పని చేయిస్తూ తక్కువ వేతనాలు చెల్లిస్తున్నాయని ఆరోపించారు. వేతనాల చెల్లింపులో జాప్యం చేయడంతో పాటు కార్మికుల వేతనాల నుంచే పీఎఫ్, ఈఎస్ఐ మొత్తాలను మినహాయిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో కార్మికుల కోసం ప్రత్యేక సంస్థ ఏర్పాటు చేసి, ప్రభుత్వమే నేరుగా వేతనాలు చెల్లించాలని కోరారు. డాక్టర్ వాణి స్పందిస్తూ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఏజెన్సీ వ్యవస్థలను రద్దు చేసే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోందని, త్వరలో నిర్ణయం వెలువడే అవకాశం ఉందని తెలిపినట్లు యూనియన్ ప్రతినిధులు వెల్లడించారు. కరీంనగర్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వీరారెడ్డితో మాట్లాడి, కార్మికులకు ప్రతి నెల మొదటి తేదీన వేతనాలు చెల్లించాలని, నిబంధనలు పాటించని ఏజెన్సీపై చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలిపారు. కార్మికులకు కనీసం రూ.26 వేల వేతనం చెల్లించాలని, ప్రస్తుతం అమలులో ఉన్న ఒక్కో పడకకు రూ.7,500 చొప్పున నిధులు కేటాయించే విధానాన్ని రద్దు చేయాలని యూనియన్ కోరింది. పారిశుద్ధ్య కార్మికులు, రోగుల సంరక్షణ సిబ్బంది, భద్రతా సిబ్బంది, పర్యవేక్షకులకు సమాన పనికి సమాన వేతనం సూత్రం ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేసింది. అలాగే ప్రతి నెల మొదటి తేదీన కార్మికుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా వేతనాలు జమ చేయాలని, పీఎఫ్, ఈఎస్ఐతో పాటు పూర్తి స్థాయి ఆరోగ్య కార్డులు కల్పించాలని కోరింది. వినతిపత్రం సమర్పించిన వారిలో యూనియన్ అధ్యక్షుడు పి. అరుణ్, ప్రతినిధులు రాజు, సంపత్, నర్సింగం, మల్లేష్ పాల్గొన్నారు.

సీఎం పర్యటనను విజయవంతం చేయాలి

పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే కవ్వంపల్లి పిలుపు



మానకొండూర్, సెప్టెంబర్29(సింగిడి): సిరిసిల్లలో బుధవారం జరగనున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేసేందుకు మానకొండూర్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీగా తరలిరావాలని టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. మంగళవారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్‌లో నియోజకవర్గంలోని మండల పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం సభకు తరలివెళ్లే ఏర్పాట్లపై నాయకులకు దిశానిర్దేశం చేశారు.సిరిసిల్లలో నిర్వహించనున్న సీఎం బహిరంగ సభకు రాష్ట్రవ్యాప్తంగా ప్రాధాన్యత ఉందని ఎమ్మెల్యే కవ్వంపల్లి తెలిపారు. సభను విజయవంతం చేసేందుకు మానకొండూర్ నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు తరలివెళ్లాలని కోరారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు, గ్రామ సర్పంచులు, మహిళా సంఘాల సభ్యులను సభకు తీసుకెళ్లేలా మండలాల వారీగా సమన్వయం చేసుకోవాలని సూచించారు. సభకు తరలివెళ్లేందుకు అవసరమైన బస్సులు, ఇతర వాహనాలను ముందుగానే ఏర్పాటు చేసుకోవాలని, ప్రయాణికులకు మంచినీరు, భోజన వసతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని నాయకులకు సూచించారు. ప్రతి గ్రామం నుంచి పార్టీ కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా నాయకులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే కోరారు.సమావేశంలో పీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్‌గౌడ్, తిమ్మాపూర్, శంకరపట్నం, గన్నేరువరం, బెజ్జంకి, ఇల్లంతకుంట మండలాల పార్టీ అధ్యక్షులు బండారి రమేశ్, బండారి తిరుపతి, బొద్దు సునిల్, నాంపల్లి శ్రీనివాస్, కోమటిరెడ్డి భాస్కర్‌రెడ్డి, ప్యాక్స్ చైర్మన్లు గోపు మల్లారెడ్డి, ఒగ్గు దామోదర్, ఊట్కూరి వెంకటరమణారెడ్డి, ఇల్లంతకుంట మండల సర్పంచుల ఫోరం చైర్మన్ మామిడి రాజు , కేడీసీసీ డైరెక్టర్ అలువాల కోటి, అలాగే పార్టీ నాయకులు మామిడి అనిల్‌కుమార్, పోలు రాము, రమేశ్, ఐరెడ్డి మహేందర్‌రెడ్డి, మాతంగి అనిల్, సీహెచ్ శ్రీధర్‌రెడ్డి, మర్రి ఓదెలు యాదవ్,రామిడి తిరుమల్ రెడ్డి,రేవెల్లి రాజలింగం, మాతంగి సహదేవ్, చిరంజీవి, కనకం కుమార్, గుడాల మహేందర్, ముక్కెర సతీష్‌కుమార్ , మాజీ జడ్పీటీసీ జువ్వాడి మన్మోహన్ రావు, పార్టీ నాయకులు నక్క మహేందర్, రాపోలు నవీన్, తో పాటు వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, సర్పంచులు, ప్యాక్స్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష్యం





- కాలుష్యాన్ని వెదజల్లే పరిశ్రమలపై చర్యలు చేపట్టాలి
- పీసీబీ అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 29 (సింగిడి): సీఎంసీ నిజాంపేట్ సర్కిల్ బాచుపల్లి లోని కావ్య రెవెన్యూ కాలనీ, తన్వి హిల్స్ కాలనీలలో గత కొద్ది రోజులుగా సమయపాలన లేకుండా విచ్చలవిడిగా పరిశ్రమల నుండి వెలువడే దుర్గంధంతో తాము తీవ్రంగా ఇబ్బంది పడుతున్నామని ఆయా కాలనీల వాసులు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ గారి దృష్టికి తీసుకువచ్చారు. మంగళవారం బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ఆయా కాలనీలలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులతో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా గత ఎనిమిది నెలలుగా సమీప పరిశ్రమల నుంచి వెలువడుతున్న వాయు కాలుష్యంతో తీవ్ర అవస్థలు పడుతున్నామని, ఈ విషయాన్ని అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లిన పట్టించుకోవడంలేదని స్థానికులు ఎమ్మెల్యే కు వివరించారు.అనంతరం బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యమే తనకు ప్రధాన ప్రాధాన్యతనని, ప్రజలకు హాని చేసే ఎటువంటి పరిశ్రమలనైనా విడిచి పెట్టేది లేదని పేర్కొన్నారు. ప్రజలకు హాని చేసే పరిశ్రమలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే చరవాణి ద్వారా ఉన్నతాధికారులను ఆదేశించారు. తన్వి హిల్స్ కాలనీలో నిరుపయోగంగా ఉన్న త్రాగునీటి వాటర్ ట్యాంకును వెంటనే ఉపయోగంలోకి తీసుకువచ్చి ప్రజలకు త్రాగునీటి ఎద్దడిని తీర్చడంతో పాటు పార్కు స్థలాన్ని అభివృద్ధి చేసి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ప్రజలకు అందించేలా అభివృద్ధి పరచాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఉప కమిషనర్ సాబేర్ అలీ, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ రాజేందర్, వాటర్ వర్క్స్ డీజీఎం రజనీకాంత్ రెడ్డి, ఏఈ ప్రవీణ్, కావ్య ఎవెన్యూ కాలనీ అధ్యక్షులు శ్రీకాంత్, సభ్యులు భరత్, విజయ్, ఆర్కే సంపత్, కె. ప్రసాద్, శ్రీధర్, తన్విహిల్స్ కాలనీ అధ్యక్షులు రమేష్, ప్రధాన కార్యదర్శి వంశీకృష్ణ, సభ్యులు కళ్యాణ్, అన్వేష్, సతీష్, అభి, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, పాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు బాలాజీ నాయక్, మాజీ కో ఆప్షన్ సభ్యులు అభిషేక్ రెడ్డి, సలీం, చంద్రగిరి సతీష్, నాయకులు శ్రీకర్ గుప్తా, మధుసూదన్ రెడ్డి, బిక్షపతి, స్వామి, సాంబశివరెడ్డి, బొబ్బ శ్రీను, ప్రదీప్ తాళ్లూరి, దశరథ, ముత్యాలు, చంద్రయ్య, మహమ్మద్ సలీం, స్టాలిన్ రెడ్డి, సతీష్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతోనే ప్రజాపాలన సాధ్యం

- అధికారులకు ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి నిర్దేశం
- ఇబ్రహీంపట్నం మండల పరిషత్ కార్యాలయంలో ఎమ్మెల్యే సమీక్ష



ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 29(సింగిడి): ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారుల భాగస్వామ్యంతోనే ప్రజాపాలన సాధ్యమవుతుందని ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి గారు పేర్కొన్నారు. మంగళవారం ఇబ్రహీంపట్నం మండల పరిషత్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులతో ఆయన సమీక్ష నిర్వహించారు. అభివృద్ధి కార్యక్రమాల పురోగతి, సంక్షేమ పథకాల అమలు తీరును ఆరా తీసిన ఎమ్మెల్యే... క్షేత్రస్థాయిలో శాఖల పనితీరుపై కీలక సూచనలు చేశారు.

వారంలో ఒక్కసారే కరెంటు మెయింటెన్స్

ప్రభుత్వం చేస్తున్న సరఫరా మేరకు క్షేత్రస్థాయిలో కరెంటు సప్లై జరగాల్సిన అవసరం ఉందని మల్‌రెడ్డి సూచించారు. చిన్నచిన్న పనులకు కరెంటు కట్ చేయటం, పై నుంచి సరఫరా అవుతున్నప్పటికీ వివిధ కారణాలతో సబ్‌స్టేషన్‌ల వద్ద సరఫరా నిలిపివేస్తున్నట్లు గుర్తించామని చెప్పారు. ఇకపై తీరు మార్చుకోవాలని చెప్పిన ఎమ్మెల్యే... వారంలో ఒక్కరోజు అది కూడా రెండు గంటలు మాత్రమే మెయింటెనెన్స్‌కు కేటాయించాలని చెప్పారు. మిగతా రోజుల్లో కరెంటు ఆపేస్తే, సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని మల్ రెడ్డి హెచ్చరించారు.

ప్రభుత్వ వైద్యసేవలపై ప్రజల్లో అవగాహన పెరగాలి

ఎంతో అనుభవం కల్గిన డాక్టర్లు, నాణ్యమైన మందులు, అత్యుత్తమ సేవలందిస్తున్నా.... ప్రజలు ఇంకా ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్లి, దోపిడికి గురవుతున్నారని ఎమ్మెల్యే చెప్పారు. గ్రామాల్లో అవసరమైతే దండోరా వేయించి, సర్కార్ దవాఖానాల సేవలనుపయోగించుకునేలా సర్పంచ్‌లు, పంచాయతీ సెక్రెటరీలు చూడాలన్నారు. ఇందుకోసం నాలుగు సబ్‌సెంటర్లలో సేవలందుతుండగా.. ఇబ్రహీంపట్నంలో అత్యున్నత ప్రమాణాలతో ప్రభుత్వాస్పత్రిని తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు.

పంచాయతీ సెక్రటరీలదే కీలక పాత్ర

గ్రామాల అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శులదే కీలక పాత్రగా పేర్కొన్న మల్‌రెడ్డి రంగారెడ్డి... అన్నిశాఖల పనితీరును క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ, నివేదిక రూపొందించాలని చెప్పారు. ఉదయం వీలైనంత త్వరగా గ్రామాలకు చేరుకోవాలని సూచించారు. అక్రమ మట్టి వ్యాపారం, డబ్బు వసూళ్లు, ఇతర అక్రమ కార్యకలాపాలను అడ్డుకునేందుకు అధికారయంత్రాంగం సహకరించాలని కోరారు. కింది స్థాయి అధికారులకు ఎలాంటి ఇబ్బందులున్నా, తన దృష్టికి తీసుకురావాలన్న ఎమ్మెల్యే... అవసరమైతే ఉన్నతాధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని చెప్పారు.

భార్యపై పెట్రోల్, యాసిడ్‌తో దాడి

హత్యాయత్నం కేసులో భర్త అరెస్ట్, పరారీలో మరో నిందితుడు



కరీంనగర్, సెప్టెంబర్29(సింగిడి): భార్యపై పెట్రోల్, యాసిడ్ పోసి, కారం పొడి చల్లి నిప్పంటించేందుకు ప్రయత్నించిన భర్తను పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఘటన చింతకుంట ప్రభుత్వ పాఠశాల సమీపంలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. చింతకుంటకు చెందిన మొలంగూరు అనుషకు సుమారు 16 ఏళ్ల క్రితం ఆంజనేయులుతో వివాహమైంది. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. అనుషకు మరో వ్యక్తితో సన్నిహిత సంబంధం ఉందనే అనుమానంతో కొంతకాలంగా భార్యాభర్తల మధ్య వివాదాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో అనుషను గమనిస్తూ వచ్చిన ఆంజనేయులు, తన తండ్రి లక్ష్మీనారాయణతో కలిసి ఆమెను చింతకుంట ప్రభుత్వ పాఠశాల వద్ద అడ్డుకున్నారు. మాట్లాడాల్సి ఉందంటూ పక్కకు తీసుకెళ్లి ఆమెపై పెట్రోల్, యాసిడ్ పోసి, కారం పొడి చల్లి అగ్గిపెట్టెతో నిప్పంటించేందుకు ప్రయత్నించారు.అనుష కేకలు వేయడంతో పాఠశాల ఉపాధ్యాయులు బయటకు రావడంతో ఇద్దరూ అక్కడి నుంచి పరారయ్యారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేసి ఆంజనేయులును అరెస్టు చేశారు. మరో నిందితుడు లక్ష్మీనారాయణ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

పద్మశ్రీ రత్న సన్మాన్ అవార్డు

అందుకున్న డాక్టర్ కిపాయత్ ఎండి



రాజేంద్రనగర్, సెప్టెంబర్ 29 (సింగిడి): అంతర్జాతీయ మానవ హక్కుల పరిరక్షణలో ఉచిత న్యాయ సేవా రంగాలలో అద్భుతమైన సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్న వరల్డ్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ కిపాయత్ ఎండిని భారత కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకమైన పద్మశ్రీ రత్న సన్మాన్ అవార్డును అందించి ఘనంగా సన్మానించింది. దేశ రాజధాని న్యూఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో పద్మశ్రీ రత్న సన్మాన్ అవార్డును భారత సైన్యానికి చెందిన జనరల్స్ జగన్నారాయణ్ జీ, మధుర్ గోయల్ జీ, పోలీస్ సూపరింటెండెంట్ సందీప్ స్వాగంత్ లు డాక్టర్ కిపాయత్ కు అవార్డును అందజేశారు, మానవ హక్కుల రక్షణ చేస్తున్న విశేష సేవలకు గాను వరల్డ్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ బ్రాండ్ అంబాసిడర్ గాను నియమించింది. ఢిల్లీ లీగల్ సెల్ అథారిటీ మరి యు పారా లీగల్ వాలంటీర్‌గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ కిపాయత్ ఎండి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా మానవ హక్కుల రక్షణ వెనుకబడిన వర్గాలకు ఉచిత న్యాయ సేవలు అందిస్తూ హక్కులను కాపాడేందుకు మరింతగా కట్టుబడి పనిచేస్తానన్నారు.

ఉదయం నిద్రలేవగానే అలసటగా ఉందా?

ఈ పోషకాలు ఉన్న ఆహారాలను తప్పక తీసుకోండి



అతివ Athiva

ఉదయం నిద్రలేవగానే అలసటగా అనిపించడం, ఏ పని చేయాలన్నా ఉత్సాహం లేకపోవడం, చిన్న పనులు చేయడానికి కూడా శరీరం బరువుగా అనిపించడం చాలామందిని ఇబ్బంది పెట్టే సమస్య.

సాధారణంగా నిద్ర సరిగా లేకపోవడం అలసటకు ఒక కారణంగా భావిస్తాం. అయితే, ఆహారంలో కొన్ని ముఖ్యమైన పోషకాలు తక్కువగా ఉండటం, శరీరంలో నీటి కొరత, శారీరక శ్రమ లేకపోవడం వంటి కారణాలు కూడా నీరసం, బలహీనతకు దారితీయవచ్చు. అందుకే రోజువారీ ఆహారంలో శరీరానికి అవసరమైన విటమిన్లు, ఖనిజాలు, ప్రోటీన్లు వంటి పోషకాలను తగిన మోతాదులో చేర్చుకోవడం ముఖ్యం. శరీరానికి అవసరమైన శక్తిని అందించడంలో సహాయపడే కొన్ని ముఖ్యమైన పోషకాలు, వాటిని అందించే ఆహారాల గురించి తెలుసుకుందాం.

బి-కాంప్లెక్స్ విటమిన్లు

మనం తీసుకునే ఆహారాన్ని శరీరం శక్తిగా మార్చుకునే ప్రక్రియలో బి విటమిన్లు కీలక పాత్ర పోషిస్తాయి. ముఖ్యంగా బి12, ఫోలేట్ వంటి విటమిన్ల లోపం కొన్ని సందర్భాల్లో అలసట, బలహీనతకు కారణం కావచ్చు. గుడ్లు, పాలు, పెరుగు, ఆకుకూరలు, పప్పుధాన్యాలు, గోధుమలు, బ్రౌన్ రైస్, బాదం, వేరుశెనగ వంటి ఆహారాలను సమతుల్య ఆహారంలో భాగంగా చేర్చుకోవచ్చు.

విటమిన్ డి

విటమిన్ డి ఎముకల ఆరోగ్యంతో పాటు శరీరంలోని అనేక ముఖ్యమైన విధులకు అవసరం. సూర్యరశ్మి ద్వారా శరీరం సహజంగా విటమిన్ డిని తయారు చేసుకుంటుంది. అంతేకాకుండా గుడ్డు సొన, కొన్ని రకాల పుట్టగొడుగులు, విటమిన్ డితో బలవర్ధకం చేసిన పాలు, పాల ఉత్పత్తుల ద్వారా కూడా కొంత విటమిన్ డి లభిస్తుంది. తరచూ అలసటగా అనిపిస్తోందని భావించి మీకు విటమిన్ డి లోపం ఉందని స్వయంగా నిర్ధారించుకోకుండా, అవసరమైతే వైద్యుల సలహాతో పరీక్ష చేయించుకోవడం మంచిది.

ఇనుము అధికంగా ఉండే ఆహారాలు

హిమోగ్లోబిన్ తయారీలో ఇనుము ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఇనుము లోపం వల్ల రక్తహీనత ఏర్పడితే అలసట, బలహీనత, నీరసం వంటి లక్షణాలు కనిపించవచ్చు. పప్పుధాన్యాలు, ఆకుకూరలు, నువ్వులు, జొన్నలు, ఎండు పండ్లు వంటి ఆహారాల్లో ఇనుము లభిస్తుంది. మొక్కల ఆధారిత ఆహారాల్లోని ఇనుమును శరీరం గ్రహించేందుకు విటమిన్ సి సహాయపడుతుంది. అందువల్ల ఇనుము ఉన్న ఆహారంతో పాటు నిమ్మకాయ, ఉసిరి, జామ వంటి విటమిన్ సి వనరులను తీసుకోవచ్చు.

మెగ్నీషియం

మెగ్నీషియం శరీరంలోని అనేక జీవక్రియల్లో పాల్గొనే ముఖ్యమైన ఖనిజం. గుమ్మడి గింజలు, బాదం, జీడిపప్పు, అరటిపండ్లు, పప్పుధాన్యాలు, కొన్ని ఆకుకూరలు వంటి ఆహారాల్లో ఇది లభిస్తుంది. అయితే మెగ్నీషియం ఎక్కువగా తీసుకుంటే వెంటనే శక్తి పెరుగుతుందని భావించకూడదు. శరీరానికి అవసరమైన పోషకాలను సమతుల్య ఆహారం ద్వారా పొందడం ముఖ్యం.

కోఎంజైమ్ క్యూ10

కోఎంజైమ్ క్యూ10 (జశీు10) అనేది శరీర కణాల్లో శక్తి ఉత్పత్తికి సంబంధించిన ప్రక్రియల్లో పాల్గొనే సమ్మేళనం. చేపలు, సోయాబీన్స్, చిక్కుళ్లు, బ్రోకలీ, కాలీఫ్లవర్, వేరుశెనగ వంటి ఆహారాల్లో ఇది కొంతమేర లభిస్తుంది. అయితే అలసటగా అనిపిస్తోందని స్వయంగా జశీు10 సప్లిమెంట్లు తీసుకోవడం సరైనది కాదు. సప్లిమెంట్ అవసరమా లేదా అనేది వైద్యుల సలహాతో నిర్ణయించుకోవాలి.

ఆహారంతో పాటు నిద్ర, నీరు కూడా ముఖ్యం

శరీరానికి శక్తి రావాలంటే పోషకాహారం మాత్రమే సరిపోదు. ప్రతిరోజూ తగినంత నిద్రపోవడం, రోజువారీ జీవితంలో తగినంత శారీరక చలనం ఉండేలా చూసుకోవడం, శరీరానికి అవసరమైనంత నీరు తాగడం కూడా ముఖ్యమే. అలాగే అధిక చక్కెర ఉన్న ఆహారాలు, అతిగా ప్రాసెస్ చేసిన పదార్థాలు, జంక్ ఫుడ్‌ను తరచుగా తీసుకోవడం తగ్గించి, కూరగాయలు, పండ్లు, సంపూర్ణ ధాన్యాలు, పప్పుధాన్యాలు, గింజలు వంటి వివిధ రకాల పోషక ఆహారాలను సమతుల్యంగా తీసుకోవడం మంచిది.

నిరంతర అలసటను నిర్లక్ష్యం చేయకండి

ఒక్కోసారి అలసటగా అనిపించడం సాధారణమే. కానీ తరచూ లేదా నిరంతరం అలసట, బలహీనత, ఆయాసం, తల తిరగడం వంటి సమస్యలు ఉంటే కేవలం ఆహారంలో మార్పులు చేసుకోవడంతో సరిపెట్టుకోకండి. రక్తహీనత, థైరాయిడ్ సమస్యలు, నిద్రకు సంబంధించిన సమస్యలు, ఇతర ఆరోగ్య పరిస్థితులు కూడా నిరంతర అలసటకు కారణం కావచ్చు. అందువల్ల సమస్య కొనసాగుతున్నట్లయితే వైద్యుడిని సంప్రదించి అవసరమైన పరీక్షలు చేయించుకోవడం మంచిది

రూ. 200 పెట్టుబడితో..

రూ. 4లక్షల రాబడి!

పోస్టాఫీస్ నుంచి అదిరిపోయే పథకం!



చాలా మంది ఫ్యూచర్‌లో ఇబ్బందులు రాకూడదని.. ఇప్పటి నుంచే తమ జీతంలో కొంత మొత్తాన్ని మ్యూచ్‌వల్ ఫండ్స్, స్టాక్‌మార్కెట్ వంటి వాటిల్లో పెట్టుబడి పెడుతుంటారు. కానీ సరైన అవగాహన లేకుండా ఇన్వెస్ట్ చేస్తే మీ కష్టార్జితం మొత్తం బూడిదలో పోసిన పన్నీరు కావచ్చు. మీ ఆర్థిక లక్ష్యాలు, స్తోమతకు అనుగుణంగా సరైన నిర్ణయాలు తీసుకున్నప్పుడే.. దీర్ఘకాలంలో సేవింగ్స్ వల్ల మంచి ప్రయోజనాలు లభిస్తాయి. అయితే రిస్క్ లేకుండా.. పెట్టుబడికి మంచి రాబడులు వచ్చే మార్గాలను మీరు వెతుకుతుంటే.. పోస్టాఫీసు అందిస్తున్న ఈ అద్భుతమైన స్కీమ్ గురించి మీరు కచ్చితంగా తెలుసుకోవాల్సిందే.

అవును ప్రస్తుతం రికరింగ్ డిపాజిట్ పథకంపై పోస్టాపిస్ ఏకంగా 6.7 శాతం వార్షిక వడ్డీని అందిస్తోంది. ఈ పథకంలో ఐదేళ్ల పాటు మీరు ఇన్వెస్ట్ చేయవచ్చు.. అంటే ఈ పథకం మెచ్యూరిటీ పిరియడ్ 5 ఇయర్స్ అన్నమాట. ఇందులో మీరు మీ అవసరానికి తగ్గట్టు రోజూ కూడా చిన్న చిన్న మొత్తంలో నెలవారీగా పెట్టుబడి పెట్టొచ్చు. అయితే ఇన్వెస్ట్ చేసే ముందు, మీరు చేసే చిన్న సేవింగ్ దీర్ఘకాలంలో ఎలా లక్షల్లోకి మారుతుందో ఇక్కడ వివరంగా తెలుసుకుందాం.

ఒక వేళ మీరు రోజుకు రూ. 200 సేవింగ్ చేస్తూ వెళ్తున్నారనుకోండి.. నెల మొత్తానికి అది రూ. 6వేలు అవుతుంది. అంటే మీరు నెలకు రూ. 6వేలను పోస్టాఫీస్ రికరింగ్ డిపాజిట్‌లో సేవింగ్స్ చేస్తున్నారు. అయితే ఇదేళ్ల తర్వాత మీరు చెల్లించే మొత్తం రూ. 3,60,000 అవుతుంది. పోస్టాఫీస్ వారు దీనికి 6.7 శాతం చక్రవడ్డీ చొప్పున లెక్కగడితే.. మెచ్యూరిటీ సమయానికి మీకు మొత్తం రూ. 4.28 లక్షలు అందుతాయి. అంటే మీరు పెట్టుబడి పెట్టిన రూ. 3.60



లక్షలకు రూ. 68వేల వడ్డీ కలిపి మొత్తం మీకు రూ. 4.28 లక్షలు వస్తాయి.

అయితే మీరు నెలకు రూ. 5వేలపైనే ఇందులో పెట్టుబడి పెట్టాలా? అంటే అదేం లేదు.. మీరు నెలకు కనీసం రూ. 100 నుంచి కూడా ఖాతా తెరవొచ్చు. దీనికి గరిష్ట పరిమితి అనేది లేదు.. మీ స్తోమతను బట్టి ఎంతైనా పొదుపు చేసుకోవచ్చు. మీరు ఎంత పెడితే మెచ్యూరిటీ తర్వాత మీ డబ్బుకు వడ్డీ కలిసి అందజేస్తారు.

ఈ పథకంలోనే కాదు మీరు ఎక్కడైనా ఇన్వెస్ట్ చేసే ముందు కొన్ని విషయాలు కచ్చితంగా తెలుసుకోవాలి. మీ భవిష్యత్తు అవసరాలు, ఆ పథకానికి సంబంధించిన వడ్డీ రేట్లు, కాలవ్యవధి, డిపాజిట్ నిబంధనలు, మెచ్యూరిటీ షరతులు గురించి స్పష్టంగా తెలుసుకోవడం చాలా అవసరం. మీ ఆర్థిక సామర్థ్యానికి అనుగుణంగా సరైన ప్లాన్ ఎంచుకున్నప్పుడే భవిష్యత్తుకు భరోసా ఉంటుంది. కాబట్టి ఇన్వెస్ట్ చేసే ముందు నిపుణుల సలహా కచ్చితంగా తీసుకోండి.

ఏపీలో రిలయన్స్ జియో రికార్డుల సునామీ..

ఒక్క నెలలోనే ఎన్ని లక్షల మంది చేరారో తెలుసా?

స్టాక్ మార్కెట్ Stock Market



Jio: ఆగస్టు 2026 నాటికి ఆంధ్రప్రదేశ్ టెలికాం సర్కిల్‌లో మొబైల్, వైర్‌లైన్ బ్రాడ్‌బ్యాండ్, ఫిక్స్‌డ్ వైర్‌లెస్ యాక్సెస్ (ఖీఔూ) విభాగాల్లో భారీగా చందాదారులను స్వంతం చేసుకుంటూ రిలయన్స్ జియో తన నెట్‌వర్క్ ఆధిపత్యాన్ని మరింత బలపరుచుకుంది.

టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ఁ=ూ×) విడుదల చేసిన తాజా నివేదిక ఈ విషయాన్ని స్పష్టం చేస్తోంది. ఈ ప్రాంతంలో జియో సాధిస్తున్న ప్రగతి, దేశవ్యాప్తంగా సంస్థ సాధిస్తున్న వృద్ధికి అద్దం పడుతోంది. జాతీయ స్థాయిలో కొత్త మొబైల్ యూజర్ల చేరికలో తన ప్రధాన పోటీదారు ఎయిర్‌టెల్‌ను అధిగమించడమే కాకుండా, హోమ్ బ్రాడ్‌బ్యాండ్, ఫిక్స్‌డ్ వైర్‌లెస్ యాక్సెస్ (ఖీఔూ) విభాగాల్లోనూ జియో టాప్ ప్లేస్‌ను నిలబెట్టుకుంది.

ఁ=ూ× ఆగస్టు నివేదిక ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ టెలికాం సర్కిల్‌లో జియో ఒక్క నెలలోనే 2.12 లక్షల మంది కొత్త వైర్‌లెస్ మొబైల్ యూజర్లను ఖాతాలో వేసుకుంది. దీంతో ఏపీ సర్కిల్‌లో కంపెనీ మొత్తం మొబైల్ చందాదారుల సంఖ్య దాదాపు 3.29 కోట్లకు చేరింది. అంతేకాకుండా, విజిటర్ లొకేషన్ రిజిస్టర్ (ఎూ=) నమోదు గరిష్ఠంగా ఉన్న రోజున ఏకంగా 96.95 శాతం యాక్టివ్ సబ్‌స్క్రైబర్ నిష్పత్తిని నమోదు చేసి, యూజర్ల విశ్వసనీయతను నిరూపించుకుంది.

జాతీయ స్థాయిలో, మెషిన్-టు-మెషిన్ (వీ2వీ) కనెక్షన్లను మినహాయించి, ఆగస్టులో జియో తన సమీప పోటీదారు ఎయిర్‌టెల్ కంటే సుమారు 3.7 రెట్లు అధికంగా హోమ్ లొకేషన్ రిజిస్టర్ (ఎూ=) నెట్ చందాదారులను చేర్చుకుంది. అంతేకాకుండా, ఆగస్టు నెలలో సానుకూల నికర వృద్ధిని నమోదు చేసిన ఏకైక టెలికాం ఆపరేటర్‌గా జియో నిలిచింది. ఈ నెలలో సంస్థ 17 లక్షల మంది యాక్టివ్ ఎూ= చందాదారులను అదనంగా చేర్చుకుంది. మే 2026 నుంచి వరుసగా మూడు నెలల కాలంలో సమీప పోటీదారు ఎయిర్‌టెల్‌తో పోలిస్తే జియో సుమారు నాలుగు రెట్లు అధికంగా ఎూ= నెట్ చందాదారులను నమోదు చేసింది.

ఆగస్టులో ఏపీ టెలికాం సర్కిల్‌లో 25,211 కొత్త వైర్‌లైన్ కనెక్షన్లను జోడించడం ద్వారా జియో స్థిర బ్రాడ్‌బ్యాండ్ సేవల్లో తన వృద్ధిని కొనసాగించింది. దీంతో ఈ సర్కిల్‌లో సంస్థ మొత్తం వైర్‌లైన్ చందాదారుల సంఖ్య సుమారు 21.55 లక్షలకు చేరింది. గృహాలు, వ్యాపార సంస్థలు, ఇతర వినియోగదారుల్లో హైస్పీడ్ బ్రాడ్‌బ్యాండ్ సేవలకు పెరుగుతున్న ఆదరణకు ఈ విస్తరణ నిదర్శనంగా నిలుస్తోంది. సంప్రదాయ వైర్‌లైన్ మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడం కష్టమైన ప్రాంతాలకు సైతం హైస్పీడ్ ఇంటర్నెట్ సేవలను అందిస్తున్న ఎయిర్‌ఫైబర్ వంటి వైర్‌లెస్ బ్రాడ్‌బ్యాండ్ పరిష్కారాలు జియో స్థిర బ్రాడ్‌బ్యాండ్ వృద్ధికి మరింత ఊతమిస్తున్నాయి.

ఆగస్టులో ఆంధ్రప్రదేశ్ టెలికాం సర్కిల్‌లోని రెండు ఫిక్స్‌డ్ వైర్‌లెస్ యాక్సెస్ సాంకేతిక విభాగాల్లోనూ జియో గణనీయమైన వృద్ధిని నమోదు చేసింది. 5+ ఖీఔూ విభాగంలో 11,058 కొత్త కనెక్షన్లను జోడించడంతో, ఈ విభాగంలో జియో మొత్తం చందాదారుల సంఖ్య సుమారు 7.97 లక్షలకు చేరింది. ఖదీ= ఖీఔూ విభాగంలో మరో 26,513 నికర కనెక్షన్లను జోడించడంతో, ఈ విభాగంలోని మొత్తం చందాదారుల సంఖ్య సుమారు 4.67 లక్షలకు పెరిగింది.

ఈ రెండు సాంకేతిక విభాగాలను కలిపి చూస్తే, ఏపీ టెలికాం సర్కిల్‌లో జియోకు 12.64 లక్షలకు పైగా వైర్‌లెస్ బ్రాడ్‌బ్యాండ్ కనెక్షన్లు ఉన్నాయి. ప్రాంతీయంగా పెరుగుతున్న కనెక్టివిటీ అవసరాలను తీర్చడంలో వైర్‌లెస్ బ్రాడ్‌బ్యాండ్ సేవలు కీలకంగా మారుతున్నాయని ఈ గణాంకాలు సూచిస్తున్నాయి.

జాతీయ స్థాయిలోనూ హోమ్ బ్రాడ్‌బ్యాండ్ మార్కెట్‌లో జియో తన టాప్ పొజిషన్‌ను కాపాడుకుంది. ఆగస్టులో పోటీదారుల కంటే 2.5 రెట్లు ఎక్కువ మంది హోమ్ బ్రాడ్‌బ్యాండ్ యూజర్లను చేర్చుకుంది. దీనికి ప్రధానంగా జియో ఎయిర్‌ఫైబర్ సేవల హవానే కారణం. దేశవ్యాప్తంగా ఆగస్టులో జియో 4 లక్షల ఖీఔూ కనెక్షన్లను జోడించగా, ఎయిర్‌టెల్ కేవలం 1 లక్షకే పరిమితమైంది. దీంతో జాతీయ ఖీఔూ మార్కెట్‌లో జియో ఏకంగా 78.6 శాతం సింహభాగాన్ని సొంతం చేసుకుంది.

మొత్తానికిఁ=ూ× తాజా లెక్కలు.. మొబైల్ సెగ్మెంట్ నుండి బ్రాడ్‌బ్యాండ్, ఖీఔూ వరకు ప్రతి విభాగంలోనూ రిలయన్స్ జియో తిరుగులేని టెలికాం లీడర్‌గా దూసుకుపోతోందని స్పష్టంచేస్తున్నాయి. తాజాఁ=ూ× చందాదారుల గణాంకాలు మొబైల్, బ్రాడ్‌బ్యాండ్ కనెక్టివిటీ విభాగాల్లో జియో విస్తరిస్తున్న ఉనికిని స్పష్టం చేస్తున్నాయి. ఏపీ టెలికాం సర్కిల్‌లో గణనీయమైన చందాదారుల వృద్ధితో పాటు, యాక్టివ్ మొబైల్ చందాదారులు, హోమ్ బ్రాడ్‌బ్యాండ్, ఫిక్స్‌డ్ వైర్‌లెస్ యాక్సెస్ విభాగాల్లో జాతీయ స్థాయిలోనూ జియో తన నాయకత్వాన్ని కొనసాగిస్తోంది.

ప్రభాతనవ సింగిడి ప్రతి రంగూ ఓ నిజం
Singidi
బుధవారం 30-9-2026

ఐక్యత ఫౌండేషన్ సహకారంతో
తాగునీటి ట్యాంకుల పరిశుభ్రత

కల్వకుర్తి (సింగిడి): ప్రజలకు పరిశుభ్రమైన, నాణ్యమైన త్రాగునీరు అందించాలనే లక్ష్యంతో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన 'స్వచ్ఛ జలధార' కార్యక్రమం రెండో విడతలో భాగంగా మంగళవారం వెల్దండ మండలం అజిలాపూర్ గ్రామంలో త్రాగునీటి నిల్వ ట్యాంకుల పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఐక్యత ఫౌండే షన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో కొనసాగుతున్న ఈ కార్యక్రమంలో భాగంగా అజిలాపూర్ గ్రామంలో మొత్తం ఐదు త్రాగునీటి నిల్వ ట్యాంకులను పరిశుభ్రపరిచారు. జర్మన్ సాంకేతికతతో కూడిన ప్రత్యేక యంత్రాల సహాయంతో ట్యాంకుల్లో పేరుకుపోయిన మురికి, వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో తొలగించి ట్యాంకులను శుభ్రం చేశారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణతో పాటు త్రాగునీటి నాణ్యతను మెరుగుప రచడమే లక్ష్యంగా 'స్వచ్ఛ జలధార' కార్యక్రమాన్ని కల్వకుర్తి నియోజక వర్గంలోని వివిధ గ్రామాల్లో దశలవారీగా కొనసాగిస్తున్నట్లు నిర్వాహ కులు తెలిపారు. గ్రామాల్లోని నీటి నిల్వ ట్యాంకులను క్రమం తప్పకుండా పరిశు భ్రపరచడం ద్వారా ప్రజలకు మరింత పరిశుభ్రమైన త్రాగునీరు అందించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. ప్రజల ఆరోగ్యం, సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో నిర్వహి



స్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో త్రాగునీటి నిల్వ ట్యాంకులను శాస్త్రీయ పద్ధతిలో పరిశుభ్రపరచడం వల్ల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల అవసరాలను గుర్తించి నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఐక్యత ఫౌండేషన్‌కు, సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో, అజిలాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ లక్ష్మణ్, ఉప సర్పంచ్ గణేష్, ఐక్యత ఫౌండేషన్ గ్రామ ప్రతినిధులు, వార్డు సభ్యులు, యువకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఎంబీబీఎస్ సీటు సాధించిన సరితకు గోలి శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక చేయూత

కల్వకుర్తి (సింగిడి): గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థిని ప్రతిభతో ఎంబీబీఎస్ సీటు సాధించి వైద్య విద్యలో ప్రవేశం పొందిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి సరితను అభినందించి ఆర్థిక సహాయం అందించారు. వెల్దండ మండల కేంద్రానికి చెందిన గుద్దటి శేఖర్--అలివేల దంపతుల కుమార్తె గుద్దటి సరిత ఇటీవల ఎంబీబీఎస్ సీటు సాధించి వైద్య విద్యలో ప్రవేశం పొందారు. ఈ విషయం తెలుసుకున్న గోలి శ్రీనివాస్ రెడ్డి సరితను అభినందించారు. ఈ సందర్భంగా సరితతో పాటు ఆమె తల్లిని శాలు వాలతో సన్మానించారు. ఉన్నత విద్యను కొనసాగించేందుకు రూ. 10,000 ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ,గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థిని కష్టపడి చదివి ఎంబీబీఎస్ సీటు సాధించడం అభినందనీయమన్నారు. సరిత పట్టుదల, ప్రతిభ ఇతర విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తాయని తెలిపారు. భవిష్యత్తులో సరిత ఉన్నత స్థాయికి ఎదిగి మంచి వైద్యురాలిగా ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి తమ లక్ష్యాలను సాధించేందుకు తన వంతు సహకారం ఎల్లప్పు డూ అందిస్తానని గోలి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభ కలిగిన విద్యార్థులను ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. ఈ



కార్యక్రమంలో వెల్దండ మండల మాజీ ఎంపీపీ, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పుట్ట రామ్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్, మాజీ అధ్యక్షులు జోగయ్య, జిల్లా నాయకులు, మాజీ ఎంపీటీసీ నాగులు నాయక్, మాజీ ఉపసర్పంచ్ నిరంజన్, మాజీ ఎంపీ టీసీ జ్యోతి నిరంజన్, మాజీ సర్పంచ్ అంజి నాయక్, వెల్దండ మండల బీసీ సెల్ అధ్యక్షులు, మాజీ ఉపసర్పంచ్ నర్సింహా, ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగయ్య, ఉపసర్పంచ్ రాజు, సీనియర్ నాయకులు ప్రసాద్, వెంకటయ్య, పోలె అశోక్, వార్డు సభ్యులు సునీత ఆనంద్, కుమార్, నర్సింహా, మహేష్, బర్కం గణేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సరిత కుటుంబ సభ్యులు గోలి శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

సుభాష్ నగర్.. ఎస్ ఆర్ నాయక్ నగర్
పారిశుధ్యం పై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటా

సిబ్బందిపై కొంపల్లి డిప్యూటీ కమిషనర్ లావణ్య ఆగ్రహం

కిందిస్థాయి సిబ్బంది నిర్లక్ష్యం వల్ల ప్రజలు ఇబ్బందులు పాలవుతున్నారు.. గుబ్బల లక్ష్మీనారాయణ

కుత్బుల్లాపూర్, (సింగిడి): సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ పారిశుధ్యం పై సిబ్బంది నిర్లక్ష్యంపై ఫిర్యాదు చేశారు. స్థానికుల ఫిర్యాదును పరిశీలించిన కొంపల్లి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ లావణ్య వెంటనే స్పందించి మంగళవారం ఎస్సార్ నాయక్ నగర్, అపురూప కాలనీలలో స్థానిక నేతలతో కలిసి పర్యటించి పరిస్థితిని పరిశీలించారు. పారిశుధ్యం పై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని సిబ్బందిపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయా కాలనీలో పేరుకుపోయిన చెత్తాచెదా రంను తొలగించుటకు సిబ్బందికి తగు సూచనలు ఇచ్చి వెంటనే డంపును పూర్తిగా తొలగించాలని ఆదేశాలు జారీ చేషారు. నిర్లక్ష్యంగా వ్యవహ రించిన సూపర్వైజర్ కు జరిమానా విధించారని గుబ్బల లక్ష్మీనారాయణ ప్రకటనలో పేర్కొన్నారు. పారిశుద్ధ్య



నిర్వహణపై ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, ఎస్ఎఫ్ఐలు బాధ్యతగా వ్యవహరించేటట్టు చర్యలు తీసుకోవాలని గుబ్బల లక్ష్మీనారాయణ, ఆలూరు వెంకటేశ్వర చారి, వెంకట శ్యామ్ కమిషనర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి సర్కిల్ కు సంబంధించిన డి ఈ తిరుపతి , పోతి రెడ్డి,శానిటేషన్ సిబ్బంది, సూపర్వైజర్లు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఎన్నికలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి ఆయుధం

మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

వనపర్తి ప్రతినిధి, (సింగిడి): ఎన్నికలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి, ప్రజాస్వామ్య మనుగడకు ఏకైక ఆయుధమని, కాబట్టి విజ్ఞులు గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో పాల్గొనాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియను మాజీ మంత్రి తన స్వగృహంలో ప్రారంభించారు. స్వయంగా ఓటు నమోదుకు ఆయన శ్రీకారం చుట్టారు. తనతో పాటు గ్రాడ్యుయేట్ ఓటర్లకు అవగాహన కల్పించి స్వయంగా ఓటు నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఓటరు నమోదు ప్రక్రియ అత్యంత కీలకమైందని, బాధ్యతగా ఓటు నమోదు చేసుకోవాలని కోరారు. నవంబర్ 2023 వరకు గ్రాడ్యుయేషన్ పూర్తి చేసినవారు అర్హులు అవుతారని కాబట్టి ప్రతి గ్రాడ్యుయేట్ ఓటు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఓటు నమోదు చేసుకున్న వారిలో నందిమల్ల అశోక్, కౌన్సిలర్ శ్రీకర్ గౌడ్, పలుస శంకర్ గౌడ్, వెంకట్ సాగర్, ఉంగ్లం



తిరుమల్, సూర్యవంశం గిరి, జోహెబ్ హుస్సేన్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో వాకిటి శ్రీధర్, కె.మాణిక్యం, ధర్మా నాయక్, మహేశ్వర్ రెడ్డి, దేవర్ల నరసింహ, నీలస్వామి, మంద రాము ఉన్నారు

మెడికవర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో 3కే వాక్‌థాన్





నిజామాబాద్ ప్రతినిధి, (సింగిడి): వరల్డ్ హార్ట్ డే సందర్భంగా మెడికవర్ హాస్పిటల్ నిజామాబాద్ ఆధ్వర్యంలో 3కే వాక్‌థాన్ నిర్వహించారు. మంగళవారం ఉదయం నగరంలోని కంఠేశ్వర్ బైపాస్ చౌరస్తా నుంచి ఎల్లమ్మ గుట్ట లో మెడికవర్ హాస్పిటల్స్ వరకు ఈ వాక్‌థాన్ కొనసాగింది. వాక్‌థాన్‌ను మెడికవర్ హాస్పిటల్ కార్డియాలజిస్ట్ డా. సందీప్ రావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డా. సందీప్ రావు మాట్లాడుతూ గుండె ఆరోగ్యంపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, ప్రతిరోజు నడక, వ్యాయామం, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం ద్వారా గుండెను ఆరోగ్యంగా కాపాడుకోవచ్చని తెలిపారు. కార్డియాలజిస్ట్ డా. జగదీష్ చంద్ర బోస్ మాట్లాడుతూ గుండె సంబంధిత సమస్యలు నిర్లక్ష్యం చేయకుండా ముందస్తుగా వైద్యులను సంప్రదించాల ని, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్డియో థొరాసిక్ సర్జన్ డా. రాకేష్ మాట్లాడుతూ గుండె జబ్బుల పై ప్రజల్లో అవగాహన పెంచడం ఎంతో అవసరమని తెలిపారు. సెంటర్ హెడ్ కె.స్వామి మాట్లాడుతూ ప్రజల్లో గుండె ఆరోగ్యంపై అవగాహన కల్పించడమే ఈ వాక్‌థాన్ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. మెడికవర్ హాస్పిటల్స్‌లో అన్ని ఆధునిక వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ వాక్ థాన్ లో కార్డియాలజిస్టులు డా. రవికిరణ్, డా. వరీస్‌అలీ, సతీష్, యూరాలజిస్ట్ తో పాటు ఇతర వైద్యులు, మెడికవర్ హాస్పిటల్స్ సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రంలో పోషణమాసం

గర్భిణీ స్త్రీలకు సీమంతం.. అన్నప్రసన్న కార్యక్రమం

కొడంగల్, (సింగిడి): రేగడిమైలారం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో పోషణమాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో గర్భిణీ స్త్రీలకు సీమంతం, ఆరునెలలు దాటిన శిశువులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో సిడిపి సరోజ మాట్లాడుతూ, గర్భిణీ స్త్రీలు తీసుకోవాల్సిన పోషకాహారం పై తగిన సూచనలు చేశారు. ఆరునెలలు దాటిన శిశువుకు ఆహారం తినిపించే విధానం, తీసుకోవాలని జాగ్రత్తలు సూచించారు. ఈకార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ వెంకటమ్మ, సర్పంచ్ చిట్టెమ్మ, సూపర్వైజర్ నిర్మల, తదితరులు పాల్గొన్నారు.



మధ్యవర్తిత్వంతో కేసులకు
సత్వర పరిష్కారం .. సమయం.. ఖర్చు ఆదా

జోగులాంబ గద్వాల జిల్లాలో 11 మంది శిక్షణ పొందిన మధ్యవర్తులు అందుబాటులో

జిల్లా న్యాయ సేవాధికార సంస్థలో ఉచిత మధ్యవర్తిత్వ సేవలు

కేసుల్లో రాజీకి అవకాశం ఉన్నవారు సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి,సీనియర్ సివిల్ జడ్జి జి.నిష్మా పత్రుడు

గద్వాల బ్యూరో (సింగిడి): కోర్టుల్లో కేసులు ఉన్న కక్షిదారులు సమయం,ఖర్చు ఆదా చేసుకునేందుకు మధ్యవర్తిత్వాన్ని సద్వినియోగం చేసుకుని వివాదాలను త్వరగా పరిష్కరించుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి జి.నిష్మా పత్రుడు సూచించారు. కేంద్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు అక్టోబర్ 1 నుంచి డిసెంబర్ 31 వరకు నిర్వహించనున్న మధ్యవర్తిత్వ 3.ఓ ప్రచార కార్యక్రమంలో భాగంగా మంగళవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కోర్టు హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.నిష్మా పత్రుడు మధ్యవర్తిత్వం ద్వారా కేసులు ఏ విధంగా పరిష్కరించు కోవచ్చు అనే విషయాలను కూలంకషంగా వివరించారు. సివిల్ ప్రొసీజర్ కోడ్ సెక్షన్ 89 కింద ఉన్న



ప్రత్యామ్నాయ వివాద పరిష్కార విధానాల్లో మధ్యవర్తిత్వం ఒకటని తెలిపారు. మధ్యవర్తిత్వంలో ఒక తటస్థ వ్యక్తి ఇరు పక్షాలతో మాట్లాడి వారి సమస్యలను అర్థం చేసుకుని, ఇద్దరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారం లభించేలా సహకరిస్తారని వివరించారు. మధ్యవర్తి ఎవరి పక్షానా ఉండరని, ఎలాంటి నిర్ణయాన్ని బలవంతంగా రుద్దరని, చివరి నిర్ణయం ఇరు పక్షాల అంగీకారంతోనే జరుగుతుందన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలో ప్రస్తుతం 11 మంది శిక్షణ పొందిన మధ్యవర్తులు అందుబాటులో ఉన్నారని తెలిపారు. వైవాహిక వివాదాలు, కుటుంబ వివాదాలు,ఆస్తి మరియు భూ వివాదాలు,డబ్బు సంబంధిత వివాదాలు, వ్యాపార వివాదాలు తదితర రాజీకి అవకాశం ఉన్న వివాదాలను మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకునే అవకాశం ఉందన్నారు.కోర్టులో కేసు ఉన్నకక్షిదారులు జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించి మధ్యవర్తిత్వం ద్వారా కేసును పరిష్కరించుకోవాలని కోరితే, నిబంధనల ప్రకారం మధ్యవర్తిని నియమించి ఇరుప క్షాలతో చర్చలు జరిపే అవకాశం కల్పిస్తామని తెలిపా రు.అలాగే రాజీకి అవకాశం ఉన్న కేసులను న్యాయ మూర్తి మధ్యవర్తిత్వానికి పంపవచ్చని, ఇరువర్గాలు కూడా విజ్ఞప్తి ద్వారా ఈ అవకాశాన్ని కోరవచ్చని తెలిపారు. మధ్యవర్తిత్వం కోరిన కక్షిదారులకు నిబంధనల ప్రకారం మధ్యవర్తిని నియమిస్తామని తెలిపారు.మధ్యవర్తి ఇరువర్గాలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని,ఇద్దరికీ ఆమోద యోగ్యమైన పరిష్కారం కుదిరేలా సహకరిస్తారని వివరించారు. మధ్యవర్తిత్వ సమయంలో వెల్లడించిన విషయాలను ఒక పక్షానికి వ్యతిరేకంగా ఉపయోగించలేరని స్పష్టం చేశారు.దీంతో ఎలాంటి భయాందోళనలు లేకుండా తమ సమస్యలను మధ్యవర్తి ముందు వివరించుకునే అవకాశం ఉంటుందన్నారు.జిల్లాలో ఇప్పటివరకు సుమారు 2,000 కేసులను మధ్యవర్తిత్వానికి అనుకూలమైనవిగా గుర్తించగా, 148 కేసులను ఇప్పటికే న్యాయమూర్తికి పంపించినట్లు తెలిపారు.అక్టోబర్ 1 నుంచి డిసెంబర్ 31 వరకు నిర్వహించే ప్రచార కార్యక్రమంలో మరిన్ని కేసులను మధ్యవర్తిత్వానికి పంపించి,వీలైనన్ని కేసులను సత్వరంగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. దీంతో కక్షిదారులకు సమయం, ఖర్చు ఆదా కావడంతో పాటు ఇరు పక్షాల మధ్య సత్సంబంధాలు కొనసాగుతాయని వివరించారు. కాబట్టి జోగులాంబ గద్వాల జిల్లా ప్రజలు కోర్టుల్లో కేసులు ఉన్నప్పుడు రాజీకి అవకాశం ఉన్న వివాదాలను మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి కొత్త రూపు..
వైద్య సేవల విస్తరణపై ఫోకస్

రూ.26 కోట్లతో 100 పడకల ఆసుపత్రి పనులు వేగవంతం చేయాలి

ఎన్ఏబీహెచ్ ప్రమాణాలతో ఆసుపత్రిని అభివృద్ధి చేయాలి: ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

కోదాడ, (సింగిడి): కోదాడ ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాలను తెలంగాణలోనే ఆదర్శ ఆసుపత్రిగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. మంగళవారం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం ఆమె అధ్యక్షతన నిర్వహించారు. ఆసుపత్రి అభివృద్ధి, 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనుల పురోగతి, వైద్యులు-సిబ్బంది నియామకాలు, రోగులకు మెరుగైన వైద్య సేవలపై సమీక్షించారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, అందుబాటులో ఉన్న సౌకర్యాలు, మౌలిక వసతులపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రూ. 26 కోట్లతో నిర్మిస్తున్న 100 పడకల ఆసుపత్రి పనులను యుద్ధప్రాతిపదికన, నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని అధికారులను, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. నిర్మాణ పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. ఆసుపత్రికి అవసరమైన వైద్యులు, సిబ్బంది నియామకాల కోసం



తనవంతు కృషి చేస్తానని తెలిపారు. కోదాడను భవిష్యత్‌లో మెడికల్ హబ్‌గా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఆసుపత్రిని ఎన్ఏబీహెచ్ ప్రమాణాలకు అనుగుణంగా నిర్మించాలని సూచించారు. రోగులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడంతో పాటు పరిశుభ్రత, నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. మెయింటెనెన్స్ కోసం ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ రోగులకు నాణ్యమైన సేవలు అందించాలని స్పష్టం చేశారు. సిబ్బంది పూర్తిస్థాయిలో లేకపోయినా సేవల్లో నిర్లక్ష్యం ఉండకూడదన్నారు. రోగులకు అందుతున్న వైద్య సేవలపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని సూచించారు.



ఆసుపత్రి వ్యవహారాల్లో పూర్తి పారదర్శకత పాటించాలని అధికారులను ఆదేశించారు.

రేడియోగ్రాఫర్ కరుణాకర్‌కు సంతాపం

సమావేశం ప్రారంభానికి ముందు గుండెపోటుతో మృతి చెందిన రేడియోగ్రాఫర్ కరుణాకర్‌కు సంతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమబాబు, డీసీహెచ్ఎస్ వెంకటేశ్వర్లు, ఆర్ఎంవో సూర్యనారాయణ, ఆసుపత్రి సూపరింటెండెంట్ దశరథ్ నాయక్, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, తహసీల్దార్ సంతోష్‌కిరణ్, వైద్యులు, అధికారులు పాల్గొన్నారు.

పైసలు కొట్టు.. పెన్షన్ పట్టు!

మోతే మండలంలో కొత్త పెన్షన్ల దందాపై ఆరోపణలు..

పంచాయతీ కార్యదర్శుల సంతకాలు లేకుండానే ఆన్‌లైన్?

ఒక్కో దరఖాస్తుకు వేలల్లో వసూళ్లంటున్న బాధితులు..

ఎంక్వైరీ అధికారులపైనా ఆరోపణలు


మోతే, (సింగిడి): ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు పారదర్శకంగా అందాల్సి ఉండగా.. మోతే మండలంలో కొత్త పెన్షన్ల దరఖాస్తుల వ్యవహారంపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. "పైసలు ఇస్తే నిబంధనలు అవసరం లేదు.. నేరుగా ఆన్‌లైన్ చేస్తాం" అన్నట్లుగా వ్యవహారం సాగుతోందని పలువురు బాధితులు ఆరోపిస్తున్నారు. ఒక్కో దరఖాస్తుకు వేల రూపాయల్లో వసూళ్లు జరుగుతున్నాయని, అధికార పార్టీకి చెందిన కొందరు నాయకులు, మధ్యవర్తులు, మల్టీపర్పస్ వర్కర్ల ద్వారా దరఖాస్తులు సేకరించి ఆన్‌లైన్ చేస్తున్నారని మండలంలో ప్రచారం జరుగుతోంది.

పంచాయతీ కార్యదర్శుల సంతకం లేకుండానే ఆన్‌లైన్?

ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొత్త పెన్షన్ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హతలను నిర్ధారించడం, పంచాయతీ కార్యాలయంలో నమోదు చేయడం, సంబంధిత పంచాయతీ కార్యదర్శి పరిశీలన అనంతరం ప్రక్రియ ముందుకు సాగాల్సి ఉంటుంది. అయితే రావికుంట తండా సహా కొన్ని గ్రామాలకు చెందిన దరఖాస్తులను పంచాయతీ కార్యదర్శుల సంతకాలు లేకుండానే ఆన్‌లైన్ చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండల పరిషత్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న వినయ్ ఈ వ్యవహారంలో కీలకంగా వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. అర్హతల పరిశీలన పూర్తికాకముందే డబ్బులు తీసుకుని దరఖాస్తులను ఆన్‌లైన్ చేస్తున్నారని బాధితులు చెబుతున్నారు. అయితే ఈ ఆరోపణలపై సంబంధిత ఉద్యోగి వివరణ ప్రజలకు తెలియాల్సి ఉంది.

ఒక్కో దరఖాస్తుకు రేటు ఫిక్స్ చేశారా?

సిరికొండ, ఉర్లుగొండ, రావికుంట తండా తదితర



గ్రామాల నుంచి కొత్త పెన్షన్ల కోసం వచ్చిన దరఖాస్తుల్లో కొన్నింటిని వేల రూపాయలు తీసుకుని నేరుగా ఆన్‌లైన్ చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఒంటరి మహిళలు, వితంతువులు, వయస్సు తక్కువగా ఉన్నవారి పేర్లతో ఫేక్ అఫిడవిట్లు సృష్టించి కూడా దరఖాస్తులు చేయిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అర్హత లేని వారికి డబ్బులు తీసుకుని దరఖాస్తులు చేస్తే నిజంగా అర్హులైన లబ్ధిదారులకు అన్యాయం జరిగే ప్రమాదం ఉందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబాలకు కూడా పెన్షన్లా?

మరికొన్ని ప్రాంతాల్లో ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబాలకు చెందిన వ్యక్తుల పేర్లతో కొత్త పెన్షన్ల కోసం ఆన్‌లైన్ దరఖాస్తులు చేసినట్లు సమాచారం ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు. నిజంగా ఇలాంటి దరఖాస్తులు నమోదయ్యాయా? నమోదైతే వాటిని ఎవరు పరిశీలించారు? అర్హతలను ఏ విధంగా నిర్ధారించారు? అన్న ప్రశ్నలకు అధికారులు సమాధానం చెప్పాల్సి ఉంది. ఎంక్వైరీకి వచ్చిన అధికారులపైనా ఆరోపణలు,ఇదే సమయంలో పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి ఇళ్లకు క్షేత్రస్థాయి విచారణకు వస్తున్న కొందరు అధికారులపై కూడా వేల రూపాయలు డిమాండ్ చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దరఖాస్తు పరిశీలన కోసం డబ్బులు అడిగితే దానిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసే వ్యవస్థ ఏమిటి? ఇప్పటివరకు ఎన్ని ఫిర్యాదులు వచ్చాయి? వాటిపై ఎలాంటి చర్యలు తీసుకున్నారు? అనే విషయాలను అధికారులు వెల్లడించాల్సిన అవసరం ఉంది.

వ్యవస్థను పక్కనపెట్టి వ్యక్తిగత వ్యవస్థా?

పంచాయతీ కార్యదర్శుల స్థాయిలో పరిశీలన జరగాల్సిన దరఖాస్తులను వారి ప్రమేయం లేకుండానే ఆన్‌లైన్ చేస్తే, రేపు ఆ దరఖాస్తుల్లో అక్రమాలు బయటపడితే బాధ్యత ఎవరిది? పంచాయతీ కార్యదర్శుల సంతకాలు లేకుండా దరఖాస్తులు ఆన్‌లైన్ చేయడానికి ఎవరు అనుమతించారు? సంబంధిత లాగిన్‌ను ఎవరు ఉపయోగించారు? ఏ అధికారి ఆమోదించారు? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. తమకు తెలియకుండానే దరఖాస్తులు ఆన్‌లైన్ అవుతున్నాయంటూ కొందరు పంచాయతీ కార్యదర్శులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. తమ గ్రామానికి సంబంధించిన పెన్షన్ దరఖాస్తుల్లో అక్రమాలు జరిగితే భవిష్యత్తులో తమపై బాధ్యత పడుతుందనే ఆందోళన వారిలో వ్యక్తమవుతోంది.

అధికారుల అండ ఉందన్న ఆరోపణలపై విచారణ ఎప్పుడు?

ఈ వ్యవహారం వెనుక మండల స్థాయి అధికారి అండ ఉందన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. "కష్టపడి ఆన్‌లైన్ చేస్తున్నాడు.. ఎంతో కొంత తీసుకుంటే తప్పేంటి" అన్నట్టుగా ఒక అధికారి వ్యాఖ్యానించినట్లు స్థానికంగా ప్రచారం జరుగుతోంది. ఆ వ్యాఖ్య నిజమేనా? నిజమైతే దాని ఆధారంగా ఉద్యోగి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించేందుకు ప్రోత్సాహం లభించిందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో అవినీతిని అరికడతామని చెబుతున్న అధికారులు.. పెన్షన్ దరఖాస్తుల విషయంలో మాత్రం నిబంధనలు ఎందుకు పక్కనపెట్టబడుతున్నాయన్న ప్రశ్నకు సమాధానం చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆరోపణలు నిజమైతే బాధ్యులపై చర్యలు తీసుకోవడమే కాకుండా, ఇప్పటివరకు ఆన్‌లైన్ చేసిన దరఖాస్తులన్నింటినీ సమగ్రంగా పరిశీలించాల్సిన అవసరం ఉంది.

ఉన్నతాధికారులు స్పందించాల్సిందే

కొత్త పెన్షన్ల కోసం పేదలు అధికారుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి లేకుండా ప్రభుత్వం పారదర్శక విధానాన్ని అమలు చేస్తోంది. అలాంటి వ్యవస్థలో డబ్బులు ఇస్తేనే పని జరుగుతుందనే ఆరోపణలు రావడం ప్రభుత్వ యంత్రాంగానికే మచ్చ. మోతే మండలంలో ఇప్పటివరకు ఆన్‌లైన్ చేసిన కొత్త పెన్షన్ దరఖాస్తులపై ప్రత్యేక విచారణ చేపట్టాలి. పంచాయతీ కార్యదర్శుల సంతకాలు లేకుండా ఎన్ని దరఖాస్తులు ఆన్‌లైన్ అయ్యాయి? వాటిలో ఎన్ని అర్హత కలిగినవి? ఎవరెవరి లాగిన్‌ల ద్వారా

ప్రభాతనవ సింగిడి ప్రతి రంగూ ఓ నిజం Singidi

బుధవారం 30-9-2026

విద్యార్థులు నవీకరించిన విజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి

మాజీ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సి పార్థసారథి



నల్గొండ ప్రతినిది (సింగిడి):మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యా ర్థులకు నవీకరించిన జ్ఞానాన్ని అందిం చేం దుకు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (కృత్రిమ మేధస్సు) బాగా ఉపయోగపడు తుందని విశ్రాంత ఐఏఎస్ అధికారి, మాజీ రాష్ట్ర ఎన్ని కల కమిషనర్ సి. పార్థసారథి అన్నారు. మంగళవారం జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవర ణలో ఉన్న ఉదయాదిత్య భవన్లో ఎంఈఓ లు, స్కూల్ అసిస్టెంట్లు ,ఎమ్మార్పీలు, కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్ లకు ఉద్దేశించి" ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా మెరుగైన బోధన" పై ఏర్పాటు చేసిన వర్క్ షాప్ కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కాలానుగు ణంగా సాంకేతికత పెరుగుతూ వస్తున్నదని, అదే సమయంలో బోధించే విధానంలో కూడా మార్పులు వస్తున్నా యని, ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలి జెన్స్ వచ్చిన తర్వాత విద్యార్థులకు బోధించ డంలో ఉపాధ్యాయుల పాత్ర పై ఆలోచించా ల్సిన అవసరం ఉందన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ చాలా శక్తివంతమైన ఆయుధమని, దీన్ని ఎంత బాగా సద్వినియోగం చేసుకుంటే అంత ఫలితం ఉంటుందని, ఇది ఒక రకంగా చెప్పాలంటే మంచి సహాయకుడిగా పనిచే స్తుందని, వృత్తిలో ఆర్టిఫిషియల్ ఇంటెలి జెన్స్ ని ఎలా వాడుకోవాలో ఆలోచించాల్సి ఉందని అన్నా రు. ప్రస్తుతం ప్రతిరంగంలో,ప్రతిఒక్కరు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై ఆధారపడుతున్నారని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో విద్యార్థులకు మంచి విద్యను అందిం చడంతో పాటు, పాఠశాలల కు సంబంధిం చిన సమాచారాన్ని, నివేది కలను వేగంగా రూపొందించే అవకాశం ఉందన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కి పసివాడు మనసు తెలుసుకోవడం చాలా కష్టమని, కానీ ఉపాధ్యాయుడు పిల్లల మనసును బాగా అర్థం చేసుకుంటారని, ఇలాంటి పరిస్థితుల్లో ఉపాధ్యాయుల మేధస్సుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తోడైతే ఇంకా మంచి బోధనను అందించవచ్చన్నారు .సమాజాన్ని మార్చే శక్తి ఉపాధ్యాయులకు ఉంటుందని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై అవగాహన లేకపోతే ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ వచ్చినవారు ఎదుటి వ్యక్తులను మోసం చేసే అవకాశం ఉందని, వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని భవిష్యత్తు లో విద్యార్థులకు నవీకరించిన జ్ఞానాన్ని అందించే బాధ్యత ఉపాధ్యాయుల పై ఉందన్నారు. జిల్లా కలెక్టర్ బి. చంద్ర శేఖర్ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా ఉపాధ్యాయులు కూడా మారాల్సిన అవసరం ఉందని, ప్రతిరోజు బోధనతో పాటు, పాఠశాలకు సంబంధిం చిన వివిధ అంశాలతో పని భారం పెరు గుతున్నదని, ప్రత్యేకించి రిపోర్టు, ఎఫ్ఆర్ఎస్ ,అటెం డెన్స్, మిడ్ డే మీల్స్ ,ఫిజిక్స్ వాలా తదితర రిపోర్టుల తయారీకి ఏఐని ఎలా వినియో గించుకోవాలో ఉపాధ్యా యులు తెలుసుకో వాల్సిన అవసరం ఉంద న్నారు. తక్కువ సమయంలో ఎక్కువ పని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా చేయ వచ్చని, ఆర్టిఫి షియల్ ఇంటెలిజెన్స్ టూల్స్ ను వినియో గించుకొని ప్రతిరోజు కార్యక్ర మాలను సులభంగా చేసుకోవచ్చే ఆలోచిం చాల్సిన అవసరం ఉందని అన్నారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి సుశేందర్ రావు, ఎస్ సి ఈ ఆర్ టి రిసోర్స్ పర్సన్ లక్ష్మీనాదం, తదితరులు ఉన్నారు.

నల్గొండలో లీగల్ మెట్రాలజీ శాఖ తనిఖీలు

13 కేసులు నమోదు

జిల్లా లీగల్ మెట్రాలాజి అధికారిక. కె. శ్రీనివాసులు



నల్లగొండ ప్రతినిది (సింగిడి):నల్గొండ పట్టణంలోని వివిధ కూరగాయల దుకాణాలు, ఇనుము/హార్డ్వేర్ దుకాణాలు మరియు శానిటరీ దుకాణాలలో జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి శ్రీనివాసులు ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో జిల్లా లీగల్ టెక్నికల్ అసిస్టెంట్ కె . వెంకటేశ్వర్లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. తనిఖీల సందర్భంగా ఆయా వ్యాపార సంస్థలలో వినియోగిస్తున్న తూకాలు మరియు కొలతల పరికరాల ధృవీకరణ, స్టాంపింగ్ చెల్లుబాటు, తూకాలు కొలతల ఖచ్చితత్వం, ప్యాకేజ్డ్ వస్తువులపై తప్పనిసరిగా ప్రకటించాల్సిన వివరాలు తదితర అంశాలను పరిశీలించారు. తనిఖీలలో లీగల్ మెట్రోలజీ యాక్ట్ , 2009 ప్యాకేజ్డ్ కామడిటీస్ రూల్స్ నిబంధనలను ఉల్లంఘించి నట్లు గుర్తించిన వ్యాపార సంస్థలపై మొత్తం 13 కేసులు నమోదు చేయడం జరిగింది. సంబంధిత కేసుల్లో నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు చేపట్టబడతాయి. వ్యాపారులు తూకాలు కొలతల పరికరాలను నిర్ణీత కాలవ్యవధిలో ధృవీకరించించుకొని, చెల్లుబాటు అయ్యే స్టాంపింగ్‌తో మాత్రమే వినియోగించాలని, అలాగే ప్యాకేజ్డ్ వస్తువుల విషయంలో చట్టపరంగా నిర్దేశించిన అన్ని వివరాలను తప్పనిసరిగా ప్రకటించాలని సూచించారు. వినియోగదారుల ప్రయోజనాల పరిరక్షణకు లీగల్ మెట్రాలజీ శాఖ ఆధ్వర్యంలో తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.

కరీంనగర్ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం

నేడు నూతన సమీకృత కలెక్టరేట్ ప్రారంభం

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

తెలంగాణ పబ్లిక్ పాఠశాలల నిర్మాణానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్





కరీంనగర్,(సింగిడి): నూతనంగా నిర్మించిన కరీంనగర్ జిల్లా సమీకృత కలెక్టరేట్ భవనాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం ప్రారంభించనున్న నేపథ్యంలో పర్యటన ఏర్పాట్లపై రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్ పరిసరాల పరిశుభ్రత, అలంకరణ, వాహనాల నిలుపుదల, భద్రత తదితర ఏర్పాట్లపై సూచనలు చేశారు. హెలిప్యాడ్‌ను పరిశీలించి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా కలెక్టరేట్ ఎదుట తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించి, నూతన భవనాన్ని ప్రారంభిస్తారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, కలెక్టర్‌ను వారి స్థానంలో ఆసీనులను చేసి అధికారికంగా బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం జిల్లా సమగ్ర అభివృద్ధిపై అధికారులతో సమీక్ష నిర్వహించి, తెలంగాణ పబ్లిక్ పాఠశాలలు, పట్టణ అభివృద్ధి తదితర పనులకు శంకుస్థాపనలు చేస్తారు. ప్రజాప్రతినిధులు, ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరిస్తారు.కరీంనగర్ అభివృద్ధికి ప్రజాపాలన ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. విద్య, వైద్యం, సాగునీరు, మౌలిక వసతులు, సంక్షేమ రంగాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. శాతవాహన విశ్వవిద్యాలయంలో ఉపకులపతి నియామకంతో పాటు న్యాయ, ఫార్మసీ, ఇంజినీరింగ్ విద్యా అవకాశాలను పెంచామని చెప్పారు. సమగ్ర పాఠశాలలు, తెలంగాణ పబ్లిక్ పాఠశాలల నిర్మాణానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాల పరిమితి పెంపు, ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి, రేషన్ కార్డులు, సన్నబియ్యం, రైతు భరోసా, రైతులకు బోనస్, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ వంటి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. నిరుద్యోగులకు 70 వేలకు పైగా ఉద్యోగ నియామకాలు చేపట్టామని, విద్యార్థుల సంక్షేమం కోసం వసతి గృహాల్లో భోజన, సౌందర్య భత్యాలను పెంచామని పేర్కొన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి తెలిపారు. ఎల్లంపల్లి, లోయర్ మానేరు, మిడ్ మానేరు, అప్పర్ మానేరు, గౌరవెల్లి తదితర ప్రాజెక్టుల పురోగతిపై దృష్టి పెట్టామని చెప్పారు. గౌరవెల్లి ప్రాజెక్టు భూసేకరణకు రూ. 250 కోట్లు కేటాయించామని, మిడ్ మానేరు ప్రాజెక్టు నిర్వాసితుల పెండింగ్ సమస్యల పరిష్కారానికి నిధులు విడుదల చేసినట్లు వెల్లడించారు. మానేరు నది తీర అభివృద్ధి, చెత్త నిల్వ కేంద్రం, కరీంనగర్ వలయ రహదారి వంటి కీలక అంశాలపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారని మంత్రి తెలిపారు. వ్యవసాయం, పరిశ్రమలు, విద్య, వైద్య రంగాల్లో జిల్లాను మరింత అభివృద్ధి చేసేందుకు ప్రజాప్రతినిధుల సమన్వయంతో కృషి చేస్తామని అన్నారు.కరీంనగర్ పర్యటన అనంతరం ముఖ్యమంత్రి సిరిసిల్లకు వెళ్లి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి పాదయాత్ర నిర్వహించి, అనంతరం బహిరంగ సభలో పాల్గొంటారు. నేతన్నల సమస్యలు, పాత బకాయిల చెల్లింపుతో పాటు చేనేత, మరమగ్గాల రంగానికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇవ్వనున్నారు.సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం,కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు, కాపు సంఘం రాష్ట్ర చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, సూడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి,ఆర్టీఏ మెంబర్ పడాల రాహుల్,మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నర్సయ్య, సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు అంజన్ కుమార్, ప్రజాప్రతినిధులు, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల హక్కుల కోసం అక్టోబర్ 2న నిరసనలు

టీయూడబ్ల్యూజే(ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు డి.మాధవరావు



వనపర్తి ప్రతినిధి, (సింగిడి):: జర్నలిస్టుల హక్కుల కోసం అక్టోబర్ 2న నిరసన తెలపడం జరుగుతుందని టియుడ బ్ల్యూజే (ఐజేయు)జిల్లా అధ్యక్షుడుడి.మాధవరావు చెప్పారు. జర్నలిస్టుల హక్కులు, భద్రత, సామాజిక, ఆర్థిక సంక్షేమం కోసం ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయూ) పిలుపు మేరకు అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా 'డిమాండ్ల దినోత్సవం' నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. మంగళవారం జిల్లా కార్యదర్శి బి.రాజు ఆధ్వర్యంలో వనపర్తి కలెక్టర్ సముదాయ భవనంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడారు. తెలంగాణలోని అన్ని జిల్లా కేంద్రాల్లో గాంధీ విగ్రహాల వద్ద జర్నలిస్టులు నిరసన కార్యక్రమాలు చేపట్టి అనంతరం కలెక్టర్లు, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు అందజేయా లని ఆయన కోరారు. వనపర్తి జిల్లా కేంద్రంలో నిర్వహించే కార్యక్రమంలో జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు. మీడి యా రంగంలో చోటుచేసుకున్న మార్పులకు అనుగుణంగా నూతన మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని, జర్నలిస్టుల భద్రత కోసం ప్రత్యేక జాతీయ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు గతంలో చట్టబద్ధంగా కల్పించిన ఉద్యోగ భద్రత, సేవా నిబంధనలు, వేత నాలు, ఫిర్యా దుల పరిష్కారానికి సంబంధించిన హక్కుల ను పునరుద్ధరించాలని కోరారు. జర్నలిస్టులు, జర్నలిస్టేతర మీడియా సిబ్బందికి ప్రస్తుత జీవన వ్యయానికి అనుగుణంగా వేతనాలు కల్పించేందుకు కొత్త వేజ్ బోర్డు ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇళ్లు మంజూరు చేయాలని, ఉద్యోగులకు అంది స్తున్న తరహాలో జర్నలిస్టులకు హెల్త్ కార్డు లు ఇచ్చి నగదు రహిత వైద్య చికిత్స సౌకర్యం కల్పించాలని కోరారు. వనపర్తి జిల్లాలో అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఆరోగ్య సదుపాయాలు కల్పించడంతో పాటు అక్రిడిటేషన్ కార్డులు, గుర్తింపు కార్డులు, విధి నిర్వహణకు అవసరమైన సౌకర్యాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని మాధవరావు కోరారు. అక్టోబర్ 2న జరిగే నిరసనలో జర్నలిస్టులు, ప్రెస్‌క్లబ్‌లు, పౌర సమాజ ప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ పత్రిక సమావేశంలో ఉపాధ్యక్షుడు కమల్ రెహమాన్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి నరసింహ రాజు, పట్టణ అధ్యక్షుడుతైలం అరుణ్‌రాజ్,యూనియన్ సభ్యులు ముంత రవి, జియా, ముక్తార్, చంద్రమౌళి, నరేష్, చాంద్ పాషా, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్ స్పెషల్ ఆఫీసర్ పై కలెక్టర్ ఆగ్రహం

మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలనీ సూచన

విద్యార్థులు అన్నీ సబ్జెక్ట్ ల మీద దృష్టి పెట్టాలి

లక్ష్మీ బజారు లోని అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్





హన్మకొండ,(సింగిడి): హాస్టల్ లో విద్యార్థుల కు మెరుగైన వసతులు ఉండాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అధికారులను ఆదేశిం చారు. మంగళవారం హనుమకొండ లక్ష్మీ బజారు లోని అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ ఆకస్మిక తనిఖీలో భాగంగా అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలోని కిచెన్ రూమ్ ను పరిశీలిం చారు. విద్యార్థులకు తయారు చేస్తున్న వంట పదార్థాలను తనిఖీ చేశారు. వంట గదిలోని నిత్యావసరాలు, కూరగాయలను పరిశీలించారు. విద్యార్థులకు ప్రతిరోజు అందించే మెనూ చార్ట్ ని పరిశీలించారు. అనంతరం 5, 6వ తరగతి విద్యార్థుల దగ్గరికి వెళ్లి మంగళవారం పెట్టిన బ్రేక్ ఫాస్ట్ గురించి ఆరా తీశారు. స్నాక్స్, గుడ్లు పెడుతున్నారా అని, అలాగే టీచర్స్ వస్తున్నారా అని కలెక్టర్ విద్యార్థులను అడిగితెలుసుకున్నారు. సబ్జెక్టులకు సంబంధించి వివరాలను విద్యార్థులను అడిగి వారి అభ్యసన సామర్థ్యాలను కలెక్టర్ పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం తయారు చేయ నందుకు అలాగే క్లాస్ రూమ్ లో ఫ్యాన్ రిపేర్ చేయించ నందుకు హాస్టల్ స్పెషల్ ఆఫీసర్ ను కలెక్టర్ మందలిం చారు. చివరగా విద్యార్థులకు సంబంధించిన టాయిలెట్స్, డార్ మెంట్రీ ను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెట్టాలన్నారు. ప్రతి పూట నాణ్యమైన భోజనం అందించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. వంట తయారీలో నాణ్యమైన నిత్యావసర వస్తువులను, తాజా కూరగాయలను వినియోగించాలన్నారు. విద్యార్థులకు అందించే టిఫిన్, స్నాక్స్, లంచ్, డిన్నర్ ఏ సమయం లో పెట్టాల్సిన వాటిని సమయానుకూలంగా పెట్టాలని తెలిపారు. విద్యార్థులకు అందించే భోజన పదార్థాలు నాణ్యతగా, పరిశుభ్ర వాతావరణంలో అందించాలన్నారు. తరగతి గదులు అన్ని కూడా పరిశుభ్రంగా, విద్యార్థులకు అనుకూలమైనవిగా ఉండాలన్నారు. విద్యార్థి దశ ఎంతో కీలకమైనదని, ఈ దశలో నేర్చుకున్నవి భవిష్యత్ జీవితంలో స్థిరపడడానికి దోహదపడుతాయని పేర్కొన్నారు. విద్యార్థులకు ఇబ్బంది కలిగేలా పని చేస్తే చర్యలు తప్పవని స్పెషల్ ఆఫీసర్ దీప ని కలెక్టర్ హెచ్చరించారు.

దివ్యాంగుల కళ్ళల్లో ఆనందం నింపిన విద్యార్థులు



వనపర్తి ప్రతినిధి,(సింగిడి): వనపర్తి జిల్లా కేంద్రంలోని రేడియంట్ హైస్కూల్, తిరుమల హిల్స్ విద్యార్థులు దివ్యాంగుల కోసం విరాళాలు సేకరించి మానవత్వాన్ని చాటుకున్నారని సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్, పరవస్తు సొసైటీ స్టేట్ కో-ఆర్డినేటర్ గద్దె భాస్కర్ అన్నారు. శనివారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన అభినం దన సభలో ఆయన ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు తమ పాకెట్ మనీ, ఇంటింటికి తిరిగి సేకరించిన ఆర్థిక సహాయాన్ని దివ్యాంగులకు అందించడం నిజంగా అభినందనీయమని అన్నారు. ఆర్థిక సహాయాన్ని చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, పతకాలు అందచేశారు. సమాజ సేవకు ముందుకొ చ్చిన విద్యార్థులందరికీ మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు. పుస్తకాలకే పరిమితం కాకుండా మానవత్వాన్ని చూపిన విద్యార్థులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. మానవ సేవే మాధవ సేవ అని, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కౌసల్య భాస్కర్, ప్రిన్సిపాల్ ఉప్పరి తిరుమలేష్, వైస్ ప్రిన్సిపాల్ బి.రాము, ఎకో క్లబ్ కన్వీనర్ శృతి, ఉపాధ్యాయులు రాహుల్, శాంతయ్య, శ్రీనివాస్, అఖిల్, పీఈటీ వెంకటేష్, మల్లేష్, ఖదిరున్నిసా, రామేశ్వరి, గీతా, రజిత, శ్వేత, సరోజ, సాత్విక, జరీనా, తల్లిదండ్రులు, విద్యార్థులు, సాహితీ కళా వేదిక సభ్యులు తదితరులు పాల్గొన్నారు



చాకలి ఐలమ్మ పోరాటం నేటి తరానికి అనుసరణీయం

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి





పటాన్చెరు, (సింగిడి): తెలంగాణ రైతాంగ విప్లవాగ్ని చాకలి ఐలమ్మ పోరాటం నేటి తరా లకు అనుసరణీయమని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. చాకలి ఐలమ్మ జయం తి పురస్కరించుకొని.. పటాన్చెరు డివిజన్ పరిధిలోని రజక సంఘం భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో జరిగిన సాయుధ రైతాంగ పోరాటంలో ఐలమ్మ కీలక పాత్ర పోషించారని అన్నారు. నేటి తరానికి వారి చరిత్రను తెలిపేలా మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఐలమ్మ స్ఫూర్తితోనే తెలంగాణ ఉద్యమం సాగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు నర్రా బిక్షపతి, వెంకటేష్, రజక సంఘం అధ్యక్షులు మహేష్, తదితరులు పాల్గొన్నారు.

గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదును విజయవంతం చేయాలి

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరీ సతీష్



రాజేంద్రనగర్,(సింగిడి): తెలంగాణ రాష్ట్రంలో ఖాళీ కాబోతున్న మహబూబ్ నగర్ రంగారెడ్డి – హైదరాబాద్, వరంగల్ – ఖమ్మం – నల్గొండ గ్రాడ్యుయేట్ శాసనమండలి నియోజకవర్గాల స్థానాలకు సంబంధించి అర్హులైన పట్టభద్రులందరూ ఓటర్లుగా నమోదు చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరీ సతీష్ పిలుపునిచ్చారు. శనివారం నాన్సింగిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో , విద్యాసంస్థల యాజమాన్య సంఘాల ప్రతినిధులతో కలిసి ఆయన మాట్లాడుతూ గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు ప్రక్రియ ఈ నెల 28 నుంచి వచ్చే నవంబర్ 6వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు.డిగ్రీ, బీటెక్, తత్సమానమైన గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి, 2023 కంటే ముందు ఉత్తీర్ణులైన అభ్యర్థులందరూ ఓటరుగా నమోదు చేసుకోవడానికి అర్హులన్నారు. ఆదివారం నిర్వహించే నిర్వహించే సమావేశానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్ మంత్రి శ్రీధర్ బాబు, మహబూబ్ నగర్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి రాజనర్సింహ, హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ , ఎమ్మెల్యేలు,డీసీసీ అధ్యక్షుల భాగస్వామ్యంతో ప్రత్యేక సమావేశం నిర్వహించబడుతుంది అని అన్నారు.గ్రాడ్యుయేట్లు పెద్ద ఎత్తున స్పందించి నమోదు ప్రక్రియను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల ప్రతినిధులు తెలంగాణ ప్రైవేట్ జూనియర్ కళాశాల ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, ముస్లిం మైనార్టీ రాష్ట్ర అధ్యక్షులు, ట్రెజరరీ పార్థసారథి, మహబూబ్ నగర్, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల అధ్యక్షులు పాల్గొన్నారు.

డబుల్ ఇస్మార్ట్‌తో 35 కోట్ల నష్టం





డబుల్ ఇస్మార్ట్ సినిమా డిస్ట్రిబ్యూషన్ సమయంలో ఎదురైన ఆర్థిక సవాళ్లు మరియు మానసిక ఒత్తిళ్ల గురించి చైతన్య రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. పూరీ జగన్నాథ్, చార్మిల మాటలు నమ్మి సహకరించామని, కానీ సినిమా విడుదలయ్యాక తమను పూర్తిగా పక్కన పెట్టారని హనుమాన్ సినిమా నిర్మాత చైతన్య రెడ్డి ఆరోపించారు. ఈ పరిణామాల వల్ల తీవ్ర డిప్రెషన్‌కు గురై పరిశ్రమ నుంచి వైదొలగాలని కూడా భావించినట్లు చెప్పారు.అయినప్పటికీ, నటుడు సాయి దుర్గా తేజ్, కుటుంబ సభ్యుల మద్దతుతో ఆ కష్టకాలం నుంచి బయటపడ్డామని ఆమె తెలిపారు. పరిశ్రమలో ఇతరులు ఇటువంటి సమస్యలను ఎదుర్కోకూడదనే ఉద్దేశంతోనే ప్రొడ్యూసర్ కౌన్సిల్ ఎలక్షన్స్‌లో కూడా పోటీ చేసినట్లు స్పష్టం చేశారు. బాధితులకు న్యాయం జరగాలనేదే తమ ప్రధాన ఆకాంక్ష అని పేర్కొన్నారు. ఆమె హిట్ టీవీ మీడియాతో మాట్లాడుతూ.. ప్రైమ్ షో బ్యానర్ కేవలం సినిమాల నిర్మాణమే కాదు.. డిస్ట్రిబ్యూషన్ రంగంలో కూడా యాక్టివ్‌గా ఉన్నాం. హనుమాన్ సినిమా తర్వాత మేము డబుల్ ఇస్మార్ట్ మూవీ రిలీజ్ చేయాలని నిర్ణయం తీసుకొన్నాం. అయితే పూరి జగన్నాథ్, చార్మీ రిక్వెస్ట్ మేరకు నిర్మాత నిరంజన్ రెడ్డి సినిమాను చంపకూడదు అనే ఉద్దేశంతో ఆ సినిమా తీసుకొన్నాం. డబుల్ ఇస్మార్ట్ సినిమా డిస్ట్రిబ్యూషన్ విషయంలో మా మధ్య ఓ అగ్రిమెంట్ జరిగింది. వారి పాత సినిమాలకు సంబంధించిన ఆర్థిక వ్యవహారాల్లో ఏమైనా సమస్యలు తలెత్తితే వారే అడ్జస్ట్ చేయాలి అని ఒప్పందం జరిగింది అని తెలిపారు. అయితే డబుల్ ఇస్మార్ట్ ఆగస్టు 15వ తేదీన రిలీజ్ డేట్ పెట్టారు. మా అగ్రిమెంట్ చేసుకొన్న ప్రకారం.. ఎలాంటి సమస్య వచ్చినా మేము సపోర్ట్ చేస్తామని చెప్పారు. కానీ ఆగస్టు 10వ తేదీ వరకు కూడా డిస్ట్రిబ్యూటర్లు పాత సినిమా డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. సినిమా రిలీజ్‌కు సమస్యలు ఏర్పడ్డాయి. దాదాపు 25 కోట్ల రూపాయలు అప్పటికే చెల్లించాం. అయినప్పటికీ ఆ సినిమా నుంచి తప్పుకోవాలని డిసైడ్ అయ్యాం. ఆ సమయంలో మీరు చెల్లించిన డబ్బుకు ఏదో ఒక ఏరియా సర్దుబాటు చేసుకోమని సలహా ఇచ్చారు. దాంతో నేను ఆ సినిమా డిస్ట్రిబ్యూషన్ నుంచి తప్పుకోవాలని నిర్ణయించుకొన్నాం. కానీ ప్రతీ రోజు పూరీ, చార్మీ ఫోన్ చేసి గంటపాటు మమ్మల్ని కన్విన్స్ చేసే ప్రయత్నం చేశారు. మీరు సినిమాను రిలీజ్ చేయకపోతే మా చచ్చిపోవాల్సిందే. మా జీవితాలు నాశనం అవుతాయి. ఇక మేము సినిమాలు చేయలేని పరిస్థితి అంటూ నిరంజన్‌ను ఉక్కిరి బిక్కిరి చేశారు. అయితే నిరంజన్ రెడ్డి నాకు కాల్ చేస్తే.. నేను సినిమాకు డబ్బు ఇవ్వను, చెక్‌పైనా సంతకాలు పెట్టనని చెబితే.. అప్పుడు ఆగస్టు 13వ తేదీన చార్మీ కాల్ చేసింది. ఈ సినిమా రిలీజ్‌కు ఎలాంటి సమస్య వచ్చిన మా తల తాకట్టు పెడుతాం. మీరు కాదంటే మేము చచ్చిపోవడమే ఉంటుందని అన్నారు. అయినా వ

ప్రభాతనవ సింగిడి ప్రతి రంగూ ఓ నిజం
Singidi
బుధవారం 30-9-2026

వీరనారి ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం

ఐలమ్మ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు





సుల్తానాబాద్, (సింగిడి): తెలంగాణ మట్టి ఆత్మగౌరవానికి, వీరత్వానికి ని లువెత్తు నిదర్శనం వీరనారి చాకలి ఐలమ్మ అని పలువురు రాజకీయ పార్టీల నాయకులు, రజక సంఘం నాయకులు కొనియాడారు. ఆమె ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపుని చ్చారు. చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించు కొని శనివారం సుల్తానాబాద్ పట్టణంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న ఐలమ్మ విగ్రహానికి వివిధ రాజకీయ పార్టీల నాయకులు, రజక సంఘం ప్రతి నిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దొరల అరాచకాలు, భూస్వామ్య దోపిడీకి వ్యతి రేకంగా చాకలి ఐలమ్మ సాగించిన వీరోచిత పోరా టం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పే ర్కొన్నారు. తన భూమి, తన హక్కుల కోసం ఆమె చేసిన పోరాటం తరతరాలకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. మహిళల హక్కుల, ఆత్మగౌర వం కోసం ఆమె చూపిన మార్గంలో నేటి తరం ముం దుకు సాగాలని సూచించారు.. ఈ కార్య క్రమంలో మండల అధ్యక్షుడు నిట్టూరి శ్రీనివాస్, పట్టణ అ ధ్యక్షుడు మైసయ్య, దీపక్ శ్రీనివాస్ రాజు నిఖిల్ నీరజ్ సాయి సతీష్ అని బుద్ధలు శాతాల శివ తో పాటు సుల్తానాబాద్ పట్టణ, మండల రజక సం ఘం నాయకులతో పాటు కాంగ్రెస్, బీజేపీ నాయ కులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, పలువురు అధి కారులు తదితరులు పాల్గొన్నారు.

మైదానంలో మెరిస్తే.. భవిష్యత్తు వెలుగే

మేయర్ దర్ని మధుకర్



మంచిర్యాల, (సింగిడి): చదువుతో పాటు క్రీడలకూ సమాన ప్రాధాన్యం కల్పించినప్పుడే విద్యార్థుల్లో సమగ్ర వికాసం సాధ్యమవుతుందని మంచి ర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్ అన్నారు. పాఠశాల స్థాయిలోనే క్రీడా ప్రతిభను గుర్తించి, సరైన ప్రోత్సాహం అందిస్తే జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించే క్రీడాకారులు తయారవుతారని పేర్కొన్నారు. మంచిర్యాల జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జోనల్ లెవెల్ సెలెక్షన్స్, టోర్నమెంట్‌ను మేయర్ దర్ని మధుకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ క్రీడాంశాల్లో పాల్గొనే విద్యార్థులను పరిచయం చేసుకుని, పోటీలను ప్రారంభించారు. క్రీడలు కేవలం శారీరక దారుఢ్యానికే పరిమితం కావని, విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదల, నాయకత్వ లక్షణా లను పెంపొందిస్తాయని మేయర్ తెలిపారు. గెలుపోట ములను సమానంగా స్వీకరించే మనస్తత్వం కూడా క్రీడల ద్వారానే అలవడుతుందన్నారు. పాఠశాలల్లో క్రీడలకు మరింత ప్రాధాన్యం పెరగాల్సిన అవసరం ఉందని సూచించారు. పాఠశాల స్థాయి పోటీలు విద్యార్థుల్లోని ప్రతిభను గుర్తించేందుకు కీలక వేదికలుగా నిలుస్తాయని నిర్వాహకులు తెలిపారు. ఇలాంటి సెలెక్షన్స్ ద్వారా ప్రతిభావంతులను గుర్తించి తదుపరి స్థాయి పోటీలకు ఎంపిక చేసే అవకాశం ఉంటుంది. అయితే ఎంపికతోనే బాధ్యత ముగియకుండా, శిక్షణ, అవసరమైన క్రీడా సామగ్రి, మైదానాలు, నిపుణుల మార్గదర్శకత్వం అందితే మరింత మంది విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగే అవకాశం ఉంటుంది. చదువులో ప్రతిభ చూపే విద్యార్థులను ఎలా ప్రోత్సహిస్తున్నామో.. క్రీడల్లో ప్రతిభ కనబరిచే విద్యార్థులనూ అదే స్థాయిలో ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఎంతో మంది విద్యార్థుల్లో ప్రతిభ ఉన్నప్పటికీ సరైన వేదిక, శిక్షణ లేక వెలుగులోకి రాకుండా పోతున్న పరిస్థితులు ఉన్నాయి. అలాంటి ప్రతిభను గుర్తించేందుకు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వహించే పోటీలు దోహదపడతాయి. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కర్రె శ్రీనివాస్, తాళ్ల సంపత్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, పత్తి వెంకటేష్ అట్కపురం సతీష్, అంగడి రాజేష్, భీమిని రాజేష్, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ప్రతినిధులు, వ్యాయామ ఉపాధ్యాయులు, కోచ్‌లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ పోరాటాలు ఆదర్శనీయం

కలెక్టర్ కె.హరిత





కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి,(సింగిడి): అన్యాయాలను ఎదిరించి బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ జీవితం, పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. శనివారం జిల్లాకేంద్రం లోని సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ జయంతి వేడుకలకు ఆమె హాజరయ్యారు. అదనపు కలెక్టర్లు యువరాజ్ మర్మాట్, ఎం.డేవిడ్, జిల్లా రెవెన్యూ అధికారి దాసరి వేణు, ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇరుకుల్ల మంగలతో కలిసి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సామాన్య కుటుంబంలో జన్మించిన చాకలి ఐలమ్మ తన కు ఎదురైన అవమానాలు, నష్టాలను అధిగమించి భూస్వాములు, రజాకార్లకు వ్యతిరేకంగా వీరోచితంగా పోరాడారని తెలిపారు. ఐలమ్మ ఏ ఒక్క వర్గానికో పరిమితం కాదని, అన్ని వర్గాల హక్కుల కోసం పోరాడి న మహనీయురాలని పేర్కొన్నారు. ఆమె స్ఫూర్తితో బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. మహనీయుల జయంతి, వర్ధంతి కార్యక్రమాల్లో అన్ని వర్గాల ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. విద్యతోనే సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగవచ్చని, బడుగు, బలహీన వర్గాల వారు తమ పిల్లలను ఉన్నతంగా చదివించాలని సూచించారు. జిల్లా కేంద్రంలో కమ్యూనిటీ హాలు, చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటుకు ప్రభుత్వానికి నివేదికలు సమర్పిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి నదీమ్, రజక సంఘం ప్రతినిధులు కర్రల మల్లయ్య, రాజేశ్వర్, చంద్రగిరి విలాస్, కడత సాయి, బీసీ సంఘాల ప్రతినిధులు రూప్‌నార్ రమేష్, మారుతి, శంకర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రైతులే కేంద్రంగా..పీఏసీఎస్ పాలన

ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు



మంచిర్యాల, (సింగిడి): రైతుల అవసరాలను గుర్తించి వారికి అండగా నిలవడంతోపాటు సహకార రంగాన్ని మరింత బలోపేతం చేయాల్సిన బాధ్యత పీఏసీఎస్ (ప్రాథమిక వ్యవసా య సహకార సంఘం) నూతన పాలక వర్గంపై ఉందని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్‌రావు అన్నారు. రైతులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించే దిశగా సహకా ర స్ఫూర్తితో పనిచేయాలని సూచించారు. హాజీపూర్ మండలం కర్ణమామిడి గ్రామంలోని కమ్యూనిటీ హాల్‌లో కర్ణ మామిడి పీఏసీఎస్ చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్‌రావు హాజరై నూతన పాలక వర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారిని శాలువాలతో సన్మా నించారు. పీఏసీఎస్‌లు కేవలం పరిపాల నా సంస్థలుగా కాకుండా రైతులకు అవసరమైన సేవలను అందించే వేదిక లుగా పనిచేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే పేర్కొ న్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో సహకార సంఘాలకు కీలక పాత్ర ఉందని, రైతుల సమస్యలు, అవస రాలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచిం చారు. రైతుల ప్రయోజనాలను ప్రాధా న్యంగా తీసుకుని పారదర్శకంగా, సమ న్వయంతో ముందుకు సాగాలని నూతన పాలకవర్గానికి సూచించారు. కార్యక్ర మం అనంతరం గ్రామ నాయకులు, ప్రజలు కర్ణమామిడి కమ్యూనిటీ హాల్‌కు అవసరమైన మౌలిక వసతుల కల్పన కోసం నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై వెంటనే స్పందించిన ప్రేమ్ సాగర్‌రావు నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. దీంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. పీఏసీఎస్ పాలకవర్గం మారడంతో పాటు రైతుల ఆశలు కూడా పెరిగాయి. సహకార రంగం లక్ష్యాలకు అనుగుణంగా పనిచేస్తూ రైతులకు సేవలు అందించడం, వారి అవసరాలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవడం, గ్రామీణాభివృద్ధికి సహకరించడం నూత న పాలకవర్గం ముందున్నప్రధాన బాధ్యతగా నిలుస్తోంది. కార్యక్రమంలో సర్పం చ్ బొడ్డు భూమయ్య, మంచిర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ రామగిరి బానేష్, పడ్తనపల్లి పీఏసీఎస్ చైర్మన్, హాజీపూర్ మండల అధ్యక్షుడు తోట రవి, మంచిర్యా ల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జాలే రాయ లింగు, మంచిర్యాల జిల్లా ఆర్‌జీపీఆర్ ఎస్ అధ్యక్షుడు గడ్డం త్రిమూర్తి, జిల్లా ఓబీసీ చైర్మన్ వొడ్డే రాజమౌళి పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే లక్ష్యం

సహకార సంఘం... అభివృద్ధికి బాటలు..

చిన్నకలువల సహకార సంఘం నూతన చైర్మన్ మురళీధర్ రావు హామీ

రైతులకు మరిన్ని సేవలు గోదాములు, ఫంక్షన్ హాల్

మినీ పాల కేంద్రం ఏర్పాటు దిశగా అడుగులు



సుల్తానాబాద్, (సింగిడి): రైతుల సంక్షేమమే లక్ష్యంగా చిన్నకలువల ప్రాథ మిక వ్యవసాయ సహకార సంఘాన్ని మరింత అ భివృద్ధి పథంలో నడిపిస్తామని నూతన చైర్మన్ గౌరవెల్లి మురళీధర్ రావు తెలిపారు. రైతులకు మెరుగైన సేవలు అందించడంతోపాటు, సంఘ పరిధిలో కొత్త వ్యాపారాలు ప్రారంభించి ఆదా యాన్ని పెంచేందుకు కృషి చేస్తామని పేర్కొన్నా రు.సుల్తానాబాద్ మండలం చిన్నకలువల ప్రాథమిక వ్యవసాయసహకారసంఘసమావేశం చైర్మన్ గౌరవెల్లి మురళీధర్‌రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్యగౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా సంఘ కార్యదర్శి వి. రమేష్ ముఖ్య అతిథులను శాలువాలతో సత్కరించారు. అనంతరం సంఘం జమా ఖర్చులు, ఆస్తులు, అప్పులు, 2025--26 ఆర్థిక సంవత్సరపు ఆడిట్ నివేదికలు, రుణాల వసూళ్ల శాతం, రైతులకు అందించిన రుణాలు, నిల్వల వివరాలను కా ర్యదర్శి సభలో చదివి వినిపించారు. హాజరైన సభ్యుల సమక్షంలో నివేదికలను ఆమోదించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు, నూతన చైర్మన్ మాట్లాడుతూ గత పాలకవర్గాల నిర్ణయా లతో సహకార సంఘం గణనీయంగా అభివృద్ధి చెందిందన్నారు. సంఘ పరిధిలోని గ్రామాల్లో గోదాముల నిర్మాణం, పెట్రోల్ బంకు ఏర్పాటు వంటి కార్యక్రమాలు చేపట్టి రైతులకు సకాలంలో సేవలు అందించారని గుర్తుచేశారు.ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమ ణారా వు ఆశీస్సులతో నూతనంగా బాధ్యతలు చేపట్టిన చైర్మన్ మురళీధర్ రావు, పాలకవర్గ సభ్యులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. తమపై ఉంచి న నమ్మకాన్ని నిలబెట్టు కుంటూ రైతులకు రుణా లు, ఎరువుల విక్రయాలు మరింత సులభతరం చేస్తామని హామీ ఇచ్చారు. సంఘాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే సహకారంతో ముందుకు సాగుతామని పేర్కొన్నారు.

రైతులకు మరిన్ని సౌకర్యాలు...

చిన్నకలువల గ్రామంలో రైతులకు అందుబాటులో ఉండేలా జిల్లా సహకార కేంద్ర బ్యాంకు సహకారం తో ఫంక్షన్ హాల్ నిర్మాణానికి కృషి చేస్తామని చైర్మన్ తెలిపారు. అలాగే సంఘంలో బంగారు రుణాల కోసం లాకర్ సౌకర్యం కల్పించడంతో పాటు, చిన్నబొంకూరులో మినీ పాల కేంద్రం ఏ ర్పాటు చేయనున్నట్లు వెల్లడిం చారు. రైతులకు ఉప యోగపడే కొత్త వ్యాపా రాలను ప్రారంభించి సంఘ ఆదాయాన్ని పెంచుతామని చెప్పారు .అనంతరం నూతన చైర్మన్ మురళీధర్ రావు, పాలకవర్గ సభ్యులను శాలువాలతో సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్లు చిలుక సతీష్, సామ రాజేశ్వర్ రెడ్డి, సంఘ పరి ధిలోని గ్రామాల సర్పంచులు ఏరుకొండ ప్రవంతి రమేష్, మేకల పోచాలు, అబ్బోజు చారి, అట్ల కుమార్, సటు ఉత్తమ్ కుమారి, ఆయా గ్రామాల ఉపసర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, సహ కార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఎన్. వెంకటేశ్వర్లు, అనిల్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి పై డితల్లి, సంఘ సభ్యులు, రైతులు, సిబ్బంది పా ల్గొన్నారు.

కాగజ్ నగర్ భూ కబ్జాలపై చర్యలు ఎప్పుడు

నాలా ఆక్రమణపై పిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు

సీనియర్ కాంగ్రెస్ నాయకులు పొన్న రమేష్

కాగజ్‌నగర్, (సింగిడి): కాగజ్‌నగర్ మండలం బోరిగాన్ (ఎన్జీఓ కాలనీ) గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రధాన రహదారిపై, మధుర హాస్పిటల్ పక్కన ఉన్న డ్రైనేజీ కాలువ (నాలా)ను కొందరు బడా బాబులు ఆక్రమించుకున్నారని, ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా అధికారులు కనీస చర్యలు తీసుకోవడం లేదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొన్న రమేష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ?సర్వే నంబర్ 144/1 లోని బఫర్ జోన్ ప్రాంతంలో ఉన్న కాలువను కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నా సంబంధిత శాఖల అధికారులు మౌనం వహించడం వెనుక ఉన్నరహస్యమేంటని ఆయన ప్రశ్నించారు. అసలు ఇరిగేషన్ శాఖ అధికారులు ఎన్ ఓ సి ఎలా జారీ చేశారు డిటిసిపి అనుమతులు ఏ ప్రాతిపదిక వచ్చాయి స్థానిక పంచాయతీ అధికారులు ఏమి చేస్తున్నారు అని నిలదీశారు. ?సత్తా ఉన్న చోట వాలిపోయి తమ పనులు చేయించుకునే కబ్జాదారులకు సహకరిస్తున్న నాయకులకు ఏమైనా ముడుపులు అందాయా అనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయని, దీనిపై అధికారులు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఒక పేదవాడు గుంట స్థలం కబ్జా చేస్తే వెంటనే నోటీసులు ఇచ్చి ఖాళీ చేయించే అధికారులు, ఈ బడా బాబుల విషయంలో ఎందుకు కాలయాపన చేస్తున్నారో సమాధానం చెప్పాలన్నారు. చట్టాలు సామాన్యులకు ఒకలా, పెద్దలకు మరోలా పనిచేస్తున్నాయా అని ప్రశ్నించారు. ఈ విషయమై ఇరిగేషన్ డిఈఈ, డిటిసిపి, ఎంపీడీఓ, సబ్ కలెక్టర్ నుండి జిల్లా కలెక్టర్ వరకు అన్ని స్థాయిల అధికారులకు ఆధారాలతో సహా ఫిర్యాదు చేసినా చర్యలు మాత్రం శూన్యమని వాపోయారు. ప్రజా ప్రయోజనాలను పక్కనపెట్టి, ప్రభుత్వ స్థలాలను, నాలాలను కబ్జాదారులకు ధారాదత్తం చేస్తున్న అధికారుల తీరు వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోందన్నారు. ?ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, అధికార దుర్వినియోగానికి పాల్పడిన అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, అక్రమ నిర్మాణాలను తొలగించి భవిష్యత్తులో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వ స్థలాలను రక్షించాలని పొన్న రమేష్ డిమాండ్ చేశారు

వర్షపు నీటికి శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు

శివపల్లిలో రహదారిపై పైపుల ఏర్పాటు





సుల్తానాబాద్, (సింగిడి): పెద్దపల్లి జిల్లా ఏలిగేడు మండలం శివపల్లిగ్రామంలోని మొదటి వార్డులో వర్షపు నీటి సమస్యకు ప రిష్కారం చూపేందుకు చర్యలు చేపట్టారు. వర్షం పడిన సమయంలో నీరు రోడ్డుపైకి చేరి ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్న నేపథ్యంలో, నీటి ప్రవాహా న్ని మళ్లించేందుకు రహదా రిని తవ్వి పైపులు ఏర్పా టు చేశారు.వర్షపు నీరు రోడ్డుపై నిలిచిపోకుండా, సులభంగా బయటకు వెళ్లేలా ఈ పను లు చేపట్టారు. జేసీబీ సహా యంతో రహదారిని తవ్వించి పైపులు వేయించే పనులను గోపాలరావు, తాండ్ర సురేష్, సుమన్ దగ్గరుండి పర్యవేక్షించారు.వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందు లు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పైపుల ఏర్పాటు పూర్త యితే వర్షపు నీటి సమస్య కొం త వరకు తగ్గి రాకపోకలకు సౌకర్యం కలుగు తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

మతసామరస్యానికి ప్రతీక

వినాయకుడి లడ్డూ వేలంలో ముస్లిం యువకుడి ఆదర్శం

రూ.3,116కు లడ్డూ దక్కించుకున్నరియాజ్

అన్నదానానికి ఆర్థిక సహాయం

ఐతరాజుపల్లి సర్పంచ్ దీకొండ భూమేష్‌కుమార్



సుల్తానాబాద్, (సింగిడి): మతాలు వేరైనా మానవ త్వం ఒక్కటేనని చాటు తూ సుల్తానాబాద్ మండలం ఐతరాజుపల్లి గ్రా మానికి చెందిన ముస్లిం యువకుడు ఎం.డి. రియాజ్ ఆదర్శంగా నిలిచాడని సర్పంచ్ దీకొండ భూమేష్ కుమార్ స్పష్టం చేశారు. గ్రామంలోని యువకులు ప్రతిష్ఠించిన వినాయకుడి లడ్డూ వేలం పాటలో పాల్గొని రూ. 3,116కు లడ్డూను దక్కించుకుని మతసామరస్యానికి ప్రతీకగా నిలి చారు. వినా యక నవరాత్రుల సందర్భంగా ని ర్వహించిన లడ్డూ వేలం పాటలో రియాజ్ పాల్గొని లడ్డూను సొంతం చేసుకున్నారు. అంతేకా కుండా వినాయక నవ రాత్రుల్లో భాగంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి కూడా తనవంతుగా ఆర్థిక సహాయం అందించి సేవాభావాన్ని చాటుకున్నారు.మతాలకు అతీతంగా ఐకమత్యం, సోదరభావంతో పండుగలను జరుపుకోవాలని చాటిచె ప్పిన రియాజ్ చర్య గ్రామస్తుల ప్రశంసలు అందుకుంది. ఆయనచూపిన ఆదర్శంమతసామరస్యానికి నిదర్శనంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దాసరి మధుసూదన్ రెడ్డి, వార్డు సభ్యు డు పున్నం సాయికుమార్, నల్ల చంద్రా రెడ్డి, దాసరి అశోక్ రెడ్డి, నల్ల రాజు, గాదాసు నర్స య్య, కల్వల మొగిలి, మొల్గూరి మల్లయ్య, మొల్గూరి రాజు, మొ ల్గూరి మహేష్‌తో పాటు గ్రామ యువకులు పా ల్గొన్నారు.

ఆరేళ్ల చిన్నారితో తల్లి అదృశ్యం

మంచిర్యాల, (సింగిడి):

అభం శుభం తెలియని ఆరేళ్ల చిన్నారితో ఓ తల్లి కనిపించకుండా వెళ్లిపోవడంతో కుటుంబ సభ్యుల్లో ఆందోళన నెలకొంది. మంచిర్యాల పట్టణంలోని తిలక్‌నగర్‌కు చెందిన చిలుక శైలజ (32) తన కుమార్తె విహాన్సిక (6)తో కలిసి ఈ నెల 24న ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. బాధితురాలి తల్లి కట్ల లక్ష్మి తెలిపిన వివరాల ప్రకారం.. శైలజ తన భర్త నాగరాజుతో గొడవపడిన అనంతరం సెప్టెంబరు 24న మధ్యాహ్నం సుమారు 12.30 గంటల

సమయంలో కుమార్తె విహాన్సికను వెంట తీసుకుని ఇంటి నుంచి బయటకు వెళ్లింది. ఆ తర్వాత ఇంటికి తిరిగి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు బంధువుల ఇళ్లతోపాటు పరిసర ప్రాంతాల్లో ఎంత వెతికినా ఆచూకీ లభించలేదు. ఇంటి నుంచి వెళ్లే సమయంలో శైలజ పింక్ రంగు టాప్, ఆకుపచ్చ రంగు ప్యాంట్ ధరించి ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. చిన్నారి విహాన్సికతో కలిసి ఎక్కడికి వెళ్లిందో తెలియక కుటుంబంలో ఆందోళన నెలకొంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ ఎస్ఐ రమేష్ తెలిపారు. శైలజ, చిన్నారి విహాన్సిక ఆచూకీ తెలిసిన వారు పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

మెడికవర్‌లో అరుదైన మైక్రోస్కోపిక్ న్యూరో సర్జరీ

ప్రాణాపాయస్థితిలో వచ్చిన 60 ఏళ్ల మహిళకు విజయవంతంగా చికిత్స



జగిత్యాల ప్రతినిధి , (సింగిడి): మెదడులో రక్తస్రావంతో పాటు అన్యూరిజం కారణంగా ప్రాణాపా యస్థితిలో ఆస్పత్రికి వచ్చిన 60 ఏళ్ల మహిళకు కరీంనగర్ మెడికవర్ ఆస్పత్రి వైద్యులు అత్యంత క్లిష్టమైన మైక్రోస్కోపిక్ న్యూరో సర్జరీని విజయవంతంగా నిర్వహించారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యంగా ఉండటమే కాకుండా తన రోజువారీ పనులను తానే చేసుకుంటు న్నట్లు వైద్యులు తెలిపారు. ఈమేరకు శనివారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో శస్త్రచికిత్సకు సంబంధించిన వివరాలను వెల్లడించా రు. మంచిర్యాల జిల్లా జన్నారం మండలం బాదంపల్లికి చెందిన కూరగా యల వ్యాపారి కౌసల్య(60)రోజువారీ పనుల్లోభాగంగా ఉదయం లేచి పనులు చేసుకుంటుండగా ఒక్కసారిగా కుప్పకూ లిపోయారు. దీంతో కుటుంబ సభ్యులు ఆమెను వెంటనే సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరు గైన వైద్యం కోసం కరీంనగర్ మెడికవర్ ఆస్పత్రికి తరలించా లని అక్కడి వైద్యులు సూచించారు. స్పృహ కోల్పోయిన స్థితిలో మెడికవర్ ఆస్పత్రికి చేరుకున్న కౌసల్యకు వైద్యులు అత్యవసరంగా సీటీ స్కాన్ నిర్వహించగా మెదడులో రక్తస్రావం జరిగినట్లు గుర్తించారు. తదుపరి పరీక్షల్లో మెదడులోనిరక్తనాళంలో అన్యూరిజం ఉన్నట్లు నిర్ధారించారు. రక్తనాళం గోడ బలహీన పడటంతో ఒక ప్రాంతంలో బెలూన్‌లా ఉబ్బిపోయే పరిస్థితిని అన్యూరిజం అంటారనివైద్యులు తెలిపారు. అది చిట్లినప్పుడు మెదడులో రక్తస్రావం జరిగి ప్రాణాపాయ పరిస్థితి ఏర్పడుతుందని వివరించారు. కౌసల్యకు అన్యూరిజం రప్చర్ కావడంతో పరిస్థితి అత్యంత క్లిష్టంగా మారిందని వైద్యులు తెలిపారు. చికిత్సలో ఆలస్యం జరిగితే ప్రాణాలకు ముప్పుతో పాటు తీవ్రమైన న్యూరోలాజికల్ సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. దీంతో అత్యవసరంగా శస్త్రచికిత్స చేయా ల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. రోగి కుటు ంబ సభ్యులకు పరిస్థితి తీవ్రతతో పాటు శస్త్రచికిత్సలో ఉన్న అధిక ప్రమాదాలను వివరించి, వారి సమ్మతితో అత్యంత క్లిష్టమైన మైక్రోస్కోపిక్ న్యూరో సర్జరీ నిర్వహించినట్లు వైద్యులు వెల్లడించారు. అత్యాధునిక వైద్య పరికరాలు, నిపుణులైన వైద్య బృందం, ఎమర్జెన్సీ సేవలు అందుబాటులో ఉండటంతో సకాలంలో చికిత్స అందించి రోగి ప్రాణాలను కాపాడ గలిగామని తెలిపారు. రోగి కౌసల్య కుమారుడు మహేష్ మాట్లాడుతూ.. తన తల్లి ఒక్కసారిగా కుప్పకూలిపోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారని తెలిపారు. పరిస్థితి చూసిన కొందరు ఆమె బతకడం కష్టమని చెప్పడంతో భయాందోళనకు గురయ్యా మని పేర్కొన్నారు. అయితే మెడికవర్ వైద్యులు అత్యవసరంగా స్పందించి క్లిష్టమైన శస్త్రచికిత్స నిర్వహించి తన తల్లిని సాధారణ స్థితికి తీసుకువచ్చారని తెలిపారు. ప్రస్తుతం ఆమె తన పనులు తాను చేసుకుంటుండటం ఎంతో ఆనందంగా ఉందని, వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఆస్పత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో న్యూరో సర్జన్ డాక్టర్ రాజీవ్‌రెడ్డి, అనెస్థీషియా హెడ్ డాక్టర్ వినయ్, ఎమర్జెన్సీ మెడిసిన్ డాక్టర్ సత్యనారాయణ, సూపరింటెండెంట్ డాక్టర్ ప్రియాంక, మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్, దాసరి చంద్రశేఖర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

భూ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

కలెక్టర్ కె.హరిత



కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, (సింగిడి): భూభార తి, రెవెన్యూ సదస్సులు, సాదాబైనామా భూముల క్రమబద్ధీకరణకు సంబంధించిన దరఖాస్తు లను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ శాఖ అధికారులతో ఆమె సమీక్ష నిర్వహించారు. గత ఏడాది నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో స్వీకరించిన దరఖాస్తుల్లో పెండింగ్‌లో ఉన్న వాటితో పాటు భూభారతి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవా లని సూచించారు. సాదాబైనామా కింద భూముల క్రమబద్ధీకరణకు వచ్చిన దరఖాస్తు లను క్షేత్రస్థాయిలో విచారించి, నిబంధనల మేరకు పరిష్కరించాలని ఆదేశించారు. కొన్ని మండలాల్లో పెద్ద సంఖ్యలో దరఖాస్తులు పెండింగ్‌లో ఉండటానికి గల కారణాలను సంబంధిత తహసీల్దార్లను అడిగి తెలుసుకున్నారు. రీ సర్వే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. నాన్-క్యాడ

క్రీడా మైదానంలో విద్యార్థుల ప్రతిభా చాటింపు

ఘనంగా ముగిసిన జిల్లా స్థాయి ఎస్‌జీఎఫ్ పోటీలు
విజేతలకు బహుమతులు అందజేసిన మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ





సుల్తానాబాద్, (సింగిడి): సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ సహకారంతో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో రెండు రోజులుగా నిర్వహించిన పెద్దపల్లి జిల్లా ఎస్‌జీఎఫ్ వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, అథ్లెటిక్స్ పోటీలు మం గళవారం ఘనంగా ముగిశాయి. జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ క్రీడా ప్రతిభను చాటుకున్నారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజ రైన మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ విజేత లకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వి ద్యార్థులు చదువుతోపాటు క్రీడలపైనా ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. క్రీడలతో శారీరక దారుఢ్యంతోపాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని అన్నా రు. విద్యార్థులు క్రీడల్లో ప్రతిభ కనబరిచి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో రాణించాలని ఆకాంక్షిం చారు. ఎస్‌జీఎఫ్ కార్యదర్శి కనుకుంట్ల లక్ష్మణ్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభ ను వెలికితీ సేందుకు వివిధ స్థాయిల్లో పోటీలు నిర్వహిస్తున్నా మని తెలిపారు. జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు తదుపరి స్థా యి పోటీల్లోనూ మెరుగైన ప్రదర్శన కనబరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సుల్తానా బాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్త్యాల రవీందర్, నోడల్ అధికారి శోభారాణి, జోనల్ కన్వీనర్ దాసరి రమేష్, మండల కన్వీనర్ ప్రణయ్, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు, పీఈటీలు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

గురుకులంలో నాణ్యమైన భోజనం అందించాలి

కలెక్టర్ కె.హరిత





కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి,(సింగిడి): ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు రుచికరమైన, పౌష్టికాహారం అందించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత సూచించారు. మంగళవారం జిల్లాలోని జైనూర్ మండలం బూసిమెట్ట లోని గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు పట్టిక, తరగతి గదులు, సరుకుల నిల్వ గది, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. అనుమతి లేకుం డా విధులకు గైర్హాజరైన ఉద్యోగులకు మెమోలు జారీ చేయాలని ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు. విద్యార్థులకు అందించే భోజనంలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యావసర సరుకులు వినియోగించాలని సూచించారు. సరుకులను పద్ధతి ప్రకారం నిల్వ చేయాలని, కాలం చెల్లిన వస్తువులను ఎట్టి పరిస్థితుల్లోనూ వినియోగించరాదన్నా రు. విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మరుగుదొడ్లు, స్నానపు గదులను పరిశుభ్రంగా ఉంచా లని సూచించారు. మెనూ ప్రకారం నాణ్యతా ప్రమా ణాలతో కూడిన రుచికరమైన పౌష్టికాహారం అందిం చాలని స్పష్టం చేశారు.

పీహెచ్‌సీలో కాలం చెల్లిన మందులపై ఆగ్రహం

జిల్లాలోని జైనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు, మందుల నిల్వ, రోగ నిర్ధారణ పరికరాల పనితీరు, పరిసరాలను పరిశీలించారు. కాలం చెల్లిన మందులు ఉండటం, లక్షల రూపాయల విలువైన రోగ నిర్ధారణ పరికరాలు వినియోగంలో లేకపోవడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడు రోజుల్లో మళ్లీ పీహెచ్‌సీని సందర్శిస్తానని, అప్పటిలోగా పరికరాలను వినియోగంలోకి తీసుకురావా లని అధికారులను ఆదేశించారు. మారుమూల గ్రామాల నుంచి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిం చాలని, వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు. ఆరోగ్య కార్యకర్తలు తమ పరిధిలోని గ్రామాలను ప్రతిరోజూ సందర్శించేలా అధికారులు పర్యవేక్షించాలన్నారు. విషజ్వరాలు తీవ్రతరమవుతున్న నేపథ్యంలో వైద్యులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన ప్రాంతాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు సేవలు అందించాలని ఆదేశించారు. ఈ కార్య క్రమంలో గురుకుల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దసరాకు పుట్టింటికి వస్తానని చెప్పి.. కానరాని లోకాలకు

క్షణికావేశంలో మహిళ ఆత్మహత్య



మంచిర్యాల,(సింగిడి): దసరా పండుగకు పుట్టింటికి వస్తానని తల్లికి చెప్పిన ఆ మహిళ.. అంతలోనే తనువు చాలిం చింది. పండుగకు ముందే పుట్టింటికి వెళ్లాలన్న విషయంలో భర్తతో జరిగిన మాటామాటతో మనస్తాపానికి గురై క్షణికావేశం లో ఆత్మహ త్యకు పాల్పడింది. ఈ విషాద ఘటన సీసీసీ నస్పూర్‌లో మంగళవారం చోటుచేసుకుంది. నస్పూర్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ ఓ ఎండీ తాహీసీనుద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం.. జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం వెంకట్రావుపల్లికి చెందిన నిమ్మల రాజేశ్వరి ఏకైక కుమార్తె లావణ్య (32)ను 13 ఏళ్ల క్రితం సీసీసీ నస్పూర్‌కు చెందిన పూసల అంజయ్యకు ఇచ్చి వివా హం చేశారు. వీరికి పదేళ్ల కుమార్తె ఉంది. దంపతులు అన్యోన్యం గానే ఉంటున్నారని కుటుంబ సభ్యులు తెలిపారు. దసరా పండు గ సందర్భంగా ముందుగానే పుట్టింటికి వస్తానని లావణ్య తన తల్లికి ఫోన్‌లో చెప్పింది. మంగళ వారం ఉదయం పండుగకు ముం దే పుట్టింటికి వెళ్తాన ని భర్తను కోరగా ఆయన అంగీకరిం చకపో వడంతో మనస్తాపానికి గురైనట్లు తెలిపారు. ఉదయం సుమారు 7.40 గంటల సమయం లో ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య కు పాల్ప డింది. ఈ విషయాన్ని అంజయ్య సోదరుడు సదానందం ఫోన్‌లో లావణ్య తల్లికి తెలియజే యడంతో ఆమె నస్పూర్‌కు చేరు కున్నారు. కూతురి మృతిపై ఎలాం టి అనుమానం లేదని తల్లి రాజేశ్వ రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీసీసీ నస్పూర్ పోలీస్‌స్టేషన్ ఎస్ హెచ్‌ఓ ఎండీ తాహీసీనుద్దీన్ కేసు నమోదు చేసి దర్యాప్తు దర్యాప్తు చేస్తున్నామని పేర్కొన్నారు.

మృత్యువుతో పోరాడుతూ..
మరొకరు కన్నుమూత

నస్పూర్ గేట్ రోడ్డు ప్రమాదంలో..
ఐదుకు చేరిన బాధితులు





మంచిర్యాల,(సింగిడి): ఉపాధి కోసం ఆటోలో బయలుదేరిన ఏడుగురు మహిళల ప్రయాణం విషాదం గా మారింది. నస్పూర్ గేటు వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇప్పటికే నలుగురు మృతి చెందగా.. తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతు న్న మరో మహిళ మంగళవారం మృతి చెందింది. దీంతో ఈ ప్రమాదంలో మృతుల సంఖ్య ఐదుకు చేరింది. ఉపాధి కోసం ఏడుగురు మహిళలు ఆటోలో బయలుదేరారు. గమ్యస్థానానికి చేరక ముందే వారి ప్రయాణం విషాదంగా ముగిసింది. ప్రమాదానికి ప్రధాన కారణంగా రహదారిపై అడ్డుగా వచ్చిన బైక్ నిలిచినట్లు ప్రాథమికంగా తెలు స్తోంది. బైక్‌ను తప్పించుకునే క్రమంలో ఆటో ఒక్కసారిగా కుడివైపు మళ్లడం.. అదే సమయంలో వెనుక నుంచి వస్తున్న లారీ ఢీకొనడం.. క్షణాల్లోనే ఐదు కుటుం బాల్లో విషాదాన్ని నింపింది.

ఒక్కమలుపు.. ఐదు ప్రాణాలు బలి..

మందమర్రి మండలం పొన్నారం, గుడి పల్లిగ్రామాలకు చెందిన ఏడుగురు మహి ళలు మంచిర్యాలలోని పలు షాపింగ్ మాల్స్‌లో పనిచేసేందుకు సోమవారం ఉదయం ఆటోలో బయలుదేరారు. కుటుంబానికి ఆసరాగా నిలిచేందుకు రోజువారీ పనికి వెళ్తున్న వారి ప్రయాణం నస్పూర్‌గేటు వద్దప్రమాదానికి గురైంది. జాతీయ రహదారిపై ఆటో వెళ్తుండగా బైక్ అకస్మాత్తుగా అడ్డుగా రావడంతో ఆటో డ్రైవర్ దాన్ని తప్పించుకునేందుకు కుడివైపు మళ్లించారు. అదే సమయంలో మంచిర్యాల నుంచి జైపూర్ వైపు వెళ్తున్న లారీ ఆటోను బలంగా ఢీకొట్టింది.

తప్పించుకునే ప్రయత్నమే.. ప్రాణాంతకమైంది..

రహదారిపై ఒక్కసారిగా ఎదురైన అడ్డంకిని తప్పించుకునే క్రమంలో తీసుకున్న నిర్ణయం.. ఆ వెంటనే జరిగిన ఢీకొట్టడం.. ప్రమాదాన్ని తీవ్ర విషాదంగా మార్చాయి. లారీ ఢీకొన్న వేగానికి ఆటో నుజ్జునుజ్జయింది. ప్రయాణికులకు తేరుకునే అవకాశం కూడా లేకుండా పోయింది.

ఐదు ఇళ్లలో ఆగని రోదనలు..

ఈ ప్రమాదంలో లక్ష్మి, సౌందర్య, రవళి, రమ్య, దివ్యమృతిచెందారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఉదయం ఇంటి నుంచి పనికి బయలుదేరిన వారు తిరిగి వస్తారని ఎదురుచూసిన కుటుంబాల కు.. ప్రమాద వార్త పిడుగులా మారింది. పొన్నారం, గుడిపల్లి గ్రామాల్లో విషాదం నెలకొంది. కుటుంబ సభ్యుల రోదనలు స్థానికులను కలచివేశాయి. కుటుంబా న్ని పోషించేందుకు ఉపాధి కోసం బయలుదేరిన మహిళలు.. ఇంటికి చేరకుండానే విగతజీవులుగా మారడం విషాదాన్ని మరింత తీవ్రం చేసింది.

బ్లాక్‌స్పాట్‌గా మారిన ప్రాంతమా...

నస్పూర్ గేటు పరిసరాల్లో వాహనాల రాకపోకలు అధికంగా ఉండటం, జాతీయ రహదారిపై వేగంగా వెళ్లే భారీ వాహనాలు, స్థానిక రాకపోకలు కలిసే పరిస్థితి ప్రమాదాలకు దారితీసే అవకా శాలను పెంచుతున్నాయి. అడ్డంకి ఎదు రైనప్పుడు వాహనదారులకు తక్షణ స్పందనకు తగినంత స్థలం, స్పష్టమైన దృశ్యమానత, వేగ నియంత్రణ వంటి అంశాలు కీలకం. ఈ ఘటనలో బైక్ కారణంగా ఆటో దిశ మారడం, అదే సమయంలో లారీ ఢీకొట్టడం ప్రధాన పరిణామంగా కనిపిస్తున్నప్పటికీ.. ప్రమాదానికి దారితీసిన పూర్తి కారణాలను పోలీసులు, రహదారి భద్రత అధికారులు సాంకేతికంగా పరిశీలిం చాల్సి ఉంది.

ఇకనైనా ప్రమాదాలకు అడ్డుకట్ట పడేనా?...

ఒక్క ప్రమాదం ఐదు కుటుంబాలను శోకసంద్రంలో ముంచింది. రహదారిపై అడ్డంకులు, వాహనాల వేగం, మలుపులు, ట్రాఫిక్ నియంత్రణ, రహదారి రూపకల్పన వంటి అంశాలపై సమగ్రంగా పరిశీలన జరిపి అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కంటే.. ప్రమాదం జరిగే పరిస్థితులను ముందే గుర్తించి నివారించడమే అసలు పరిష్కారం.

వార్డు మెంబర్ల ఫోరం ఆధ్వర్యంలో
తహసీల్దార్, ఎస్సైకి ఘన సన్మానం





సుల్తానాబాద్,(సింగిడి): తెలంగాణ వార్డు మెంబర్ల ఫోరం సుల్తానాబాద్ మం డల కమిటీ ఆధ్వర్యంలో మండల తహ సీల్దార్ బషీరుద్దీన్, ఎస్సై చంద్రకుమార్‌ను మర్యా దపూర్వకంగా కలిసి శాలు వాలతో ఘనంగా స న్మానించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు గుర్రం రమేష్ ఆధ్వర్యంలో ఫోరం ప్రతినిధులు అధికారు లను కలిసి శు భాకాంక్షలు తెలియజేశా రు. కార్యక్రమంలో ఉపాధ్యక్షు లు కల్లేపల్లి దే వేం దర్, బండారి మమత లక్ష్మణ్, మేకల రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యద ర్శులు తిప్పారపు లక్ష్మణ్, ఆవునూరి సతీష్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు కొల్లూరు సంతోష్, పోలవేణి రామస్వామి, సదయ్య లు పాల్గొన్నారు.

నేషనల్‌కు ఎంపికైన చెన్నూరు గురుకుల విద్యార్థులు



చెన్నూర్, (సింగిడి): మంచిర్యాల జిల్లా ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించిన అథ్లెటిక్స్ పోటీల్లో చెన్నూరు మైనారిటీ గురుకుల పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. వివిధ అథ్లెటి క్స్ విభాగాల్లో ప్రతిభ కనబరిచి పలు పతకాలు సాధించారు. కిడ్ జావెలి న్ త్రో, 600 మీటర్ల పరుగులో జి. జశ్వంత్ ప్రథమ స్థానాలు సాధించి, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. విజేతలుగా నిలిచి న విద్యా ర్థులను పాఠశాల ప్రిన్సిపల్ షబానా అన్సారి అభినందించారు. విద్యా ర్థులకు స్వయంగా మెడల్స్ వేసి, వారి ప్రతిభను ప్రశంసించారు. నేషనల్ స్థాయికి ఎంపికైన జి. జశ్వంత్‌ను ప్రత్యేకంగా అభినందించి, జాతీయ స్థాయిలోనూ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. విద్యార్థుల విజయంతో చెన్నూరు మైనారిటీ గురుకుల పాఠశాలలో ఆనందోత్సా హాలు నెలకొన్నాయి.

శ్రీనగర్ వేదికగా థాంగ్-టా సమరం

ఐపీఎస్ విద్యార్థుల సత్తా





సుల్తానాబాద్, (సింగిడి): జమ్మూకశ్మీర్‌లోని శ్రీనగర్ వేదికగా జరుగుతున్న జాతీయ స్థాయి థాంగ్-టా మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో సుల్తానాబాద్ ఇండియన్ పబ్లిక్ పాఠశాల (ఐపీఎస్) విద్యార్థులు తెలం గాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ నెల 28 నుంచి 30 వం-కు నిర్వహిస్తున్న ఈ పోటీల్లో నలుగురు విద్యార్థులు వివిధ విభాగాల్లో బరిలో కి దిగారు. ఏ. అద్వైత్ 56 కేజీల విభాగంలో, ఎం. సంప్రీత్ 46 కేజీల విభా గంలో, కె. మైత్రి వరుణ్ 52 కేజీల విభాగంలో, టి. ధనుష్‌కుమార్ 56 కేజీల విభాగంలో పోటీల్లో పాల్గొంటున్నారు. జాతీ య స్థాయిలో తెలంగా ణ తరపున తమ ప్రతిభను ప్రదర్శిస్తూ సత్తా చాటు తున్నారు. విద్యార్థులు జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనడం పట్ల పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్‌కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ హర్షం వ్యక్తం చేశారు. క్రీడలతో విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొం దుతాయని పేర్కొంటూ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు, తెలంగాణ రాష్ట్రానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

ఓటర్ల హక్కులకు భంగం కలిగిస్తే సహించేది లేదు

చీఫ్ ఎలక్షన్ కమిషనర్ దిష్టిబొమ్మ దహనం..
రాజీనామాకు కాంగ్రెస్ డిమాండ్
అంతర్గాంలో మండల అధ్యక్షులు కిరణ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో తీవ్ర నిరసన



పెద్దపల్లి, (సింగిడి): ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, ఓటర్ల హక్కుల పరిరక్షణకు ఎన్నికల సంఘం బాధ్యత వహించాలని డిమాండ్ చేస్తూ అంతర్గాం మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంగళ వారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్ పిలుపు, పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్ ఠాగూర్ ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సింగం కిరణ్‌కుమార్ గౌడ్ నేతృత్వంలో టిటిఎస్ చౌరస్తాలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్‌కుమార్ దిష్టిబొమ్మను కాంగ్రెస్ నాయకులు దహనం చేసి తమ నిరసనను వ్యక్తం చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం ప్రజాస్వామ్య వ్యవస్థకు రక్షణగా నిలవాల్సిన బాధ్యత ఉందన్నారు. ఓటర్ల హక్కులకు విఘాతం కలిగించే చర్యలు చోటుచేసుకుంటే ప్రజల్లో ఎన్నికల వ్యవస్థపై విశ్వాసం దెబ్బతినే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు పూర్తి నమ్మకం కలిగేలా ఎన్నికల సంఘం పారదర్శకంగా వ్యవహరించాలని వారు డిమాండ్ చేశారు. చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్‌కుమార్ తన పదవికి రాజీనామా చేయాలని, ఆయనపై తగిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఉరిమెట్ల రాజలింగం, డీసీసీ ప్రధాన కార్యదర్శి పూదరి సత్తయ్య గౌడ్, సర్పంచులు కొలిపాక చంద్రారెడ్డి, గుంట బాపు, ధార వేణి సాయి, మాజీ వైస్ ఎంపీపీలు కొదురుపాక పవన్, ఆవుల గోపాల్, మాజీ ఎంపీటీసీ బొడ్డు లింగమూర్తి, బీసీ సెల్ అధ్యక్షుడు బరపాటి శ్రీను, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు శ్యామ్, ధారవేణి ప్రశాంత్, ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షుడు లశేట్టి రాకేష్, ఉప సర్పంచులు కొండ మహేష్, గుమ్ముల శ్రీకాంత్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పర్యవేక్షణ కు పాతర..
ముడుపుల జాతర

అవినీతి కంచంలో మాత, శిశు సంక్షేమం
సరుకులు మింగొచ్చు... నిధులు ఎగ్గొట్టొచ్చు..
నెలకు పది లక్షల ముడుపుల పంపిణీ







జగిత్యాల ప్రతినిధి ,(సింగిడి): జగిత్యాల జిల్లాలో మాతా శిశు సంక్షేమ శాఖ అవినీతి బురదలో కూరుకుపోయింది. ప్రజా ప్రతినిధులను సంతృప్తి పరచడంలో ఫస్ట్ క్లాస్ బిజీ అయిపోయింది. గర్భిణీ, స్త్రీలు , బాలింతలు శిశువుల సంక్షేమం కోసం జిల్లాకు పంపుతున్న లక్షలాది రూపాయల సరుకులు చేతులు మారుతున్నాయి. సంక్షేమ శాఖలో పై నుంచి కింది వరకు రింగయి అడ్డగోలుగా వ్యవహరిస్తున్న పట్టించుకునే నాథుడు లేకుండని తేలిపోయింది. అంగన్వాడీ టీచర్ ల వద్ద సీడీపీఓలు వసూళ్ల కు పాల్ప డుతున్న విషయం శాఖాధిపతికి తెలియదట. లంచం తీసుకుంటూ పట్టుబడ్డ సంఘటన కళ్ల ముందు కనబడుతున్న శాఖాధిపతి మీడియాకు ప్రవచనాలు చెబుతున్నారు. జిల్లాలో నడుస్తున్న వెయ్యి రూపాయల అవినీతి స్కీమ్ గురించి తెలియదట.

ఇది లక్ష్యం..

జిల్లాలోని చిన్నారులకు పౌష్టికాహారం అందించి గర్భిణీలు, బాలింతలకు బాసటగా ఉండాలి. పిల్లలు భవిష్యత్తు రూపుదిద్దుకునే అంగన్వాడీ కేంద్రాలు అవినీతి కేంద్రాలుగా మారిపోయాయి. 0--6 సంవత్సరాల పిల్లలకు పోషకాహారం అందించడం పిల్లల్లో పౌష్టికాహార లోపాన్ని తగ్గించాలి.

ప్రాథమిక పూర్వ విద్య అందించి

గర్భిణీలు, బాలింతలకు పోషణ మరియు ఆరోగ్య అవగాహన కల్పించాలి.పిల్లల ఎత్తు, బరువు, ఆరోగ్య పరిస్థితులను ఇప్పటికప్పుడు పర్యవేక్షించడం అవసరమైన పిల్లలు, తల్లులను ఆరోగ్య సేవలకు రిఫర్ చేయాలి.తల్లిదండ్రులకు శిశు సంరక్షణ, పోషణ, పరిశుభ్రతపై అవగాహన కల్పించి పిల్లల శారీరక, మానసిక, సామాజిక అభివృద్ధికి పునాది వేయాలి.
ఇంత పెద్ద వ్యవస్థ లో పారదర్శకత , పర్యవేక్షణ అంత్యంత కీలకం.

సరుకుల్లో గోల్ మాల్..

పిల్లల పౌష్టికహారంలో చేతి వాటం ఆరోపణలు జిల్లా వ్యాప్తంగా వినిపిస్తున్నాయి. అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా అవుతున్న వస్తువుల నాణ్యతపై అనేక అనుమానాలకు వ్యక్తం అవుతున్నాయి. రికార్డుల్లో సర్కులు నమోదు అయ్యేటివి ఒకటి పంపిణీ జరిగేవి మరొకటి అవుతున్నాయని ఫిర్యాదులు వస్తున్నాయి. కోడిగుడ్లపై 2026 జూన్లో పెద్ద మొత్తంగా ఫిర్యాదులు వచ్చినా అధికారులు పట్టించుకోలేదు.

ఒక్కగుడ్డుకు రూ. 6.14 పైసలు

అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా అవుతున్న కోడి గుడ్లకు రూ. 6.14 చెల్లిస్తుంది. కాంట్రాక్టర్లతో రింగ్ ఐన అధికారులు నెలకు వెయ్యి రూపాయలు చెల్లిస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు పక్కదారి పట్టిస్తున్నట్టు తెలుస్తుంది. సరఫరా అవుతున్న కోడిగుడ్లు నిబంధనల ప్రకారం ఉండటం లేదని మహిళలు బాలింతలు ఆరోపిస్తున్నారు.
జగిత్యాల జిల్లాకు సుమారు పదిహేడు లక్షల 78వేల గుడ్లు సరఫరా అవుతున్నాయి. ఇందుకోసం ప్రభుత్వం నెలకు రూ. కోటి తొమ్మిది లక్షలు ఖర్చు చేస్తుంది. ప్రభుత్వం నాణ్యమైన గుడ్లకు డబ్బులు చెల్లిస్తుంటే అంగన్వాడీ సెంటర్లకు నాణ్యతలేని గుడ్లు ఎలా చేరుతున్నాయి. తక్కువ బరువు పాడైనా గుడ్లను కూడా సెంటర్లో పడేసి కాంట్రాక్టర్లు లెక్క సరి చేసుకుంటున్నారని తెలుస్తుంది. అంగన్వాడీ సెంటర్లలో ఒక్క గుడ్ల విష యంలోనే కాకుండా బియ్యం పప్పు నూనె, పాలు బాలామృతం వంటి పోషకలపై పర్యవేక్షణ కొరవ డింది. అంగన్వాడీ కార్యకర్తల జీతం నుండి నిర్ధాక్షిణ్యంగా వసూలు చేస్తున్న సిడిపి వోలు కార్యకర్తలను తప్పుదారి పట్టిస్తున్నారు. వెయ్యి రూపాయల మాములు ముట్టజెప్పి సరుకులు కాజేయ్యడం. విధులు ఎగొట్టడం లాంటి వాటికి పాల్పడుతున్నారని తెలుస్తుంది. వీటిపై ఫిర్యాదులు చేసిన అధికారులు పట్టించుకోవడం గమనార్హం.

వీళ్ళను మందలిస్తే... పెంటనే..పరపతి..

ప్రజాప్రతినిధుల సతీమనులు శిశు సంక్షేమ శాఖలో పని చేస్తున్నారు. కార్యాలయాల్లో, అంగన్వా డి టీచర్లు ఉన్నారు..ఇందులో కొంత మందికి శాఖలో నిబంధనలు వర్తిచవట.. విధుల్లో ఇస్తారాజ్యాంగ వ్యవహరించిన పై అధికారులు మండలించరట.. అంగన్వాడీ సెంటర్ తీయక పోయిన, సరుకులు పంచకపోయిన అంత వాళ్ళ ఇష్టం అట.. పొరపాటున పై అధికారులు మందలిస్తే.. భర్తలు రంగ ప్రవేశం చేస్తారట..నీ సంగతి తెలుసు.. రేపు నీ కథ అంత రాస్తా అంటూ బెదరింపులకు దిగుతారట.. ఎదో ఒక ఆరోపణ చేసి అధికారికి చుక్కలు చూపిస్తారట.. ప్రజాప్రతినిధులను పట్టుకొని శాఖలో ఉద్యోగం సంపాదిచుకుని పారాధర్షకంగా పని చేయాల్సింది పోయి పై అధికారుల పై కి భర్తలను ఊసుగొలిపి శాఖ లక్ష్యాన్ని దెబ్బతిస్తున్నారనే విమర్శలున్నాయి. శాఖలో ఈ ఆరోపణలు ఎక్కువైనట్లు తెలుస్తుంది.

చూపు తిప్పుకోనివ్వని సొగసు!

సినిమా సింగిడి Cinema Singidi

బుధవారం
30-9-2026

కావ్య సింగ్ రాజ్‌పుత్ భారతీయ చలనచిత్ర నటి, ఆమె ప్రధానంగా తెలుగు ఇతర ప్రాంతీయ చిత్రాలలో నటించారు.

పూర్తి పేరు: కావ్య సింగ్ రాజ్‌పుత్
వృత్తి: నటి, మోడల్
ఎత్తు: సుమారు 5 అడుగుల 5 అంగుళాలు (165 సెం.మీ.)
కంటి రంగు / జుట్టు రంగు: గోధుమ రంగునటిగా అరంగేట్రం మరియు సినిమాలు
తెలుగు అరంగేట్రం:
'సారీ టీచర్' (2012) సినిమాతో తెలుగు తెరకు పరిచయమయ్యారు.

ప్రధాన చిత్రాలు:
సారీ టీచర్ (2012 – తెలుగు)
చికట్లో చిగురాకులు (2014 – తెలుగు)
మాలిని అండ్ కో (2015 – తెలుగు)
సంగ్రామ్ (2016 – భోజ్‌పురి)
అలాగే హిందీ, ఛత్తీస్‌గఢ్, గుజరాతీ భాషా చిత్రాల్లో కూడా పనిచేశారు.కావ్య సింగ్ నటించిన సినిమాల గురించి లేదా ఆమె కెరీర్‌కు సంబంధించిన ఇతర వివరాలు కావాలంటే తెలపండి.

కావ్య సింగ్ బయోగ్రఫీ |
కావ్య సింగ్ కెరీర్‌కు సంబంధించిన మరిన్ని వివరాలు మరియు ఇతర భాషల్లో ఆమె చేసిన ప్రాజెక్ట్‌ల పూర్తి సమాచారం ఇక్కడ ఉంది.ఇతర భాషల్లో నటించిన చిత్రాలుకావ్య సింగ్ కేవలం తెలుగులోనే కాకుండా భోజ్‌పురి, గుజరాతీ, తమిళం, ఛత్తీస్‌గఢ్ వంటి పలు ప్రాంతీయ భాషా చిత్రాలలో నటించి గుర్తింపు తెచ్చుకున్నారు.
భోజ్‌పురి: సౌగంధ్ గంగా మయ్యా కే (2012), సంగ్రామ్ (2015), ఖేసరి కే ప్రేమ్ రోగ్ భైల్ (2017), కహర్ (2018)
తమిళం: మైథిలి అండ్ కో (2015)
గుజరాతీ: టూ టూ గయో (2016)
ఛత్తీస్‌గఢ్: మన్‌మోహిని (2014)ఆమె సినీ ప్రయాణం గురించి మరిన్ని విశేషాలు తెలుసుకోవడానికి కావ్య సింగ్ ఫిల్మీబీట్ పేజీ లేదా IMDb ప్రొఫైల్ చూడవచ్చు.కావ్య సింగ్ నటించిన సినిమాలలో మీకు ఏ సినిమా గురించి మరింత సమాచారం కావాలి?

ఆస్కార్‌కు కొత్తదారిలో అంగ్

సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూసే ప్రతిష్ఠాత్మక పురస్కారాల వేడుక ఆస్కార్. ఈ వేడుకలో ప్రపంచ వ్యాప్తంగా రూపొందిన చిత్రాలు సందడి చేసేందుకు అర్హత సాధించాలంటే.. ఇప్పటివరకూ తమ దేశం తరఫున అధికారికంగా ఎంపిక కావడమే ప్రధాన మార్గం. కానీ, ఇప్పుడలానే కాకుండా.. కొన్ని అంతర్జాతీయ చిత్రోత్సవాల్లో తమ ప్రతిభను చాటుకున్న చిత్రాలకూ ఆస్కార్ రేసులో అడుగుపెట్టే అవకాశం వచ్చింది. ఈ కొత్త మార్గంలోనే ఇప్పుడు భారత్ తరఫున 'అంగ్' ఆస్కార్‌కు తన మార్గాన్ని సుగమం చేసుకుంది. 'అంగ్' ఇటీవలే టొరంటో ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్(టిఫ్) ప్లాట్‌ఫామ్ ప్రైజ్ అవార్డుని గెలుచుకున్న తొలి భారతీయ చిత్రంగా నిలిచి ఈ అర్హతని సాధించిన విషయం తెలిసిందే. భారత్ నుంచి ఇప్పటికే మరాఠీ చిత్రం 'గోంధాల్' అధికారికంగా ఎంపికైంది. అలాంటప్పుడు ఒకే దేశానికి చెందిన రెండు చిత్రాలు పోటీలో ఎలా ఉండగలవు? అనే సందేహాలు వ్యక్తమవ్వ తున్నాయి. ఈ నేపథ్యంలోనే దానికి గల కారణాలేంటో చూసేద్దాం.

'అంగ్' కథేంటి?
తేజ రియో దర్శకత్వంలో తెరకెక్కిన 'అంగ్' కథ నాగాలాండ్‌లోని ఓ మారుమూల గ్రామం చుట్టూ తిరుగుతుంది. ఆంగ్లక్ కొన్యాక్, డగ్లస్ హెన్లే తదితరులు కీలకపాత్రలు పోషించారు. ఇందులో కొన్యాక్ భాష మాట్లాడే గిరిజనుల జీవన విధానం, మారుతున్న కాలంలో ఎదురవుతున్న సవాళ్లను తెరపైకి తీసుకొచ్చారు. 1960ల కాలాన్ని నేపథ్యంగా ఎంచుకున్న దర్శకుడు.. నాగాలాండ్ అడవుల మధ్య ఓ గిరిజన నాయకుడి పోరాటాన్ని కథగా మలిచారు. సంప్రదాయాలు, గుర్తింపు, ప్రకృతితో వారికున్న అనుబంధం.. ఇలా తమ సమాజపు అస్తిత్వం ప్రమాదంలో పడినప్పుడు ఓ నాయకుడు అనుభవించే గందరగోళ పరిస్థితులు, నిస్సహాయత.. ఇవన్నీ సినిమాలో ప్రధానంగా కనిపిస్తాయి



Printed and Published by Mohan Pusala on behalf of Flamingo Media Networks, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar, Medchel Malkajgiri Dist.Hyderabad Telangana 500037.and Published from PLOT NO 74 A/D, KAMAKSHI NILAYAM, ESHWARIPURI COLONY, SAINIKPURI, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500094.
Editor : Pusala Mohan, PRGI.NO. TGTEL/26/A4370. Cell 91 89199 18737